LIBRARY OF PRINCETON
FEB 10 1937
THEOLOGICAL SEMINARY

HYMNS

FOR

PUBLIC AND PRIVATE WORSHIP,

IN

TELUGU METRE.

BY

THE REV. W. DAWSON,

AND

CATECHIST CH. PURUSHŌTTAM AND OTHERS.

"Give unto the LORD the glory due unto his name; worship the LORD in the beauty of holiness," Psalm, xxix. 22 verse.

SECOND EDITION.—2,000 Copies.

Reprinted from Vizagapatam Fourth Edition,

Madras:
THE RELIGIOUS TRACT AND BOOK SOCIETY.
S. P. C. K. PRESS, VEPERY.

1878.

కీర్తనలు.

తెనుగు వరసను రాగ తాళములతో క్రైస్తవుల

యారాధనలో వాడుకకు

కెటికిస్టీ చౌదరి పురుషోత్తముగారు

మొదలైన కొందరి సహాయమున

రెవరెండ్ ఉల్యమ్ డాసన్ దొరగారివల్ల

ప్రచురింపబడినవి.

"యెహోవా నామమునకు తగిన స్తోత్రము అతనికి
చెల్లించండి: పరిశుద్ధతయొక్క అలంకార
మందాయనను ఆరాధించండి."
కీ. ౨౯. వ. ౨౨.

చెన్నపట్టణము:

చిన్నపుస్తకముల సభవారికిగాను,

క్రీస్తువిజ్ఞాపన ముద్రాక్షరశాలలో అచ్చువేయబడ్డది.

౧౮౭౮ సం॥

విషయసూచిక.

	వైపు.
అనుజ్ఞ.	౧౭౭
కాలముయొక్క అనిత్యత.	౧౪౭
క్రీస్తవతారము.	౫౮—౬౭
క్రీస్తుని యద్భుతములు.	౬౮—౭౦
క్రీస్తు ప్రేమ.	౧౮౭
క్రీస్తు సాక్షి—మనము.	౧౯౧
క్రైస్తవ జీవనము.	౧౧౫—౧౪౨
దేవుడు అద్భుతవర్తనుడు.	౧౪౩
దేవుడు నా సహాయకుడు.	౧౮౩
దైవ ప్రేమ.	౧౮౪
నరకము.	౧౬౦—౧౬౨
నిత్యారాధన.	౩౫—౪౧
పశ్చాత్తాపము.	౭౧, ౭౨
ప్రభువు పునరుత్థానము.	౯౨
ప్రభువు రాత్రిభోజనము.	౭౬—౯౧
పాపము.	౫౪—౫౭
ప్రార్థన.	౪౨-౫౩; ౧౭౯; ౧౮౨
బాప్తిస్మము.	౭౩—౭౫
మంగళార్చన.	౧౭౮
మరణము.	౧౪౮—౧౫౧
మోక్షము.	౧౬౩—౧౭౬
విమర్శదినము.	౧౫౨—౧౫౯
వివాహము.	౧౪౪—౧౪౬
విశ్వాసము.	౧౮౫—౧౯౦
శుభవర్తమానప్రకటన.	౯౩-౧౧౪; ౧౮౦, ౧౮౧; ౧౮౬-౧౮౯
సభారాధన.	౧—౩౪
స్తోత్రము.	౧౮౮

INDEX OF SUBJECTS.

	Page
Advent (First)	57—66
Advent (Second)	152—159
Baptism	73—75
Beatitudes	67
Children's Hymn	19
Children, Employment of, in heaven ...	172
Christ all in all to us	167
,, Coming in glory	152—159
,, Confided in	129
,, Delighting in	140
,, Foretelling His Passion	82
,, Giver of true Peace	131
,, Good Shepherd	137—139
,, His Betrayal	83
,, His Birth	57—66
,, His Commission	92
,, His Death	76—91
,, His Grace	102
,, His Love for Sinners	91,163
,, His Miracles	68—70
,, His Name Precious	25
,, His Name sweet to Believers ...	88,109
,, His Resurrection	92
,, His Trial	84
,, Loved and desired	90
,, Meditation of	141
,, None like Him	133
,, Only Refuge	108—128
,, Only Support and Hope in death...	150
,, Only Way to heaven ...	100—109

	Page
Christ Our Pilot	124
,, Owned and sought	116
,, Parting from His Disciples ...	44
,, Sinners invited to behold Him ...	22,155
,, The Believer's All	53
,, The Wonderful	66
,, Will never leave nor forsake ...	117
,, World not to be compared to Him	134
Christian life and experience	115—141
Contrition	48,71
Cross	85—87
Death	144—148
Dedication of place of worship	24
Dismission	177
Doxology	177
Earth, no resting place	163
Faith	71,160,166
Family Worship	31—38
God, His favour all	46
God's Ways Mysterious	143
Good Advice	127
Gospel	97,105,107,154,165
Heaven	176
Hell	160,161
Holy Spirit, poured forth	52
,, Sought	43
Incarnation	62
Jehovah, His attributes	21
,, His love	119
,, The Saviour	26
Jesus' Name sweet	109
Judgment	155
Lamb, Glory of the	156

	Page
Lord's Day	27
" Supper	76—91
Man's Fall	54
Marriage	144,145
Miracles of Christ	70
Missionary Hymns	33,43,51,92,93,94,96,139,143
Peace with God	71,131,132
Praise	164
Prayer	42,53,153,157
Public Worship	1—34
Repentance	71
Rest to the Weary	174
Resignation	148
Resurrection	92
Sabbath day	27
Salvation	63,65,103
Shepherds' Song	66
Sin	54—56
Sinners invited to Christ	99,100,161
Time, Uncertainty of	147
Vanity of Vanities	151
Word of God, purifying	113
World forsaken	136
" Not to be compared to Christ ...	134
Worship, Place of, hallowed	24
Worship, Public	1,34
Worship, Family	35—41

సభారాధన.

Before Jehovah's awful Throne.

౧ కీర్తన.

సృష్టికర్త స్తుతి.

రాగము—కాంభోజి. తాళము—జంపె.

ఘనుడైన యేహొవా-గద్దె ముందట మీరు-వినతు లిప్పుడు చేయుడీ॥ ఓ జనులార-ఘనుడైన=వినయంబుగా-నిర్మలానంద రసవిసర-మున మనంబొప్పుచుండ॥ ఓ జనులార-ఘనుడైన॥

౧. ఒక్కడే మన కర్త యుండు దేవుడనిన్ని-చక్కజేయు సృజియించు-సంహరించుననియున్-నిక్కముగ దెలుసుకొండీ మన-సహాయమే-మక్కర లేకుండ మమ్ము-మిక్కుటపు పరిపాలనపు బలముచే జేసె-మృత్తుచే మానవులుగ-దిక్కు గనక దిరుగు గొ-ర్రెల వలె మనము చెదర-దిరుగ దన దొడ్డి బెట్టెన్॥ ఓ జనులార-ఘనుడైన॥

౨. మేమందరము వందనపు పాటతో మ్రోగి-మించు నీ గుమ్మములలో-మామా స్వరములెత్తుదుము నభము పొడవుగా-మధుర లయ సహితముగను-భూమిన్ని తనదు పది వేల జిహ్వలవల్ల-పొందైన మీ నగరి కా-ధామంబుల నాద సన్నుతి వితతి పూరి-తమ్ములుగ జేయుదేవా॥ ఓ జనులార-ఘనుడైన॥

3. ధరయంత విస్తారమై యున్నది మీ యాజ్ఞ-తగ వెలయునాద్యంతముల్-హరియించుకాలంబు వలెనె యున్న దయదయ-పొరలి పోవుచునున్న వ-త్సరముల్ నిలిచిపోయి

నప్పటికిని నీదు-సత్యంబు నిలిచి యుండున్-వర శిలాఖండ పర్వతముతోడను సాటి-వన్నెకెక్కుచునుండగా॥ ఓ జనులార-ఘనుడైన॥

Sing to the Lord ye distant lands.

౨ కీర్తన.

దేవుడు సర్వస్తోత్రపాత్రుడైనవాడు.

రా—ముఖారి. తా—త్రిపుట.

గానము జేయుడు సు కీర్తనను=యేహోవాను గూరిచి క్రొత్త-గాను రక్తిగను॥ గానము॥

౧. తన్నామమునుతియించి యతని-రక్ష-జెన్నుగసారె ప్రసిద్ధము జేసి - పన్నుగ నన్యులలో దన్నహిమ-యం - దున్నత చిత్రములనున్ను చాటండీ॥ గానము॥

౨. ఎందుకంటే యా యేహోవా - శ్రేష్ఠు - డీడ్యుడున్ మిగుల నుతించబడదగును-డెందాన సకల దేవతల-కంటేను భయంకరతందగునెప్పుడు॥ గానము॥

3. ఎందుకంటే యన్యజనుల-సాము-లందరున్ను విగ్రహము లేనైతే - వందితుడైన యెహోవా-నభో-మండలమ్ము నిర్మాణము జేసె॥ గానము॥

౪. ఘనతయు మహత్వమున్ను త-ద్ఘనుని యెదుటనుండు ఘనబలమున్ను వినుతమా సౌందర్యమున్ను- య- తనివి నిర్మల స్థలమున విలసిల్లు॥ గానము॥

౫. జనసంతతులారా యేహోవాకు-మహి-మనుబలమును సమర్పణము జేయండీ - వినయముతో గానుకలను - దీసుకొని తత్ప్రాకారమందున వసియించండీ॥ గానము॥

౬. పరిశుద్ధాలంకారముతో - నా - పరమాత్మారాధన పరులై యుండండీ-ధరణి సకల జనులార - లోక - గురుని యెదుట భీతిగొనుచు నుండండీ॥ గానము॥

౭. పరిపాలించుచున్నాడనుచు-నన్య-నరులతో జెప్పుడిద్ధర కదలకుండ - స్థిరముగ జేయు సత్యముగా-జనుల-కరిమురిగా న్యాయము విమర్శించు॥ గానము॥

౮. ఏమంటే యా మహాత్ముండు-వచ్చు-నీ మహికి న్యాయము నేర్పరచుటకు - భూమి జనులకు నీతి సత్య - ములతో మించు న్యాయమెంతో విమర్శించు॥ గానము॥

I will extol thee, my God, O King.

3 కీర్తన.

దేవుని ఘనతయున్ను కరుణయున్ను.

రా—యెరుకలకాంభోజి. తా—త్రిపుట.

నా దేవుడై యుండే రాజ నిన్ఘన పరచి - నీ నామ మెన్నటికిన్నే నుతియింతున్-యే దినమున నిన్నుతి-యించి నీ నామము - మోదమలర గొనియాడుదు=న నాదియై తగు యెహోవా ఘనుడైన వాడున్నిగుల సన్నుతి-చే దగినవాడగు చునుండు న-చింత్యమగునాతని మహత్వము॥ నా దేవుడై॥

౧. తరమొకటి మరియొక - తరమునకు నీక్రియల - వరుసగాను గొనియాడి నీ య-పరిమిత బలమూ దు - ష్కర కార్యోత్కరములను - మరి మరి తెలియ జేయున్=వెరవుగానే నీ మహత్వపు - విమలమూ మహిమను గురించియు-నరుడైన కార్యముల గూర్చియు-సరస సంభాషణము జేయుదు॥ నా దేవుడై॥

౨. ఆదిగాక నరులు భయంకరమైన నీ-యుదుటౌ పరా
క్రమమాదియగా-తుదలేని కార్యసంపదలను గూర్చి సం-
మదమున మాట్లాడుచుందురు=పదిలముగానే దెలియగా
జే-యుదును నీదగు ఘనతవారును-వదలకత్యుపకృతి స్మర
ణము ప్రచురముగ బాడుదురు నీతిని॥ నా దేవుడై॥

౩. పన్నుగ యేహెూవా-పటు కరుణా వాత్సల్య-మున్ను
దీర్ఘశాంతమున్ను గలుగగ-నున్నాడందరికి సత్యోత్తము
డతని స-మున్నత కార్యముల మీదన్=జెన్నుగా తద్వత్సల
త్వము-చెదరి యున్నది యెహెూవా నీ-యున్న కార్యము
లెల్ల బొగడుచు-నున్నానెప్పుడు నిన్ను మిక్కిలి॥ నా దేవుడై॥

౪. తిన్నని నీ భక్తు-లున్ను నిన్నుతియించు-చున్నారు నర
సుతులకు-సన్నముగాని తత్సంబంధి బలకార్యము-లున్న
తద్రాజ్యంపు పెంపగు-మహత్తున్ను దెలిసేటట్టువారును-
దోరమగు నీ రాజ్యమహిమ-చిహ్నతను వచియించి నీదగు-
చున్న శౌర్యము నుడువుచుందురు॥ నా దేవుడై॥

౫. నీ రాజ్యము శాశ్వతరాజ్యమై యున్నది-నీ పరిపాలన
మన్ని తరములనుండున్-గోరి యెహెూవా పడు-వారినం
దరినిన్ని-దీరుగ నిలువబెట్టి-గ్రుంగిన=వారినందరి లేవనెత్తు
చు-వర దయామతినుండు మెండుగ-సారెకందరి నేత్రములు
నిను-చక్కగా దర్శించుచున్నవి॥ నా దేవుడై॥

౬. నీవు తగిన కాలమున భుక్తినిచ్చుచు-న్నావువారికి నీ
చెయ్యిని దెరిచి-సకల-జీవుల కోర్కె తృప్తినిబొందజేయుచు-
న్నావు యెహెూవా తన సమస్తమైన=త్రోవలందున నీతి
యుతుడై-దురవగాహపు తన మహా కా-ర్యావళుల యం
దున్ దయారస-మమితముగ విరిజల్లుచుండును॥ నా దేవుడై॥

౭. యేహొవా తను గూర్చి మొరబెట్టువారియందు - నెం తయు సత్యముతో - మోహము గల్గి తను గూర్చి మొర బెట్టిన- మాధుల యొద్దనుండు=నూహగలుగుచు దనకు భయ పడు-దేహధారుల కోర్కె దీర్చును - స్నేహముననిదిగాక- మొర విని- సేమముగ రక్షించువారిని॥ నా దేవుడై॥

౮. యేహొవా తన్ను స్నేహించువారినెల్ల - నేలును దు ర్మార్గసం-దోహమునెల్లను-దునుమునాదు నోరు - యెహొ వా స్తోత్రముల - నత్యు=త్సాహమున బలుకును మనుష్యవి- తాన మంతయు విమల పుణ్యస- మూహధామంబతని నామ ము-నెగి నుతింతురు గాక సతతము॥ నా దేవుడై॥

I will bless the Lord at all times.

౪ కీర్తన.

దేవుడు ఘనుడు—అతని నమ్మేవారు
భాగ్యవంతులు.

రా—రేగుప్తి. తా—ఆది.

నేను సంతతంబును యెహొ- వాను సన్నుతించెదను ఘనంబుగాను- నా నోటిలో నిరంతరంబు - గానుండు యె హొవా సంస్తవంబు నా నిరంజనుని నా యాత్మ గొని- యాడుకొనుచునుండు మెండుగాను-దీనులైన వారు దాని యామో- దింతురతని నాతో ఘనపరుచుడ = హీనమగుచు దనరు తన్నాను- మేకముగా హెచ్చింతుముగాక॥ నేనుసం తతంబును॥

౧. నేను యెహోవాను వెదకితినపుడా - దీన రక్షకుండు నా మొరాలించి - నా నానావిధ భయంబులనుంచి - పూని యెపుడు దప్పించున్-జానుగ వారాయనవైపు-సందర్శించి ప్రకాశము బొందిరి-నాన తదీయాననావళినిం- తైన మాన కుండగాను - బోయెనీ=దీనుడైన మానవుడు మొరబెట్టి-న నత్తరి యెహోవా యాలించి-వాని సకలమైన కష్ట విసర ము-లోనుండి వదిలింపించి వేసెను॥ నేను సంతతంబును॥

౨. ఆ యెహోవాయొక్క భటుం-డాయనకు భయపడే వారి చుట్టు దిగి- యాయన దల రక్షించుచున్నా- డా యె హోవా యుత్తము-డై యున్నాడని పరీక్షించి చూడుడీ- యాయనను శరణు జొచ్చుమనుష్య - డాయత భాగ్యుడు యెహోవాయొక్క-యమలులార మీరు జడిసి యుండు= డాయనకేమనగా జడిసిన వా-రందరికేమియు గొదువలేద స-హాయసత్వసింహ శాబకంబులు-హైన్యమొంది యాకలి గొనుచున్నవి॥ నేను సంతతంబును॥

3. ఐతే యెహోవాను వెదకేవారి - కందరికిన్నంచిదేమి యుం - చూతామన్ననింతైన గొరంత - చొప్పడ దెన్నటికి- ఖ్యాతిగ బాలులార- రండీ నేనమర వచించుదాని వినుండీ- యా తేజోమయుని భయము మీ-కందరి కుపదేశింతును-మే లుంజూచుట=కై తన జీవంబు గోరి యాయు-ష్యమపేక్షిం చెడి వాడెవ్వడు నీ-వేతరి జిహ్వకీడు పెదవి కపట-మిం తైన బల్కనీకెడ జేయుము॥ నేను సంతతంబును॥

౪. మేలుచేయు కీడునుంచి తొలగి - మేటి సమాధానము వెదకి దాని - తాలిమితోడుత ననుసరించుము- తద్ఘను నేత్ర

ములు - మేలైన నీతిమంతుని మీద నున్నవతని కర్ణములు-
వ్రాలె వారి మొరకు గీడు జేయు-వారి జ్ఞాపకమును ధర
నుంచి ని=ర్మూలంబు జేసివేయు యెహెూవా-ముఖము తజ్జ
నులకు విరోధముగా - జాలియుండే నీతి సహితజనములు-
సారెసారె మొరబెట్టుచున్నారు॥ నేను సంతతంబును॥

౫. అత్తరి దేవుండు విని సకల-మైన యిరుకులనుండి-యాజ
నముల బొత్తిగ నొత్తిగిలించు - విరిగిన చిత్తము గలవారిన్-
దత్తేజోనిధి నలిగినయా - త్మగల్గు వారిని రక్షించెదు - నెత్తుల
గుచునున్న సమస్తా - పత్తులలోనుంచి నీతియుతుని=హత్తిన
దయ చేతను దప్పించునతని కీకసములన్నిటిగాచు - దత్తద
స్థితిలో నొకటైన-తథ్యము జెప్పెద విరిగిపోలేదు॥ నేను
సంతతంబును॥

౬. ఆరయ గీడు దౌర్భాగ్యంబు గల్గినట్టి- వాని సం-
హారంబున జేయున - యంబు దట్టముగను - గోరుమానవుల్
శత్రుత్వము- గొనుచు దిరుగు నరసం-తానములు - దారమగు
చునున్న- యపరా - ధంబుగలుగువార - లౌదురు=కోరి యె
హెూవా తన ఘనులౌ భక్తులయాత్మ విమోచనంబు జేయు-
నార-మ్యశరణొందు జనులందొక-డైనా దీర్ఘబడం డప
రాధిగ॥ నేను సంతంబును॥

Praise ye the Lord. Praise ye the name, &c.

౫ కీర్తన.

యెహోవాను స్తుతించుట విధాయకము.

రా—బిలహరి. తా—త్రిపుట.

యెహోవాను నుతించుడీ-యో జనులార-యెహోవా
ను - బ్రార్థించుడీ=యెహోవా నామము - హేయకా
ర్యాదుల-దా హకమును సర్వ - దేహిపాలకమునా॥ యె
హోవాను॥

౧. యెహోవా సేవను-స్నేహ మానవులార-మోహమనక
మీరు - ముదముతో బొగడుడీ - యెహోవా సురుచిర-
గేహములోనున్న - దేహులమైన మన-దేవుని మందిర-మో
హద ప్రాకార-ములలోపలను స-మూహముగానుండే-ముది
తులార మీరు-యెహోవాను జాల - నెన్నుడెందుకన్న-
యెహోవా యుత్తముడై - యెప్పుడున్నవాడు=స్నేహించి
తన్నామ - స్థిరత గీతించుడీ-యేహేతువునన్న-నింపుగను
న్నది॥ యెహోవాను॥

౨. తనకై యాకోబును-దన భాగ్యమునకై యొ-ప్పున యె
హోవా దార్ఢ్య-మున నిస్రాయేలును-మునుగల్గ నేర్ప
ర్చి-కొని యున్న వాడెందు-కన యెహోవా శ్రేష్ఠు-
డని-మనకు విభుడని-ఘనుడై దివ్యులమించి - తనరియున్నా
డని-విని తెలిసి యున్నది-కనుదూత రతివెల్గు వననిధియం
దున్ను పరలోకమందున్ను-జనలోకమందున్ను దన మహిమ
చే సర్వ=స్థాన భేదములందు-దన కిష్టమైనంత-ఘనతచే యె
హోవా కనుపర్చుచున్నాడు॥ యెహోవాను॥

౩. విపులాంతములనుంచి - వెసనావిరిని లేపి - చపలల వృష్టి
తో - సంభవింపజేసి - తపనీయచితములౌ - తన యిండ్లనుంచి
గా - డుపులు బయిలుదేర - నుపచితముగజేసి - యపరిమితా
త్మ - డగుపరుడౌ - యెహోవా - విపులమిత్రా యీము - పేరిటి
దేశములో - నపుడున్న మర్త్యాది - కపశుపర్యంతము - నెప
ముతో తొల్చూలు - లపరిహారముజేసి - యెపుడునాయన మి
త్రా - యీమానీనడుమను - నిపుణలక్షణముల - నుపమలేని
యద్భు - తపు కార్యములనున్న తగఫరోమీదను=యాపతి
సకలసే - వాళిమీదనున్న - చపలత్వమూనక - సమ్మతిబంపెను॥
యెహోవాను॥

౪. ఆయన బహు జనసం - హారముగావించి - యాయతబల
పతులై - యలరియుండెయేమొ - రీయులరాజౌయ - మేయసి
హోనున్న - పాయక భాషను - నాయకుడౌ ఓగునూ - య
యైజేసులోకి - వేయంపిఖేనయాను - మాయించి రాజ్యముల -
మరి వారి దేశమును=న్యాయ స్వాస్థ్యముగ ఇ - శ్రాయేలు
నకు ప్రేమ - స్వాయత్తముగ జేసె - స్వాస్థ్యముగాచేసి॥ యె
హోవాను॥

౫. నీ నామమే యెహోవ - నీ స్మరణమెప్పుడు - గానహర్హమై
యుండు - గా యెందుకంటేను - సానుక్రోశుడై తన - జనులకు
యెహోవా - మానుగాను న్యాయ - మనయము దీర్చును -
తాను తన సేవక - తతి గూర్చియును తాప - మూనునన్యజన -
ముల విగ్రహంబులు - మానుషక్రియలైన - మాను వెండి సొన్న -
లైనవై యున్నవి - గాని వాటికి నోళ్లు - మానితముగనుండి -
మాట్లాడ నేరవు=కానగలేవవి - కనుగవలుండియు - వీనులుండి
యవి - విన నేరవు గాన॥ యెహోవాను॥

౬. ఆ విగ్రహములనో-ళ్లందు శ్వాసములేదు-సేవించే వాటి
ని-చేసేటివారున్ను - దేవబుద్ధిని వాటి-భావించే నరులున్ను-
యీ వసుధ వాటితో - నేనయాచునుండిరి - భావుకేశ్రా
యేలు-వంశస్థులార యే-హోవాను నుతిసేయ-నూహించు
డందరు - భావించి యహరోను - వంశస్థులార మన - దేవుని
మీరు ను - తించుడి భక్తిని - లేవివంశులార - రేచినభక్తి యే-
హోవాను నుతిసేయ - నూహించుడందరు-సావధానముచే
యే-హోవాకు భయము ప-డే వారలార యె-హోవాను
బాడుడి - యీ వసుంధరలోన - యేరుసలేమూలోనా వాసి
యైన యే - హోవాసియోనులో= కైవారమునబొందు - గా
కా మీరాయనను భావించి వేడ్కచే - భక్తి నుతించుడీ॥
యెహోవాను॥

Jehovah's Attributes.

౬ కీర్తన.

దైవలక్షణములు.

రా—బంగాళారఘురి. తా—ఆది.

ఘనుడు చరాచర - కర్త యీశ్వరుడు-గణుతించరె త
ద్గుణ వితతిన్ = ఘనుడతడు వినా - గనుజీవుల తా-రణమున
కొక సా-ధనమున్నదె మరి॥ ఘనుడు॥

౧. సనాతనుడు విభు - డు నిర్విశేషుం - డు నిత్యుడు నిరం
జనుండఖిల కా = రణుండును వికా-ర శూన్యుడును వి-శ్వ
నికేతనుడు కా-మక్రోధ రోషహీనుడు॥ ఘనుడు॥

౨. పరాత్పరుడు స-ర్వశక్తియుతుడ-క్షరుండఖిల సచ్చరా
చర-వ్యా=ప్త రంజనుడు సర్వసము డనాద్యంతరాత్మయు
నగో-చరుండు పూర్ణుడు॥ ఘనుడు॥

౩. అనంతు డవ్యయు-డశోకుడభయుం-డు నేకమాత్రుం
డు సర్వజన హితు=డును ధ్రువుడు సత్యుడున్ని రామయు-
డు ననుపముండును సర్వాశ్రయుండును॥ ఘనుడు॥

౪. విశుద్ధుడ వినాశి నిశ్చలుడు స-ర్వసాక్ష్యచిత్తుండ పార
మహిముం=డసీమసర్వజ్ఞుడు స్వరంజ్యో-తిస్వ ప్రకాశుండు
నిష్కళంకుడు॥ ఘనుడు॥

౫. హిమాంశు నక్షత్రమారుతాకుణాలు-భ్రమింతు రవని
నియమంబు చేతను=చమత్కృతిగ వారి బిందులటు రూ-
పముల్ వెలయ శిల్పకార్యమొనరిచె॥ ఘనుడు॥

౬. అగణ్యగతి పశుఖగాది వివిధ జం-తుగణమెవని రచన
గల్గి-వెలయుం=దగం జరస్థిరములెల్ల నెవనా-జ్ఞ గూర్చియా
కృతు-లు కల్గి దనరును॥ ఘనుడు॥

౭. భవస్థితి క్షయ భవప్రసంగము-నెవానిదివ్యాజ్ఞవడసి
రాత్మలు=ను వాడె సర్వేశ్వరుండతని మది-నివిధిమతిన్ని రత
ముంభజింపరె॥ ఘనుడు॥

Sweet is the work, my God, my King.

౭ కీర్తన.

యెహూవా స్తోత్రము యుత్తమమైనది.

రా—సావేరి. తా—ఆది.

ఉత్తమమైనది-యెహూవా సర్వోత్తమమైనది=బత్తినిన్ను
తించ నామ-మెత్తి గీతించ దశతంత్రి-సత్తమ వీణాదుల

మీద-సతము గంభీరధ్వని-నత్తి యుదయమునను-నీ కరు-ణా
మృతంబు రాత్రిన్ = త్వదవి-చ్ఛిత్తివిమల సత్యసారస సరణి
ను-దాత్తభంగి సుప్రసిద్ధి జేయుటే॥ ఉత్తమమై॥

౧. యెందుకంటివా యెహోవా-తావక కార్య-బృందముల
సంతోష పరిచితివి - పొందా నీ చేతి చేతల-నై-పుణ్యము
లందు నేనానందింతును=యెందు నే యెహోవా నీ క్రియ-
లెంతో గొప్పైయున్నవి య - మందాగాధమ్ములు నీ - డెం
దంబు తలంపులరయ - మందబుద్ధి చేత - పశువుకు-మాదిరియై
నరుడు-దీనిక డిందియైన త్రోవ దెలియనేరక-కుందుచుండు
సంగ్రహింపడ వివేకి॥ ఉత్తమమై॥

౨. పూరివలె మొలిచే వేళ-నక్రమ సం-చారులెల్ల బ్రబలిం
చుతరి-ఆరయ తన్నాశము దెల్పు-చున్నది నీ - వంతటికున్న
తుడౌ సదా=సారదయ యెందుకంటే-సర్వమైన నీ శత్రు
వులిదె-భూరి నీ శత్రువులిదిగో ఘోరనాశమును బొందు
దురు॥ ఉత్తమమై॥

౩. ఐతే నీవు నా శృంగమును-ఖడ్గ మృగ శృంగము-రీతిని
బ్రబలింప జేతువు - నూతన తైలంబు చేతను - స్నాతుడన
గుదు - ప్రీతి నాదుకన్ను శత్రు=వ్రాతము మీద ప్రసరిం
చున-వారణ నా చెవులు నాపై-నేతరి పగచేలేచేనా-రాతు
లను గురించి వినును॥ ఉత్తమమై॥

౪. సారనీతియుతుడు ఖర్జూ-ర-వృక్షంబు వలె-తీరుగ చిగి
రించునతడు - పేరుగ లేబానోన్ యొక్క-సీడర్ వృక్షము-
సౌరున పెరుగుచుండు = నరయ యెహోవా యాల-యం
బున నాటబడిన-వారస్మద్దేవ ప్రాకార-పాళినభివృద్ధిని పొం
దుదురు॥ ఉత్తమమై॥

౫. భూరి దయామయుడు నిత్యుడు-సమస్తలోక-భారధరు
డున్నదారుడు-చారు గుణగణకారుడు-యెహోవా సత్య-
స్ఫారత నగ పచర్టకు=వారు వార్ధకమందు ఫలించి-
సారమున ప్రబలమూచు-న్నారు నా శిలాపర్వతము-మీరి
యున్నార నీతిలేక॥ ఉత్తమమై॥

Te Deum.

౮ కీర్తన.

జగత్ప్రభుని స్తోత్రము.

రా—ఆనందభైరవి. తా—జంపె.

పాహిలోకప్రభో-పాహిలోకప్రభో-పాహిసత్కార్య
నిర్వాహిలోకప్రభో॥ పాహి॥

౧. మిమ్ము స్తోత్రమ్ము గా-వించి దైవమ్ముగా=నమ్మి యున్నా
ము-సత్యమ్ము లోకప్రభో॥ పాహి॥

౨. సర్వ కాలస్థితా-శాశ్వతపు తండ్రిని=న్నుర్వి సేవించి
తా-నుండు లోకప్రభో॥ పాహి॥

౩. ఖెరబీయుల్ కన-త్సెరపీయుల్ మహా=దారరావంబు
తో-మీరి లోకప్రభో॥ పాహి॥

౪. శుద్ధసంశుద్ధసం-శుద్ధసైన్యేశయా=పద్ధరాయో యెహో-
వా యటంచుంబ్రభో॥ పాహి॥

౫. ఉన్నదూతల్ సదా-నున్న యాలోకపా=ళిన్ని తత్తద్బ
లం-బున్న లోకప్రభో॥ పాహి॥

౬. నీదు యుద్యోగిత-న్నిండె క్ష్మాకాశముల్=ప్రోదిగానం
-చుని-న్నాదిపల్కుంబ్రభో॥ పాహి॥

౭. అంచితాపోస్తలా-ఖ్యాతసంఘాతముల్=మించి హర్షించి
వ-ర్ణించు లోకప్రభో॥ పాహి॥

౮. ఉత్తమాన్యోన్య రా-గాత్తహృద్దీర్ఘదృ=క్పత్తియుం
బత్తిని-న్నుత్తి గొల్చుంబ్రభో॥ పాహి॥

౯. ధీర సత్యాహత-స్ఫారసైన్యంబుగై=వారముల్ సేయు
నిం-సారె లోకప్రభో॥ పాహి॥

౧౦. అంత శూన్యాధికా-రాధ్య తండ్రీదయా=స్వాంతని
న్నున్నిజై-కాత్మజాతుంబ్రభో॥ పాహి॥

౧౧. ఆదరైకాధిప-త్యాంచితా నిర్మలా=నాదిరై యొప్పు
చు-న్నట్టి యాత్మంబ్రభో॥ పాహి॥

౧౨. సర్వలోకాంతర-స్థాయియౌశుభ్రతం=బర్వసత్పజ్తి
నిం-బత్తినెప్పుంబ్రభో॥ పాహి॥

౧౩. ఒప్పుచున్నావు నీ-వోమహా క్రీస్తు సాం=పొప్పు రా
రాజువై గొప్పచేతంప్రభో॥ పాహీ॥

౧౪. సత్యసానాతనా-పత్యమైయుండువా=నిత్యమాతండ్రికి-
న్నీవు లోకప్రభో॥ పాహి॥

౧౫. మానవోద్రక్షనీ-వూని కన్యోదరం=బైనసహ్యంబుగా-
దంటివా సత్ప్రభో॥ పాహి॥

౧౬. మారణంబైన గ్రొ-వ్వాడినీవడ్చు ము-గ్ద్వారమిల్లయ్యె
వి-శ్వాసికెల్లంబ్రభో॥ పాహి॥

౧౭. అయ్యగొప్పాప్పస-ర్వాధ్యు సత్పార్శ్వమం=దొయ్య
గూర్చుండి నీ-వుందువందుంబ్రభో॥ పాహి॥

౧౮. నమ్మినామీవుమా-న్యాయమౌ తీర్పుస-త్యమ్ముగా
జేయరా-నైతివంచుంప్రభో॥ పాహి॥

౧౯. గాన నీరక్తము - క్తిస్ఫురద్భక్తులం=బూని రక్షించుమా-ముక్తలోకప్రభో॥ పాహి॥

౨౦. సత్యసానాతనా - న్నిత్యమందుంభవ - ద్భృత్యవర్గమ్ము తో-బోల్పువీరింబ్రభో॥ పాహి॥

౨౧. తద్దయుంనీదుభ-క్తప్రజం బ్రోచియా=పెద్దయా పేరు దీ-వించుమీ సత్ప్రభో॥ పాహి॥

౨౨. భూరితద్రక్షయే - కోరువారిన్నహో = దారులంజేయు మీ-తథ్య లోకప్రభో॥ పాహి॥

౨౩. మిమ్ము మేమిన్ని - నిత్యమ్మునీదైననా = మమ్ముగావింతువై-వారమంతే ప్రభో॥ పాహి॥

౨౪. ఇత్తరింబాపమొ - క్కింత లేకుండ మ=మ్మిత్తిరక్షించుని-త్యమ్ము లోకప్రభో॥ పాహి॥

౨౫. మీయెడన్ నమ్మికల్ - మించునెట్లట్లరా - నీయిమాపై దయా-దృష్టిలోకప్రభో॥ పాహి॥

౨౬. మోసపోకుండనం బ్రోవుని న్నెప్పుడు-న్నాసిగానమ్మి-యున్నాను లోకప్రభో॥ పాహి॥

Mighty God! while angels praise thee.

౯ కీర్తన.

బాలురస్తోత్రము.

రా—శంకరాభరణము. తా—త్రిపుట.

హలిలూయా-హలిలూయా-హలిలూయా ఆమెన్ - హలిలూయా - హలిలూయా - హలిలూయా ॥ బలకర్త దూతా-దీవనలొప్పజేయగ-నిలలో = పలశిశువేమిపల్కగలదు॥ హలిలూయా॥

౧. సకల మానవదూత-సంఘకర్తా నిన్ను-సకలము ధ్యానిం
చున్ భూ-మికి వంశములకు స్వా-మిశాశ్వత మీసు-ప్రకట=
నీతిస్తుతి-ప్రబల నీ జగమంత॥ హలిలూయా॥

౨. దూత యోజనలకు-దూరమైన మీ వి-ఖ్యాత మహిమ
కొరకనుదినము - చాతుర్యోపకార - సంపూర్ణ-సం-ఖ్యాత=
మహాసత్వకార్యవితతి కొరకు॥ హలిలూయా॥

3. మీ రాజ్యమంతట - మీ పరిపాలనకు - సారెదూతపక్షి-
జాలములం-గూరిమి నడిపించు కుదురైన మీయొక్క పారి=
పాల్యంబు - పరమ శుభంబౌను॥ హలిలూయా॥

౪. ఐతేను మీఘన-మైన యావిము-క్తియు నీ కన్నుల నల
రున్ - హృ-దయచింత కొద్దివా-క్తతి కొంచెమెంతే- నియు
మీ=గానమెవ్వం-డేని పాడగలడు॥ హలిలూయా॥

౫. జనక మహిమ ప్రకా-శంబు మీ సంస్తుతి - యునుమాన
మునజెందున - మును నాల్కయీపాప - మును వీడివచ్చెక-
ర్తను నిష్క=పటభక్తి-రాజిల్ల నుతియించు॥ హలిలూయా॥

౬. మీ రాక దూతలు-మిక్కిలి పాడగ - గేరిగొల్లలపాట-చేరి
నేర్వ-చారుతరస్తోత్రసారము జేయకుంటే-వారక=ననుసిగ్గు-
వంచించి కప్పును॥ హలిలూయా॥

౭. సమధికోన్నత సింహా-సనమునుంచి దుఃఖ-దమునైన యీ
శిల్వకు - అమితపాపిపట - లవిముక్తికొరకుని-త్యమునుతి=ప్రవ
హించు-నమలప్రకారత॥ హలిలూయా॥

౮. తిరిగి వెడలునీవు-ధరలో పీఠము విడిచి-పరమమైన గద్దె
బరగనెక్క-మరలివచ్చి నిత్య-పరిపాలనముచేయు - మరిరా
జ్య=మంతనీ-పరిపోష్యమైయుండు॥ హలిలూయా॥

Jehovah's Attributes and Redeeming work.

౧౦ కీర్తన.

దేవుని స్వభావలక్షణములున్ను అవతార ప్రభావమున్ను.

రా—సురటు. తా—త్రిపుట.

ఓ మనుజులార - దేవునివేడ-రే మోదమలరా-ఆ మహా ప్రభు డమితు డఖిలేశ్వరుడు సార్వ-భౌము డాతని మహి మపారము లేకున్న=దా మహా మహుడమిత కారు-ణ్యా మృతము వర్షించి మనుజ-స్తోమమున కమరత్వ వరమిడ-దొణగెనది గైకొనరె వేగం॥ బోమనుజు॥

౧. అతడు భగవంతుడు - సర్వశక్తి - యుతుడు నచింత్యుడు-గణుతింపగ-నతడీ సర్వస్థాన-స్థితుడు సర్వజ్ఞాతు - డతులుడ ప్రతిముడ-వ్యయు డఖిలావనభవ్య=వ్రతుడు సర్వ విధాత యగుటను - వర్తమానము నందఖిలమున-కతడు మీఁదైయు న్న తీతుం-డనెదు ఖ్యాతిని వెలుగుచున్నా॥ డో మనుజు॥

౨. పరముడనాది - యనంతు -డక్షరుడాత్మవేది - యాఘనుని భా - సురదివ్యగుణగణ - మరసి గణుతింపనె-వ్వరికి శక్యము గాదు - పరిపూర్ణాత్యంత- వి=స్ఫురిత సత్య దయాక్షమా శీ-ల రతుడతని సమాన జనులె-వ్వరును లేర శేషసుగుణో-త్కరములకు నాతండెమూలం॥ బోమనుజు॥

3. ఒడయడంతటికి-సుమహాప్రభా-వుడు నతడెన్నటికి- నచ్ఛి న్నుడ-తడు దివ్య తేజోమ-యుడు నొాట చేతన-క్కడ నిరం

తరమంధ కారాభావము నగుని=క్కడన హర్ణిశలకును జ్యో
తులు - గానెనచేర్ సమాన గతి నెల్లెడల పూర్ణుండై
యుపస్థితి-గడలుకొని యున్నాడు చూడుం॥ డోమనుజు॥

౪. వినరే యా దేవుడు - యెహూవా పేరను సద్విఖ్యా
తుడు - నైనసారం - బను యిహలోకము స్వర్గం-బనుపర
లోక మీ రెండు - తన దివ్య మహిమచే-తను పాలింపుచు
న్నాడా = ఘనుడు సుతుడగు క్రీస్తు పేరను వినుతిగొని
పూర్ణ ప్రభావంబునను పాపాత్ములకు సద్గతినొసగుటకు
నవతారమొనరిచె॥ నోమనుజు॥

౫. పాపాధీనుడను - ధీనుడను గుణ- లోపుడ హీనుడను-
అతి మందాను రూపమానసుడ నీ-శ్రీపాద తలముననను-నే
బొందెదను శరణు - నోపరాత్పరాపర = రూప నా దుర్గ
తిని దయనెడ - బాపుమనియా - ప్రభువునకు వి-జ్ఞాపనము
జేయుదుయాచ్నా - రూపమున నే సంతతంబును॥ నోమ
నుజు॥

Come to see Jesus.

౧౧ కీర్తన.

క్రీస్తును చూడ రమ్మనుట.

రా—శంకరాభరణము. తా—ఆది.

రారే మన యేసు స్వామిని-చూతాము కోర్కె-లూర
బ్రియులార ప్రేర్మిని = కూరిమి భక్తుల జేరువ విందట-భూరి
దయామృత- సారములొలికెడి-చారు కటాక్ష విశాలేక్షణు
డట- నారకులగు నర-నారీ జనులకు-దారక మొసగను-దానె

బిలుచునట - దారుణ పాప మహారణ్యములకు - గారుచిచ్చు గతి గన్పడువాడట-ఘోరదరిద్రత గూల్చెడివాడట-సారం బగు తన-సభకు మకుటమట॥ రారే॥

౧. పతిత పావనమౌ వేల్పట - అనాదిదేవ - సుతుడై-యిల జేరినాడట = సతతము కడుదురి - తతమోయుతమగు - ప్రతి దేశమునకు-హితభాస్కరుడట-అతులిత మోక్షో-న్నత గుణ గణుడట-కుతలంబును-సద్గతి రహితంబగు - పతితులగావను-మృతుడైనాడట - అతి పుణ్యతను - క్షతిశోణితమున - వ్రత ముగ బలి హిత-మతి నొసరిచెనట-మృతిని జయించుచు-బ్రతికి లేచెనట-మతినమ్మిన మనగతి యితడేనట॥ రారే॥

౨. తుదలేని మహిమవాడట - తను గొల్చు సాధు - హృద యులసామ్ము-మూటట-చెదరిన గొఱ్ఱెల-వెదుకవచ్చెనట-చిదు రుపలగు జన - హృదయములన్నిట-పదిలము గానె- మ్మదినిడు వాడట - నదితటమరజన - పద వనములస-మ్మద సువిశేషము-బలికిన వాడట-సదయత నంధుల చక్షువులిడెనట-వెదికి బధి రులకు వీనులొసగెనట - సదమల మోక్షప్రదుడగువిభుడట-యిదిగో మమ్మిత-డేలిన వాడట॥ రారే॥

*Place of worship hallowed.**

౧౨ కీర్తన.

మందిరార్పణము.

రా—యెరుకుల కాంభోజి. తా—ఆది.

యెహోవా నీ మహిమస్తవము - యేసునీసుందరమందిరము - యిది ఎంతో - నిత్య శుభకరము = సాహసమున క్రైస్తవాళితోడను-స్నేహమమర నీ శిష్యులు నిపుడీ- గేహమునకు భక్తినిజేరిరి నీ - బాహుబలము గన్పడదీవించుము॥ యెహోవా॥

౧. ఆకాశము నీ సింహాసనమూ - నవని నీ యడుగుల పీఠముగ - నమరుదేవ నీకెవ్వరుసాటి = నీ కొరకొక మందిర మొనరించుట-కీ కుంభినిలో నేరికి శక్యము-ప్రాకటమైనను నీసద్భక్తా - నీకంబులె నీ నికేతనంబులు॥ యెహోవా॥

౨. పరమండలములందుండి నీ - కరుణజల్లి యీ యాలయము - పైని సుప్రకాశమంపవె = తరతరముల క్రైస్తవసముదయములు - విరివిగ నీ మందిర భరితములై - చిరకాలము నీ సేవ యొనర్పను - వరముల నిమ్మని నెరిప్రార్థింతుము॥ యెహోవా॥

3. అందముగను యిందులో ని-న్నారాధించు ప్రియభక్తుల-డెందము లే నీమందిరములు గా=ముందొనరింపుచు - బొందుగ నలుదెస-లందునుండు నర-బృందంబులు తమ - సందియములు విడి సద్గతి బొందుట కిందురాను నీ వింక నొనర్చుము॥ యెహోవా॥

---

*Composed upon the occasion of opening the Chicacole Telugu Chapel 1846.

౪. పతితాత్ములై-నట్టి నరుల-పాపరోగాదులకు మందు - వెది కెవారికీ గృహముననుండున్ = హితవుగ క్రీస్తుండీ గృహపతియై - ప్రతి పాపులకును సతతంబును వా-గ్వితతిని బిలుచును వినయముతో తన-క్షతరక్తమహా-పథమిడి బ్రోవను॥ యెహోవా॥

౫. ధారణిలో దుర్మార్గుల - పేరైన గుడారంబులలో - జేరియుండు దాని కంటేను = పేరిమిగల యీ మీసదనాంగణ-ద్వారపాలకత్వము మాకబ్బిన - భూరి భాగ్య పరిపూర్ణులమై వి - స్తార శాంతిమది సౌఖ్యమొందుదుము॥ యెహోవా॥

The Name of Jesus precious.

౧౩ కీర్తన.

యేసునామ సాఫల్యము.

రా—ఆనందభైరవి. తా—ఆది.

యేసునామమే - పావనము-మాకు జేసుగద నిత్య - జీవనము = దాసజన హృద్వికాసమయ్యెల్ల దోసములకు వినాశకరమైన॥ యేసు॥

౧. సాధు మానసోల్లాసములు - యేసు-నాధుగుణ చిద్విలాసములు = బోధగొను వారి బాధ వెడలించి-మాధుర్యమగు ముక్తి సాధనములిచ్చు॥ యేసు॥

౨. భక్తజనలోక పూజ్యములు-సిక్త-రక్త-పాదపయోజములు= ముక్తి రాజ్యాభి-షిక్తుడౌ సర్వ - శక్తియుతుడైన - సామియగు క్రీస్తు॥ యేసు॥

3. దీనజన నిత్య తోషణము-శిల్వ-మాని ప్రభు మృత్యు
ఘోషణము = పానకము జుంటితేనియల స్వాదు - వీనులను
గ్రోలె - మానవులకెల్ల॥ యేసు॥

౪. పాపులకు మంచి పక్షములు-ముక్తి-జూపు క్రీస్తు కటా
క్షములు=పాపసంసార-కూపమునగూలె - కాపురుషు నన్ను-
గాచుకొని బ్రోచు॥ యేసు॥

Jehovah the Saviour.

౧౪ కీర్తన.

దేవుడు నిస్తారకుడు.

రా—కేదారగౌళ. తా—ఆది.

దేవా - దివ్యానంత ప్ర-భావ-మాంపాహి ఘనయేహో
వా-స్థావర జంగమ - సహిత నిఖిలజగ-దావన పావన భావ
నిరంతర॥ దేవా॥

౧. సార- కారుణ్యపారా - వారా-సర్వజ్ఞనిర్వి-కారా-యేసూ
నామావ - తారా - దీనజనోప - కారా=ఘోరమైన సం-సా
రాటవిబడి-దారిగననినను-జేర బిలిచితివి॥ దేవా॥

౨. అక్షీ-ణావిభవానంద - మోక్ష - రాజ్య మహిమాధ్యక్ష-
సంతత సుజన-రక్షా-కపటదుర్మనుజ-శిక్షా=పక్షవి-పక్షవి - లక్ష
ణరహిత-కటాక్షము నాదెస-దీక్షను నిలుపవె॥ దేవా॥

3. సుంద-రాశ్చర్యగుణ-బృందా-బంధురనిత్యా-నందా-సాధు
సజ్జన-వంధ్యా-ఖండిత కలుష-బృందా=మందమతిని నా- డెం
దముకడు తెలి-వొందజేసినీ-యందు నిలుపగదె॥ దేవా॥

౪. నీవు-నన్ను సృష్టించి-నావు-నా గురు రా డ్దేవు-డవు-క్రీస్తు యేసునీ-చావు-వలన నన్ననిపి-నావూ = త్రైవిధజనక సు-తా త్మల తోడను-కేవల మొక్క-డ-వైవెలిగెడి ప్రభు॥ దేవా॥

౫. ప్రేమ - స్వరూప నిత్య-క్షేమ-పతితపావన - నామా-దా సలోకాబ్ధి - సోమా - సర్వేశ పరమ- ధామ=నేమమెరుంగని- నీచుడ నధముడ-నో మహాత్మదయ-తో మన్నించవె॥ దేవా॥

The Lord's Day.

౧౫ కీర్తన.

ప్ర భు ని ది వ స ము.

రా—యెరుకులకాంభోజి. తా—ఆది.

ఇది యెహోవా-కలి-గించిన దినము - యిది యెహోవా= సుదివసంబునను-జొప్పడు - గడియలు - కొదువలేని దయ-గు ల్కెడువానివి॥ ఇది యెహోవా॥

౧. మోక్షము భూమియు స-మ్మోదమంది నుతు=లక్షరు గద్దె చుట్టు-నాక్రమింతురుగాక॥ ఇది యెహోవా॥

౨. అతడీ - దినమం - దంతమొందు నర= వితతినుంచివే-వేగ వచ్చుట॥ నిది యెహోవా॥

౩. ఆ పిశాచరా - జ్యంబు కూలినది=యూపదేశువిజ - యము లీదినమున॥ నిది యెహోవా॥

౪. సేవకవరులు విల - సింపగజేసియా = పావనాద్భుత - ముల ప్రచురము జేతురు॥ ఇది యెహూవా॥

౫. దావీదునివర - తనయుడై యభిషే = కావృతుడౌరా - జా గ్రణికి హొజన్నా॥ ఇది యెహూవా॥

౬. మమ్మున సాహాయ్య - మమరగజేసి=తెమ్ము మీాగద్దెనుంచి- దిగి సంరక్షణ॥ మిది యెహూవా॥

౭. జనులయొద్దికి కృప - ఘనవార్తలతో =తన జనకుడౌ దే- వుని నామముచే॥ నిది యెహూవా॥

౮. మన పాపపుజా - తిని రక్షించుటకున్ = జనుదెంచే కర్త- సన్నుతుడౌ గాక॥ ఇది యెహూవా॥

౯. భూమిమీాది దే - వుని సభ దాని యు - ద్దామ శక్త్యాను స్వార-తతితో వారికి హొజన్నా॥ ఇది యెహూవా॥

౧౦. తానేలెడియున్న-తంబౌమోక్షముల్ = దీనికంటె మే-లౌ నుతినపిణాంతురు॥ ఇది యెహూవా॥

Come we that love the Lord.

౧౬ కీర్తన.

ఇహమందే మోక్షసంబంధానందము.

రా—దీన శంకరాభరణము. తా—ఆది.

రండి యెహూవాను - దండిగ స్నేహించు జను - లారా మీారందరు=నిండు సంతోషము - నెరపి యిష్టమతిసము - ద్దండ గానమందు నీవి-ధముగ-గద్దె చుట్టుదాము॥ రండి॥

౧. ఇచటనుండి యాధులు-విచ్చుగాక భక్తులు=హెచ్చు ముదములణప నిణయింపబడ లేదెంత మాత్రము॥ రండి॥

౨. స్వామి భక్తులు గాని వారు పాడకపోనియ్యే తే=ఆ మో
క్షేశు హితులస్స-దామోదము కడు నుడువుదురు॥ రండి॥

౩. ఉన్నతమందు నేలువా-డున్న చిత్తము వచ్చిన-పన్నుగ
గర్జించుచు ఝుంఝూ-వాతా కాశారూఢుండగుచు॥ రండి॥

౪. వారినిధులు పాలించే-వాడైన యీ భయ= కారి మనకు
దేవుడుం-గన్న తండ్రి ప్రియుడైయుండు॥ రండి॥

౫. మనల మీదికి తీసికొంపో-వడమున కతడాతని=ఘనంబైన
మోక్షబలం-బును బెట్టిబంపించువాడు॥ రండి॥

౬. అక్కడ మనమతని-మొగము జూచి యెన్నటికి=నెక్కిం
తైన పాపము చేయ్య-కుండ వెలసియుండెదము॥ రండి॥

౭. అతని కృపానదులలో-నపరిమిత సంతోషము=సతతము
మనమనుభవింతుము చక్కగనా యమరత్వస్థితికి॥ రండి॥

౮. లేవక పూర్వమట్టి చి-త్రావహాసుఖ కామముల్=లేవ
సదాముదుత్పత్తి-డీకొనుచు జెయ్యవలెను॥ రండి॥

౯. కారుణ్య పాత్రులకీదగు వె-ఘనత యారంభమైనది=సార
మోక్షఫలము విశ్వా - సంబున గోరిక యిల నేరుపదుర్॥
రండి॥

౧౦. ఆ మోక్ష మహాస్థలి-నంటకమున్నా బంగారు=చే మిం
చెడు వీధుల దిరుగకమును-సియోన్ పేర్గల పర్వతము॥
రండి॥

౧౧. వేలకొలది మధురతల్ - పవిత్రతలనిచ్చు = నాలాగై తే
పాటలు పెంచి-యత్రులు మనచే నద్దబడుగాక॥ రండి॥

౧౨. మనమీ యిమ్మానుయే - లుని దేశమునుంచిమీ = ద నతి సుందర లోకంబునకు-దర్లిపోతున్నామిప్పుడు॥ రండి॥

Now begin the heavenly theme.

౧౭ కీర్తన.

రక్షణ కృపకొరకు స్తోత్రము.

రా—మధ్యమావతి. తా—ఆది.

యేసు నామమున్నతముగ పాడుం-డిపుడు ముక్తి ప్రశంసలారంభించి = ఆసుగుణి సంరక్షానుభవం - బందిన జనులారా తదీయ-భాసుర ప్రేమ యందు విజయ-పరిపూర్ణ సంతోషమొందుడు॥ యేసునామ॥

౧. జనకునిదయ రక్షకుని వదనమం-దున వికసించుట చూచు నరులార కేననువై - పునకు మీరు బోవుచున్నప్పుడు-ఘనతర సంరక్షా ప్రే=మను శ్లాఘించి సన్నుతించుడు-పనవి దుఃఖించు ప్రాణులార యశ్రు-కణములొత్తి మీ నేరము లెడలించుడు॥ యేసునామ॥

౨. పరిపోషణ సుప్రేమచే త్రుంచ - బడి పాపశాపముల్ పరిగతమయ్యెను జూడుడయ్యా పాపశాపబహుకాల దాసులై ధర నివసించనొప్పిన జనబృం = దా యికమీదట సౌఖ్యము వదలి - యరిమురి చెదిరి తిరుగక నిలిచి ర - క్షామిత ప్రేమను జవిగొనుడీ॥ యేసునామ॥

౩. అపరిమిత-పాపపీడితులా నరు-లంతారండీ వా-ని పవిత్ర సుఖంబునకు ప్రవేశము- నెరపుడు పరలోకమునుంచి వాని-విపులరక్షణ ప్రేమయొకటే = వెసదెచ్చె మరియేది తేలేదా-యపకుండు నరక బలములను మన-యరివర్గంబు జయించెను మించి॥ యేసునామ॥

౪. ఆ రక్షాసు ప్రేమయందు బల-సారయుతుండై-వారియ మంగళ రాజ్యమునుంచి-పారదోలినాడట్లైతే మీ-చారు వాద్యములిట దెచ్చి ప్రత్యు=త్సాహతంత్రి బిగువుగా మీట నరులార తత్సేనగూడి సురక్షా-లలిత ప్రేమ నుతు లందు గలియుడీ॥ యేసునామ॥

Come let us join our cheerful songs.

౧౮ కీర్తన.

ఆవిక శిశూపమానుడైన యేసు స్తుతి.

రా—ఆరభి. తా—ఆది.

రండి గానము జేతాము-జనులార మనము-నిండు సంతో షము చేత-గండుమిగిలి లోకరక్షా-ఖండ దయుని గద్దె చుట్టి-యుండిన దూత జనులతో॥ రండి॥

౧. వారి జిహ్వల్ పదివేల వే-లైనప్పటికి-వారల సంతో షమొక్కటే-బలియోగ్యావికకి-శోర మీవిధముగా హె చ్చింపంబాత్రుండౌనని కై-వారముల్ జేతురు వారలు మన కొరకై మహో-దారబలియైనాడు గాన-తచ్ఛిశు వాఘునత-భూరిపాత్రుండై యున్నాడని-మనమందరము= వారికిం బ్రత్యుత్తరమిత్తుమ-పారగుణుడౌ యేసుదైవ-సా రఘునతల బొందుటకై-చారు పాత్రుండై యున్నాడు॥ రండి॥

౨. మరియు మనమివ్వ గలుగు-వాటికంటె-నిరంతరాధిక స్తోత్రంబు-లుండుఁగాక యం-తరిక్షమునకు పైనుండి నట్టి-వారందరుఁ సా-గరంబునందుండే సకలముఁ-వారి మహిమలు పరమోన్నతముగనెన్నఁ-వారి సన్నుతులు-

తిరంబుగా బలుకుటకున్ను - గూడుదురుగాక య = విరతాస
నస్థునామ - మురువుగ బొగడనా కొ - మరునికి మ్రొక్కం
సర్వ-నరసృష్టి యొకటౌగాక॥ రండి॥

Blessed are the souls that hear and know.

౧౯ కీర్తన.

సువిశేషమును విని తెలుసుకొనే వారు భాగ్యవంతులు.

రా—తోడి. తా—ఆది.

వారు భాగ్యవంతులౌదురు-భూలోకమందు-వారు భాగ్య
వంతులౌదురు=చారు సువిశేషారవంబు-గోరి యాకర్ణించి
భక్తి-మీర తెలుసుకొనిన యట్టి-ధీరులెవ్వరెవ్వరో॥ వారు॥

౧. వారు నడుచు మార్గమందున- సుక్షేమరాజీ-వారి నను
సరించు నెందును=దేరి చూడరాని దేదీప్యమాన దివ్య సత్య -
భూరితేజమా జనముల-బొలుపుమీర జుట్టుకొనును॥ వారు॥

౨. విమోచకుని నామమందున - దజ్జనంబుల-బరమానందంబు
ప్రాణముల=న మందముగ హెచ్చరించు-నతని నీతిరీతిద-జ్జ
నముల గోర్కె వృద్ధిబొం-దంగజేయు సంతతంబు॥ వారు॥

౩. త-న్నరులపై బిశాచమున్ను - నిందాస్థాప-నంబు జేయం
గలేదు=పరగు సుప్రకాశమున్ను - బ్రాపునైన సర్వే - శ్వరు
డు బలము రక్షయున్న-వారితముగ మనకునిచ్చు॥ వారు॥

౪. వరగుణప్రశస్తులారా - యో క్రైస్తవులార - వన్నెమీర
మీ రాజు = సురుచిరముగ శాశ్వతముగ - పరిపాలించు మీ

దేవుండు - నిరతమున్ను జీవించు - నీతిభరిత చిత్తుడగుచు॥ వారు॥

Salvation O the joyful sound.

౨౦ కీర్తన.

రక్షణ శుభధ్వని.

రా—శంకరాభరణము. తా—ఆది.

మనంబునకు జేయు మోదము - క్రీస్తువనూన రక్షణ సునాదము=అనంత పాపంబులనెడు నరుకుల-కునై మహౌషధమిది భయహరంబు॥ మనంబు॥

౧. విరోధి దుష్కృత పరంపర-దుఃఖరాశి లోపల మునుంగుచు=దురంత దుర్గతులమైన మనమా - పరేశుదయ పరమ దినము జూతుము॥ మనంబు॥

౨. సమస్త భూస్థలిని నింపును - దో - రమైన మంగళ నినాదము = అమందగతి నప్పుడే పరమసై - న్యముల్ ధ్వనుల్ జేయగూడ వత్తురు॥ మనంబు॥

Christ and his cross is all our theme.

౨౧ కీర్తన.

శుభవార్త ఫలించే విధము.

రా—నవరోజు. తా—ఆది.

క్రీస్తున్నతని సిల్వయున్ - సారెకు మాకు-నిస్తుల ప్రేమ పదముల్॥

౧. యూదుని-యెన్నిక కభ్యంతరముల్ = మోదమొప్ప మేము జెప్పుమమర్మముల్॥ క్రీస్తున్నత॥

౨. అజ్ఞాన-జనంబులకెల్ల = యవివేకములు - నైన్న యున్నవి॥ క్రీస్తున్నత॥

౩. అయితే-పైనుండి - వెలుగింపబడిన=యాత్మలు మా-వా-క్య మంగీకరింతురు॥ క్రీస్తున్నత॥

౪. గ్రహింతురు - తమ మృత కతణాయందున=రాజిలు స్నే హబల జ్ఞానములున్ను॥ క్రీస్తున్నత॥

౫. అమృతరస - స్ఫురత్తన్నామము=తమ సొమ్మసిల్ ప్రాణ ముల్ సేదదేచుణను॥ క్రీస్తున్నత॥

౬. అయితే తమకు నవిశ్వాసులిదే = చేతురునిరాశ - పాతక మృతులుగ॥ క్రీస్తున్నత॥

౭. వరవషణంపు-జల్లులవలె దేవుడు=వరలు దయలు గ్రుమ్మ రించుదాకను॥ క్రీస్తున్నత॥

౮. ఆ పౌలసు-ధర యందు విత్తడము = వ్యర్థణమపొల్లోసు వెస దడపడమున్॥ క్రీస్తున్నత॥

Christ the only way to heaven.

౨౨ కీర్తన.

క్రీస్తు పేషే సాఫల్యము.

రా—జంఝోటి. తా—ఏక.

యేసుని భజనేసుమి మన-లాసుగతికిదిసు - జనులారా= దాస జనులు జేసే బలు-దోసములను మోసే॥ యేసుని॥

౧. మేలా కులశీల వ్రత - జాలాధికమేల = చాలా మన మీ లాగున-కాలా వధిగూల॥ యేసుని॥

౨. అక్షయ కరుణేక్ష భువన - రక్షణ ఖలశిక్షా = ధ్యక్షబుధ పక్ష కృత-మోక్ష యనుదీక్షణ॥ యేసుని॥

3. మాటికి మిన్నేటికిబో-నేటికి గాల్నెవ్వ=సూటిగ నర
కోటి దురిత-వాటములను మీాటె॥ యేసుని॥

౪. నిందానృత పరుషవాక్కు-లందగులకునాలుకా=నందల
హరి డెంపము నిం-పొందగ ప్రతి దినమున్॥ యేసుని॥

౫. శ్రోత్రమయపవిత్రనరచ-రిత్రలు వినబోక=మైత్రిని
బగమాత్ముని కథ-మాత్రము వినుమనుచున్॥ యేసుని॥

౬. పదమాప్రతిపదమాపద-రొాద మాన్పెడు పరుస=త్పద
మాలకు ముదమున పద-పదమ వెసననుచున్॥ యేసుని॥

౭. మన జీవమునకు బదులుగ-తన ప్రాణమునిచ్చెన్=తన
రక్తముచే పావన-మొనరించెను మమ్మున్॥ యేసుని॥

My God how endless is thy love.

౨3 కీర్తన.

ప్రాతస్తవము.

రా—ముఖారి. తా—ఆది.

దేవా లోకకష్టాంబుధికి-నానా భవ్యగుణ-ముల-ప్రోవా
బ్రోవ నీవకావ=నీ విమల రూప ధ్యానము-నీ నామ సం
కీర్తనము-నీ వరచరణసేవా-నీవే నాకు సేవేళను॥ దేవా॥

౧. నీ దయ మేరలేని దయ-యో నిరంజన-నీదు భాగ్య
ములు వింతలై-యెన్నేయున్నవి=మీాదనుంచి మంచు వలె
మీా యుపకృతులు-సకల జగము-మీాద గురిసి నిలిచియుం
డు-మెండుగనెల్ల కాలము॥ దేవా॥

౨ తెరవలెను రాత్రిజేసి ని-ద్రించుమనన్నచ్చెరువుగ గాపా
డుచుందువు-నీ సెలవుచేత=ఖర కిరణుండుదయము నొందు-

గరము మూర్ఖమవు నా బుద్ధి - తిరమైనట్టి తెలివి బొంది-దీపింపగ జేయుచుండు॥ దేవా॥

3. నా సత్త్వ నీదు యాజ్ఞకా-ధీ - నముగను - జేసియుందు నాదు బ్రతుకు - నిచ్చెద నీకు-నీ = సతతోపకారములకు - నే సమర్పణము జేతు-వాసికెక్కినట్టి నీదు - భాసుర సన్నుతులను॥ దేవా॥

O Lord how many are my foes.

౨౮ కీర్తన.

ప్రాతస్తవము.

రా—బిళహరి. తా—ఆట.

సకల జగజ్జాలకర్త భక్త-సంఘహృదయ తాప హర్తా= అకలంక గుణమణి - నికరపేటీ కృత-ప్రకటలోకచయ-పర మదయాలయ॥ సకల॥

౧. నాదు నెమ్మది కలిగించుచు బ్రతి-వాదులీమెయినెంతో పొడుకొన్నారు = బాధలేదైనను సాధులబ్రోవన - నాదియై నట్టి నీవాధారమై యుండ॥ సకల॥

౨. దిన కృత్యముల కష్టమంత చీక-టినినే తమకు భక్తి-మనవి జేయ=వినుచు నా కష్టము-వెసనష్టముగజేయ - ఘనముగ నాయందు-కరుణ జేసితివి॥ సకల॥

3. తమప్రాపు నన్ను గాపాడగనెను - త్తమ నిద్రబొందితి తనివిదీర = కొమరొప్ప మేల్కొన్న గూలిన మృత్యుభ-యము బొంద నా డెంద-మందున్నెల్లప్పుడు॥ సకల॥

౪. రాతిరి సుఖనిద్రజెందజేసి రక్షింపనను నీకె జెల్లు = బ్రాతస్తుతుల్ జేయ-బగలుజూచు తెల్వి - ఖ్యాతముగ నాకు-కలుగ జేసితివి॥ సకల॥

Morning Hymn.

౨౫ కీర్తన.

ప్రాతస్తవము.

రా—కాంభోజి. తా—జం ు.

తెల్లవారినవేళ-తెలివొంది మనక్రీస్తు-దివ్యనామము బాడరె-ఓ ప్రియులార - దివసరక్షణ. వేడరే=తల్లిరొమ్మున దాచు-పిల్లరీతినిమనకు - జల్లదనముగ రాతి-రెల్లగాచిన విభుని॥ తెల్లవారి॥

౧. నిద్రబోయినవేళ - నిఖిలాపదలబాపి - నిశలన్నిగడుపు విభునిన్=భద్రముగ వినుతించి భయభక్తితో మనము - ముద్రితాక్షుల కేలు - మోడ్చి మ్రొక్కుచును॥ తెల్లవారి॥

౨. భానుడుదయంబయ్యె-పద్మములు వికసిల్లె-గానములుజేసె పక్షుల్=మానసాబ్జములలర - మనము కల్వరి మెట్ట-పైనెక్కుయినుడనెడి-ప్రభుజూచివేడన్॥ తెల్లవారి॥

౩. దిట్టముగ మాన సేం-ద్రియకాయశోధనలు - నెట్టుకొనియుండుదినమున్=దట్టముగ మననాల్గు-తట్ల యేసుని కరుణజుట్టుకొని రక్షించు-శుభమడుగుకొనుచున్॥ తెల్లవారి॥

౪. పాపభారము మనము ప్రభువుపై నిడి గురుని-పాద ముల చెంత నొరగి=కాపుకర్త విశాల-కరము మాటునడాగి యాపదలు దొలగించు-మని వేడుకొనుచున్॥ తెల్లవారి॥

Morning Hymn.

౨౬ కీర్తన.

ప్రాతస్తవము.

రా—బంగాళాఝరి. తా—అది.

వేడెద నాదగు వినుతిని గైకొన-వే జగదీశప్రభో=నేడు ప్రతిక్షణమెడబాయక నా-తోడనుండవె ప్రభో॥ వేడెద॥

౧. ప్రాతస్తవము భవత్సన్నిధి స-ర్వంబుననగునాథా= చేతస్సున ధర్మాత్మను సంస్థితి-జేయవె సత్కృపను॥ వేడెద॥

౨. నే పాతకినజ్ఞానుడ ప్రభువా-నీవు కరుణజేయు = పాపా చరణమునందున చిత్తము-బాపుము నాకెపుడు॥ వేడెద॥

3. పాపము గని భీతుడనై శంకా - పరతసతమునుండగ =నా పైనుంచుము నీదగు సత్కా-రుణాదృష్టిని ప్రేమగ॥ వేడె॥

౪. నాదగు పాపభరంబంతయు నీ మీద సమర్పింతుగ= నీదు మహా కృపనుంచి యొసంగుము-సదమలగతి నాకుగ॥ వేడెద॥

౫. అవిరత మతినిటులతులిత గతి మిము - స్తుతినతులొనరింతుగ=భవదంఘ్రులపై - నాదగు భక్తిని-బ్రబలింపవె యేసు॥ వేడెద॥

Glory to thee my God this night.

౨౭ కీర్తన.

సాయంతనస్తవము.

రా—సారంగ. తా—అది.

దేవా-నీకిపుడు - స్తోత్రము-సుస్థిర భక్తిని-దేవా - నీకిపుడు స్తోత్రము-భావింపనశక్యములౌ = పగటిభాగ్యముల కొరకు॥ దేవా॥

౧. రాజా - ధిరాజా నీదైన-సర్వశక్తివి - భ్రాజిత పక్షచ్ఛా యను=శ్రీజెస్సోందగా నను-జేరనిమ్ము జేరనిమ్ము॥ దేవా॥

౨. ఆ నీ-యెడలోకము నేడ౯-నాయంతట నే నిదు రా నక మున్ను భద్రము - నూనేటట్టు నీ దినమున=నేను జేసిన దురన్యాయముల్॥ దేవా॥

౩. కూరిమి గల పుత్రుని - కొరకు క్షమించుము - ధీరత స మాధికి-తోరమా పొన్నుకంటె ను=దార భీతి లేక బ్రతుకు టకు౯॥ దేవా॥

౪. ఏను-మహా భయంకర-మైన దినమున - నూన ప్రభా పుం జము-తోను లేచుటకై మృతిబొం=దుటకున్నాను నేపిలిం చుము॥ దేవా॥

౫. చెలువు - గ నీలో నా యాత్మ-నివ - సించి సుఖ ని-శ్చల నిద్ర నా నేత్రముల - నలముకొనివ్వము నే=నది మేలుకని నప్పుడు॥ దేవా॥

౬. దేవు-నీ సేవ జేయ న-ధికబలము - తిరపరచేదినాకు-నీవు కానిమ్ము నే ని=ద్రావిరహితుడనైనట్టయితే॥ దేవా॥

౭. నా యాత్మ మోక్ష చింతల - నెంతయు నించి - నాకు-దు స్వప్నములు నిద్ర-మాయించి తమోబల సం=పద హానిపరు పనివ్వకు॥ దేవా॥

౮. యెవ్వ-నివల్ల సిరులెల్ల-బ్రవహించునోద - దీశుని సన్ను తించుడి-యివ్వేళ నిఖిల జీవు=లెల్లనతనినెన్నుడి॥ దేవా॥

౯. పరలో - కసైన్యములార - పైనతని కై-వారముజేయుచుం డుడీ - కరమొప్ప జనక పుత్ర=పరిశుద్ధాత్మల గొనియాడుడి॥ దేవా॥

Dread Sovereign let my evening song.

౨౮ కీర్తన.

సాయంతనస్తవము.

రా—గౌళీపంతు. తా—ఆది.

లేవనిమ్ము సాయంకీర్తన మమ-లిన ధూపము వలె భయ దేశా - యీ వేళను నా జిహ్వార్పణముల = నీ మినుముట్ట సహాయత జేయుము॥ లేవ॥

౧. పగటిగండముల యందు నీ కరము - పట్టుగాను గాపై యున్నది మరి - యగణితమౌ నా లేముల బోజే - యగ నీ కృప సిద్ధంబై నిలిచె - నె - గువనుంచి యెడబాయని యుప కృతు - లెంతయు నన్నావరించి యున్నవి - తగనైతే నావల్ల సామి యెం=తకొద్ది ప్రతికారములం బొందెను॥ లేవ॥

౨. నాదునరయమైనట్టి యాత్మ గ్రన్నన రక్షించుటకై మృతిజెందిన-యా దివ్యగుణుని కేమియు నే ప్రతి - గాదన రగజేసితి నహహానా - పాదుకొనిన పాపంబులు - ఋణముల- వలెనె జరిగియంత విస్తరించిన - హెహూదైవమ నా పాపహృ దయమున=నీదుప్రియంబౌ సిలువజేరెదను॥ లేవ॥

3. నీ వల్లను నా యాత్మ గుణముగల - దై వెలయగ - నీద యకపేక్షంతును - సావధానత క్షమాపణ రక్తము- జల్లుట వెం డియు బొంది యుండి నా-దేవుని కౌంగిటియందు బోలెనా దీనరక్షకుని యురమందున వలె - నే విశ్రామము బొంది యుండుటకు=నీవేళను శయనించబోయెదను॥ లేవ॥

Evening sacrifice.

౨౯ కీర్తన.

సాయంతనస్తవము.

రా—బంగాళాఘురి. తా—ఆట.

వినవే నా వినుతి నివేదన దయ-వెలయుగ నోప్రభువా=
నిను శరణొందితి నను కుశలంబున-నునపవే యో ప్రభువా॥
వినవే॥

౧. నిర్మలగతి సంధ్యాకాలంబున-నీ స్తవమగు ప్రభువా=ధర్మ
దీప్తి నాకొసగిజేయు దీప్తవంతునిగ నన్ను॥ వినవే॥

౨. నీ మహదాశ్రయ మొసగి దుర్గతిని - నేబడకుండగ
నూ=నా మది తన్వాది సమస్తముతో-నను గావవె ప్రభువా॥
వినవే॥

3. ఎన్ని దినంబులు జగతినున్నమీ - కన్న వేరెగలరా=
పన్నగమది నీ పదమేళనమై-యున్నది రేబగలా॥ వినవే॥

౪. పాపభవంబీజన్మము సుకృతా - పాదకర్మమెరుగా=నీ పా
దసరోజము-నాకొసగుము-నాపై కృపజెలగా॥ వినవే॥

౫. నీ కొరకై నామనము దృఢంబౌ గాక యేసు ప్రభు
వా = నాకు పిశాచముచే భ్రమజన్మము - గాకుండగ నేలు॥
వినవే॥

Ask and it shall be given you.

30 కీర్తన.

అడుగండి మీకు యివ్వబడును.

రా—పంతువరాళి. తా—ఆది.

దాసులప్రార్థన దప్పక యొసగెడు-యేసునాయకుడే మావేల్పు=దోసకారిబలు - దుర్జనుడైనను-దోసిలొగ్గ బరవాసి జేసెనట॥ దాసుల॥

౧. జనరహిత స్థలమున జనివేడెడి - మనుజుల ప్రార్థన వినుచుండుర్=తన పాదమున - మ్రిన సాధూత్తమ - జనదర్శనమున=సంతసమిడునట॥ దాసుల॥

౨. మది విశ్వాసము గూడిన ప్రార్థన - సదయతవినుటకు జెవులొగ్గుర్=హృదయము గనుగొని-యుచిత సమయమున-గుదురుగ భక్తుల-కోర్కెలిచ్చునట॥ దాసుల॥

3. ముదమున నిద్దరు ముగ్గురు నెుకచో - బదిలముగాదను బ్రార్థించర్=వదలకదానట - వచ్చి యుందునని - మృదువుగ బలికిన-కృతరక్షణుడట॥ దాసుల॥

Lord's Prayer.

3౧ కీర్తన.

క్రీస్తు నేర్పిన ప్రార్థన.

రా—ఆనందభైరవి. తా—ఆది.

ఓ మా తండ్రి నీదు నామము-నిత్యమెన్న-ుండు గాక సకలలోకము = క్షేమముగను విమలముగను - జెన్ను మీరగ పరలోక - ధాముడవై వెలయు నట్టి - ధన్యసౌజన్యమాన్య యో మా తండ్రి॥

౧. నీ రాజ్యంబురానున్ను - నీదు చిత్తము-నీటుగ పరలోక మందు = నేరీతిగను సేయబడునో - యీ భూలోకమందున నట్టి దారి బొంద జేయ వలెను - ధర్మమూర్తీ సత్యవర్తీ॥ యో మా తండ్రి॥

౨. నేటి యాహారంబు మాకు - గరుణజేసి నేటికిచ్చి సూ టిపరుచుమి = మేటి మా విరోధి జనుల - మే మెటుల క్షమిం తుమటుల - మాటికిని క్షమించ మీరె - మాకు వేరె లేదు సుమ్ము॥ యో మా తండ్రి॥

౩. మమ్ము శోధనలోకి రానీవక-కీడునుండి - మరల జేయుమి యేమనగ = నిమ్మగు బల మహిమ రాజ్యమ్ములుం సార్వకా- లమ్ము నీవె నాదు ప్రార్థన - నమ్ము జేకొమ్ము ఆమెన్॥ యో మా తండ్రి॥

Come Holy Spirit heavenly Dove.

౩౨ కీర్తన.

పరిశుద్ధాత్మను కోరడము.

రా—సురటు. తా—త్రిపుట.

ఓ పరిశుద్ధాత్మ - మోక్ష యుక్తమా పావురమా - దాపుగ వెలుగు నోదాపున్ను వెలయగ - దీపింపుచును నీవు - దృఢ ముగ వేంచేయు = ప్రాపువై సన్మార్గసూచన - పరుడవై మా కెల్లకాలము - కాపుజేయు ప్రతి దలపులం-బ్రతికార్యముల యందున్ను మమ్మున॥ నో పరిశుద్ధాత్మ॥

౧. మోసపుచ్చేటి-శోధనమను-భాసిల్లువలకు- దూరముగాను రాసులైనట్టి-సకలమైన-దోసంబులకును -నెడగలుగగ-దీసుకు

వెళ్లు=వాసికెక్కి-బ్రతికే సదుపాయముగల్గ-జేసి దాని తెల్వి
కోసమై నిబంధనముల్ = భాసురముగ జూపునీతికి - పట్టు
కొమ్మై పూర్ణసత్య ని-వాసమా మీయొక్క-శోభన-వాక్యము
నకును దారిదీయు॥ మో పరిశుద్ధాత్మ॥

౨. పరిపూర్ణ-సత్య-మనే వెల్గగ - పరచి మాకిపుడు-నీదైన
పెం-దెరవును దెరసి-కోరిబుద్ధి-మరగగజేయు-దేవునిజేరి తిరి
గిపోకుండ=పరునిభక్తి నాటి-ప్రతి హృదయములందు-నెరపి
దేవునియొద్ద - నివసించేటందుకు = మరియుమేమిక నడువవల
సిన-మహిత నీతియనేసుమార్గం - తరమునకు కరుణించి
మమ్మున-త్వరగ తోడుకొనుచు వెడలు॥ మో పరిశుద్ధాత్మ॥

3. మా నిత్యమైనబ్రతుకుతోవగా నున్నక్రీస్తు - వద్దికిమ
మ్ము-గైకొనివెళ్లి- యాప్రభుబీళ్ల- లోనుంచి చెదరి-పోనివ్వకు-
మానిత్యనందు=నానందపూర్ణులమానట్టు మా యంత్యా-
నూన విశ్రామమ - నేనిత్యజేచుకో = స్థానమైశుభములకు
నానం - దప్రపూర్తికి వాసమైతగు - జ్ఞానిమానితమైన మో
క్షమ-హీనదయ చేనందజేయు॥ మో పరిశుద్ధాత్మ॥

Christ parting from his disciples.

33 కీర్తన.

క్రీస్తునియొక్క అనుజ్ఞ.

రా—ముఖారి. తా—ఆది.

ఇదిగో నాశిష్యులార-యెరుకలుంచండి-మోక్షసదనమున
కేనుబోదు-సంతోషించండి॥ యిదిగో॥

౧. యెరుసలేమందుండి మీ-రెదురుచూడండి-మీపై-పరిశు ద్ధాత్మయు దిగివచ్చి పనులు దెల్పును॥ ఇదిగో॥

౨. దిక్కులేనట్లు మిమ్ము=దిగనాడిపోను - మీతో-మక్కువై యుండ పరిశుద్ధా-త్మనుబంపించెదను॥ ఇదిగో॥

౩. నిర్వాణమున మీ కొరకై - నెళవులు గల్పింతు - నాతో సర్వ-కాలము నిత్య-సామ్రాజ్యము నేల॥ ఇదిగో॥

౪. ఒకరితో నొకరు ప్రియము - లొప్పి యుండండి-నా-దు- సకలాజ్ఞలందు నిదియె సారమనుకొండి॥ ఇదిగో॥

౫. యేదైన నా పేరటను - యెంచుకొ వేడినను-మీకు-మోద ముతోడ దాని-ముందెజేయుదును॥ ఇదిగో॥

౬. ఉల్లములందు కలత - లెల్ల విడువండి - నేను - మళ్లివచ్చేటి విధము-మరువకుండండి॥ ఇదిగో॥

౭. విశ్వాసముంచండి సర్వేశ్వరుని యందు - మీకు-శాశ్వత మైన మోక్షస్థలి సౌఖ్యములబ్బు॥ ఇదిగో॥

Give me Christ or else I die.

౩౪ కీర్తన.

విశ్వాసునకు క్రీస్తులేకుంటే చావు.

రా—భైరవి. తా—ఆది.

కారుణ్యాంచితభావా-దేవా-నీకర్ణ మొగ్గు-కారుణ్యాం చితభావ - దేవా=కూరిమి నామనవి విన - గోరు బల్మారలా లించి - చేరి క్రీస్తుని నాకు దయ - సేయకుంటే నేనశించెద॥ కారుణ్యా॥

౧. నేను సంపత్తి ఘనతయున్ను - తృణీకరించు - తాను కతాః లోకసౌఖ్యముల - వ్యర్థములివి పూని - ఎన్నటికి

తృప్తిపరచ-లేవా క్రీస్తునివి-జానుగ నాకివ్వకపోతే- నేనంత మొందిపోనా - నీ చిత్తమువచ్చిన= దాని నాకివ్వకపోయిన-గాని నాయపరాధమునుంచి-గట్టిగ నుపశమనముజేయుము॥ కారుణ్యా॥

౨. నేను యాచకుడనై నీ పాదముల = మీదనుపడి యు-న్నాను క్రీస్తుని నాకివ్వకుంటే - నేనంతమొందు - తాను నేనపవిత్రుడ నీతి - రహితుడ పుణ్య - హీనుడనయ్యుండి-నీ దయను-విశ్వాసించియు-న్నాను క్రీస్తుని నాకివ్వ=నట్టయితే మృతిబొందు-తాను చెడిన నరులను-తప్పక రక్షించుచుండు॥ కారుణ్యా॥

3 పరిమితిలేని నీదుకృప - విశ్వసింపగ బరగియున్నాను నామనసుకు-వచ్చిన మనవి - కరుణజేయుము-క్రీస్తుని నాకు-గృపజేయకుంటే-మరణమొందెద దండ్రినీవు=గినిసితె నికొ మరుని శరణమ్ముగ గొనని-మ్మా యేసుకొంగిట - జెచ్చెర వత్తు న్ననుచులేద-మరి నే నాశమొందెద ॥కారుణ్యా॥

God's favour every thing to us.

3౫ కీర్తన.

దేవుని కటాక్షమే మనకు జయము.

రా—శంకరాభరణము. తా—ఆది.

కటాక్ష మిసుమంతయున కొసగిన-గాంతు సర్వశుభము లుదేవా = పటాపంచలయి పాపములెల్లను - నటోవిటనిదిశ లరయుచు బరచును॥ కటాక్ష॥

౧. భయంకరపు రంకెవేయు సింహము - పగిది దిరుగు సైతానునికిన్ = జయింతునని నిశ్చయింతు నీదగు - దయన్ భయము వదిలి యెదనుదుటుకొని॥ కటాక్ష॥

౨. సురూప వస్తుతతి జూపి మదికిని-దురాశ బొడమించు లోకమున్ = దిరస్కరించి యయ్యెరింబడక వే-గిరాన నీ జయబిరుదు గట్టెదను॥ కటాక్ష॥

౩. శరీర జనితేంద్రియ స్వభావముల్ - పరిక్షలంతటికి మూలమా=విరోధులివె నాదరిన్ మరుండగ - బిరాల జనసంగరంబు జేతును॥ కటాక్ష॥

౪. అనారతమునీ పదచాయనునా - మనంబుశాంతము గొనంజనున్=అనూనమగు నెమ్మనంబు గలిగిన - ధనాధిపుల కందనిసుఖమొందెద॥ కటాక్ష॥

Guide me O thou Great Jehovah.

౩౬ కీర్తన.

ఈ లోకానికి దేశాంతరగతుడైయున్న క్రైస్తవుని ప్రార్థన.

రా—పంతువరాళి. తా—ఆది.

ఘన యెహోవా నను దేశాంతరగతుదోడ్చుకొవెడలు= పనికిమాలి యున్నట్టి - యీబంధురంబౌ భూమిలోబడి॥ ఘనయే॥

౧. నీవు బలవంతుడవు - నేనశక్తుణ్ని = చేవగలుగు నీ హస్తము-చేతనన్ను చేపట్టుము॥ ఘనయే॥

౨. మోక్షాహారమనాకున్న య-పేక్షతృప్తిజెయ్యి=అక్షయ స్వాస్థ్య జలప్రవాహాస్ఫటికోపమధార దెరచు॥ ఘనయే॥

౩. జ్వలియించు మేఘ స్తంభమును - కలితయాత్రకడకు
న్ను = వలనెప్ప నా ముందరను - వడివడిగ నడువనియ్యి॥
ఘనయే॥

౪. ఓ మహా బలవద్రక్షకోత్తమా నీవు - ను = ద్దామమైనట్టి
శక్తియు-దగుప్రాపున్ను నాకుకమ్ము॥ ఘనయే॥

౫. వెస నేయోర్దాన్నది దిగు-వేళనునాదు - వ్యసనకరము
లైన భ-యములెల్ల నణచుము॥ ఘనయే॥

౬. నను మృతిమృతి నరక - నాశమ గేనాన దరిని-గ్ర=
క్కునదించు సంస్తుతి గానము నర్పింతు నెపుడు నీకు॥
ఘనయే

Contrition for Sin.

౩౨ కీర్తన.

పాపమును గురించి విలపించుట.

రా—యెరుకులకాంభోజి. తా—ఆది.

త్రాహిమాం క్రీస్తునాథ - దయజూడరావే=నేను దేహి
యనుచు నీ పాదములే-దిక్కుగ జేరితినిపుడు॥ త్రాహిమాం॥

౧. గవ్వ చెయ్యరాని చెడ్డ కర్మేంద్రియాధీనుడనై రవ్వ
పాలై నేనెంతో - నెవ్వబొందితి = తవ్వుచున్న కొలది పెరు
గు - తరగదునా పాపరాశి-యివ్విధమున చెడిపోతి నేనేమి
సేతు నోహోహోహో॥ త్రాహిమాం॥

౨. నెయ్యము భయభక్తులులేని నిర్లజ్జాచిత్తముబూని -
చెయ్యరాని దుష్కర్మములు - చేసినాడను=దయ్యాల రాజు
చేతిలో చెయ్యివేసి వాని పనులు - చెయ్యసాగి నేనిభ్భంగి-
చెడిపోయితి నయ్యయ్యయ్యో॥ త్రాహిమాం॥

౩. నిన్నుజేరి సాటిలేని - నిత్యానందమందబోవు-చున్నప్పుడు నిందలు నాకెన్నిజేరినా = విన్నదనము లేకుండ నీవే నామదికి ధైర్యమిచ్చి-అన్నిటా రక్షించితివి నా-యన్న నీకు స్తోత్రమహహా॥ త్రాహిమాం॥

౪. నిబ్బరమొక్కించుకైన నిజము రవ్వంతైనలేక - దబ్బరలాడుటకు ముత్తాతనైతిని = అబ్బురమైన ఘోరపాపాంధకారకూపమందు - దబ్బున పడిపోతినయ్యో - దారిచెడి నేనబ్బబ్బబ్బా॥ త్రాహిమాం॥

Jesus lover of my soul.

౩౯ కీర్తన.

క్రీస్తేమనకాశ్రయము.

రా—బిళహరి. తా—అట.

నా రక్షకుడా దాచు - నన్నీజీవిత జంఝూ - ఘోరానిలమణగుదాక-దాచు-దాచు-దాచు = స్ఫార రంగత్తరంగ-సంగమభంగ-స్వనమున పొర్లువేళన్ - గాలివానయు-పారమెక్కడనైన-గనరాకుండగ - భయజనకమై తోచు - నా సమయంబున=సారెసారెకు నా మనస్సుకు-సంమతుడవగునట్టియేసు-జేరనీ-నీదు కౌంగిటనను-సారకరుణాకటాక్షంబున॥ నారక్ష॥

౧. మరివేరె నాకాశ్రయము లేదు నాదాత్మ-యొరపుగనిన్నానియున్నది విడువకు-కరమొప్ప నన్నొంటిగా వీడకుమింక-యురుతరముగ ప్రాపునొనరించి రక్షించు - తిరమా నా నమ్మకమెంతె నీపైనున్నది - పరమసహాయ సంపద నిన్నుం

చేగల్గు-నెరిగల్గు నీయొక్క టెక్క నీడచేత - పరిగతాశ్రయ
మా నా శిరమునగప్పుము = పరవస్తుయా క్రీస్తు బంధురగు
ణగణా-భరణ లోకోద్ధరణ=అరయగ నాకు నీవే-కావలసిన-
దంతనై యున్నావు-నీయందున-మరియంతకంటే-ముమ్మరము
గన్పడుచుండే- సరగ పడిపోయినది - లేవనెత్తు = జెచ్చెరగ
మూర్ఛిల్లిపడియున్నది-సేదదేర్చుగామ రోగులకు నిర్భరా
రోగ్య మొసంగుమందుల-కరుణచే తోడ్కొని వెడలుము॥
నారక్షు॥

౨. సురుచిరనీతి పరిశుద్ధత్వములు నీదు - గురుతరనాహముల్తై
కొమరొప్పచున్నవి - ధరలో కేవలాపవిత్రతకు పాత్రుడ
నైచ్య-పరుడ మహా పాప-భరుడనై యున్నాను-పరిపూర్ణ
దయా సత్యభావుడవై యున్నావు - మరి నీవైతే నా య-
మందపాపములన్ని తరగగ క్షమియించు తరళ కృపయు
గలదా - విరజల్లుమారోగ్య విమలోదకంబుల - తెరవుగానని
చీకు తెరగొప్పనా యంతః-కరణము నీవిత్తరిగ=వరకరుణా
రస - దుర్భరముగ - వన్నెకెక్కుచునుండగా - పావనముగ-
బరికించు నీవు జీవజలాధారంబై - స్ఫురియించుచున్నావు-
నిన్నేను ధన=విరహితంబుగబొందనీ యవివేకమగు నా హృ
దయమున బెం - పరగ సంభవమంది యూరు మహాసుఖా
స్పద శాశ్వతమునకు॥ నారక్షు॥

Arm of the Lord! awake, awake!

౩౯ కీర్తన.

దేవుని పరాక్రమమే క్రీస్తుమత విజయమునకు
ఆధారము.

రా—కేదారగౌళ. తా—త్రిపుట.

భువన నాయక బాహుదండము-పొందుగలేలే=భవద్బల
మును బూని యీ మా-నవులలో చురుకు బుట్టించు॥ భువన
నాయక॥

౧. కరుణతో విజయంబు నీచే-ఘనముగా జేయబడి యుం
డుట-కరము విస్మయముతో నీ లోకంబు జూడగ నీ=మరు
వైన నీ గద్దెనుంచి మొరకలతో యెహోవాను నేనొ-క్క
రుడ మీకందరికి దే-వరను సుండీ యనుచు బలుకుము॥
భువన నాయక॥

౨. మీ వాక్య తద్విగ్రహములకు-బెం-బేరు బుట్టించి
తద్వీతావళికి ధరకు ద్రోచుక మ-ర్త్యాఘమునకు వృథ=
గావించ నర రక్తపు బలి మరి-కానివక యేసు పక్క ప్రవిం-
చే వితతమౌ దివ్యరక్తము-జింద నీ ప్రతియాత్మ మీదను॥
భువన నాయక॥

3. నీదు బలమును జూచు మహమ్మదు-ని మోసంబుల క్షీ
ణింప జేయు-పాదుకొను భూత భక్తియనే పటువైన గొలు
సుక=ఛేదించుమీ గర్వపరిహా-సి ప్రచండాహంకృతిని నీ-
వూది బంధనజేయుమీ సి-య్యోనుక గరుణించుతరిరానీ॥
భువన నాయక॥

౪. తిరిగిన్ని ఇస్రేలు గోత్రో-త్కరంబులనింటికిఁ జేరిచి పర జనంబుల యూదులనున్ను పరుడైన యేసు=నిరుపద్రవావర ణంబులో-నికిం జేరచబడి యుండడము - కరము మాచూపు లాశ్చర్య - కరముగాగను గొనగజేయుము॥ భువన నాయక॥

౫. ఘనతర పరాక్రమక్రమలో - కసంరక్షాక్షీణ దీక్షా-కస న్నానానామక దేశ కదంబంబున నీ = వినుతదయ ప్రకటన ముగా నీ - విరోధి బలములన్నిన్ని నీ మునుమునఁ యేసు నిఖిల ప్రభువునింగా నభిషేకించని॥ భువన నాయక॥

Descent of the Holy Ghost.

౪౦ కీర్తన.

పరిశుద్ధాత్మయొక్క కుమ్మరింపు.

రా—ఆనందభైరవి. తా—ఆది.

వినరే యపోస్తుల కార్యముల్ - క్రైస్తవులను వారికవి యెంతో ధైర్యముల్ =మనసులొక్కటిజేసు - కొని యట్లు-ప్రార్థించ - ఘనముగా విమలాత్మ - చనుదెంచె వారిపై॥ వినరే॥

౧. పరమండలమునుంచి వచ్చెను - పెద్ద-చోరుగాలి వలెశబ్ద మిచ్చెను=తిరముగ వారలందరు గూడియున్న - మందిరమెల్ల నిండె బంధురమై తన్నాదము॥ వినరే॥

౨. అనలార్చులకు దీప్తిమించుచు - బీట - లగు జిహ్వల్వలె గనుపించుచు = ఘనముగ నొక్కొక్క జనునిపైనవి నిల్వ-గను పరిశుద్ధాత్మ చే-తను నింపబడిరంతా॥ వినరే॥

౩. వారన్య భాషల తోడను యాత్మ ప్రేరేపణము సేయు జాడను = ధారాళముగ భాషాంతరములాడిరి విన్న-వారి కబ్బురమై విచారముల్పొడయంగ॥ వినరే॥

౪. ముందట వారిటుల గుంపుగ - మోదమందుచు దేవుని గొల్చి దా=మందరు సూడగ వింత వింత పనుల - నందందు జేసిరి దేవుని దయచేత॥ వినరే॥

౫. మనమున్నారీతిగ గుంపుగా - గూడి మనదేవు గొల్వగ భూమిలో=మనుజులకాశ్చర్యమగు కార్యముల - జేయ-నెన గూడు-మనసు కానందమును గల్గు॥ వినరే॥

Christ the believer's all.

౪౧ కీర్తన.

విశ్వాసునకు క్రీస్తు సకలమై యుండుట.

రా—జంఝోట్. తా—ఏక.

వినరమ్మ యేసునాథుడ నా మనవిని యిపుడు ఘనమైన నీదు నెనరుచే నను గావుమి యెపుడు॥ వినరమ్మ॥

౧. ఎక్కడిద్దరు ముగ్గురు నీయొక్క పేరట = జేరుటెక్క డో నేనక్కడ నరిగుందునంటివి॥ వినరమ్మ॥

౨. మరి యెవరు దిక్కు ధరణిలోన వేరులేరుగ=దుర్నరుల కెల్ల తెరవు దెల్పినావు నీవెగ॥ వినరమ్మ॥

౩. మరణమైతివహహా నా కొరకు శిల్వపై = నీ కరుణగల్గె నెంత యీ దురాత్ముని నాపై॥ వినరమ్మ॥

౪. సకలంబు నీవటంచు మదిని సంతసించెద = వేరొకటి లేదు యీ ప్రపంచకంబు మీద॥ వినరమ్మ॥

౫. కోరితి నినుదారిగ నను దూరపర్చకు = నీ కూరిమి నా కొసగి నడువుమారణావధికి॥ వినరమ్మ॥

౬. వినయంబు సద్గుణంబు చిత్తమునను గూర్పవే = చెలువైన నీతి యనుభవంబు గలుగజేయవే॥ వినరమ్మ॥

౭. దేవదేవ రావెనిన్ను సేవజేతును=నన్ను పావనునిగసేయ
వే పాపినరుడను॥ వినరమ్మ॥

Fall of man.

౪౨ కీర్తన.

పాపోత్పత్తి.

రా—శంకరాభరణము. తా—త్రిపుట.

మన మొదటి తలిదండ్రుల్ - మాయాకులోనైరి యన్న
లారా-వారి కనుగొనలకు సిగ్గు-గదుర మోములు వంచిరన్న
లారా॥ మన మొదటి॥

౧. తమ నగ్నతలుచూడ - తామొప్పలేరైరి - యన్నలారా-
కొన్ని యమరిన మర్రాకు లంగంబు - లనుగట్టిరన్నలారా॥
మన మొదటి॥

౨. పరమాత్ముడిడునాజ్ఞ-పాలించలేరైరి యన్నలారా-పూర్వ-
పరిశుద్ధి యెడబాసి - పాపాత్ములైపోయి రన్నలారా॥ మన
మొదటి॥

౩. నరవంశజులకెల్ల-దొరలె తద్దురవస్థ యన్నలారా - క్రీస్తు
మరణంబు మన పాపహరణంబు గావించు నన్నలారా॥ మన
మొదటి॥

Overspreading of sin.

౪౩ కీర్తన.

పాపవృద్ధి.

రా—కల్యాణి. తా—అట.

అయ్యో మానవులారా - పాపము వృద్ధి యయ్యె బలిమి
మీరా = చెయ్యరానటువంటి - చెడుదుష్కర్మములెల్ల వ్ర
య్యంపు మదిలేక - బహుగాజేయుచున్నా=రెయ్యెడను కను

గొన్నమత్యు ర్ణాలు - దయ్యముల బూజించి యొకరొక - రొయ్యనను కయ్యములు - సేయుచు - నెయ్యములువిడి పగ వహించిరి॥ అయ్యో॥

౧. కపటము మదినుంచి-మాటలతోటి-కైవార మొనరించి= నిపుణత్వములుకొన్ని-నెరపి యన్యులసొమ్ము లపహరించెడు వారలధికమై యున్నారు=కృపణులై యొక గవ్వకోసము- యెపుడు నన్నృతములాడువారలు - నెపములిడి శపియించు వారలు-నిపుడు ధర నెల్లెడల నిండిరి॥ అయ్యో॥

౨. పరదైవ నిష్ఠలందు-సత్యజ్ఞాన - పరిహాసోక్తులయందు=పర నారి-పరనింద-పరధనాసక్తులై - విరివిగ నెందరెందరు నిండి యున్నారు=కరుణమాలినవారు మరిభీ - కరనరాంతకులుగ్ర కోపులు-నిరతమత్సరు లాత్మనుతిరతు లరుదుగా పెరిగిరి ధరిత్రిని॥ అయ్యో॥

3. ఇందుకోసమె దేవుడు - తొల్లిటికాలమందె బంపెను కీడు=అందరిట్లతిపాపులైన యందెనమం(డు) - మందిదక్కను దకమయకాలమొనరించి= యందరిని బరిమాచి యంతకు- ముందు పొందుగబ్రోచునెనిమిది-మందిచేత మనుష్యవితతి- ధరందనర బుట్టించె పెక్కుగా॥ నయ్యో॥

౪. మరలీ పాపముజేసిరీ-మానవులెల్ల నరకమార్గము బట్టిరీ=పరమేశ్వరుడు కృపా పరిపూర్ణుడై సర్వ - నరులబ్రోచుటకొక్క తెరవు గల్పించెను = నరునిపోల్కెను యేసుక్రీస్తుని ధరణిపైబుట్టించెనాతని మరణపుణ్యము నమ్మిమన మందరము జీవన్ము క్తిబడయుద॥ మయ్యో॥

Universality of sin.

౪౪ కీర్తన.

పాపముయొక్క సర్వసాధారణత్వము.

రా—కేదారగౌళ. తా—త్రిపుట.

నిజముగా పుణ్యాత్ముడొకడీ-నేలపైలేడు=వృజినములచే జెడిన మదిని ప-విత్రపుణ్యంబెటుల బొడమును॥ నిజముగా॥

౧. దురితలతలకు మూలకందము-దుస్స్వభావము దానిగూడిన-నరులలో పరిశుద్ధవిధులెన్నటికి గనరావు = నెరవుగా సద్ధర్మములనే-తెరగునను గావింపనేరరు-ధరణిలోపల ముసిడిచెట్టున-చెరుకురసముండని విధంబున॥ నిజముగా॥

౨. మనసుక్రియలన్నిటికి మూలం-బనుచుశాస్త్రముబల్కు మరియూ-మనసు శుచిగాకున్నదగునే-తనకు ఫలశుద్ధి=అని శమాహృదయము దురిచ్ఛల-నలరి మిథ్యాసక్తినుండగ-ఘన తగల సత్కార్యముల నిల-మనుజుడెట్లొనరింప జాలును॥ నిజముగా॥

3. నిరతమును కామాగ్నిచేతను-గరగుచున్న మనంబులోపల-పరమ ధర్మములందు నెటువలె-పాదుకొని యుండుట=నిరపరాధి యొకండు లేడని నిక్కముగ గనవచ్చుచున్నది-పరమదేవుడు క్రీస్తువశమున-బంపు పుణ్యము బడయకుండిన॥ నిజముగా॥

All have sinned.

౭౫ కీర్తన.

పాపవృద్ధి.

రా—పున్నాగతోడి. తా—ఆది.

అయ్యో నరులారా-పాపమువచ్చె-నయ్యో జనులార = యీ యుర్విలోనాది-యయ్యమ్మలిద్దరు - బయ్యము చెడి యిట్టి-పా పావస్థనుబొంది॥ రయ్యో॥

౧. వారిసంతతివల్ల - గల్గెడివారుగారె భూనరులెల్ల = యీ రీతితొల్లి-దేవేశు వేదములోన - ప్రారంభమున మోసె వ్రాసి దెల్పెను నిజము॥ అయ్యో॥

౨. పెరిగె నిద్ధరయందు - పాపము సర్వ - నరుల డెందము లందు=దరిలేని సంసార-శరధిలో మునిగేటి-నరులాచారము-లెవ్వ రెరిగించనిలమీద॥ నయ్యో॥

౩. వినరే చక్కనివార్త - దేవుడొసంగె ఘనమైన సుచ రిత్ర- మన పాపములు పోగొట్టను క్రీస్తువచ్చెనా - తనినమ్మ దము ప్రేమను రండి వేసరండి॥ అయ్యో॥

Hark the herald angels sing.

౭౬ కీర్తన.

దూ త ల గా న ము.

రా—అఠాణా. తా—త్రిపుట.

ప్రకటించు దూతజనుల - గానము వినండి-పరమానంద మున లెండి=అకలంకనవజన్మ-మందిన-మహరాజా=నకు మహి మయు లోకదయా క్షే - మకముల్ దేవ - పాపులకిష్టమని॥ ప్రకటించు॥

క్రీస్త్వవతారము.

౧. ఆకాశాద్భుత సంగీత - మందు గూడండి-ఆబేథలేమపుర మందు=న-స్తోకప్రశస్తగుణని - స్తులుడౌ క్రీస్తు పుట్టెననే= శ్రీకర వృత్తాంతము దూతా - నీకినులతోడ పలకండీ॥ ప్రకటించు॥

౨. ఉన్నత మోక్షమందు-నుతియించబడి - యొప్పుచుండెడు వాడుఁ = యెన్నికదగు జగదీశుడుం కన్యాగర్భా=త్పన్ను డయైన క్రీస్తుకాలాం - తముదరి రాక కొనియాడండీ॥ ప్రక టించు॥

3. దేవత్వము మెయిముసుగుం - దాల్చుట గనండీ - దామను ష్యుని వలెనె=భావింప నవతీర్ణ-దేవుడైనఁ యిమ్మనుయే= లై వరలు యేసుని యానంద - మని ఘనముగ గొనియా డండీ॥ ప్రకటించు॥

౪. పరమాత్మోత్పన్న క్షేమ-యువరాజునకు - పరమానందమౌ గాక=వరనీతిరవికిం దన - కిరణములఁ స్వస్థపరిచే=నురుబల ముచే నుదయించి యం-దరికి జీవము వెల్గుతేనుండే॥ ప్రక టించు॥

౫. నరుడిక మృతిబొందక-పోవుటకును-ధరసుతులపైకెత్తుట కుఁ=తిరిగిన్నీ జన్మమందించుటకు నెంతదయ = వరలుతన మహిమలను విడిచియు-సురుచిర గుణముల - నిటజన్మించేను॥ ప్రకటించు॥

౬. జనుల కోరికయైనట్టి - వాడా రా నీ - వినయస్థితి మా యందు=నునిచి స్త్రీకి వాగ్దత్త - తను దనరు కులములోబు= ట్టినవాడా లేచి మాయం - దునున్న పన్నగముదల యణచు మీ॥ ప్రకటించు॥

౭. క్రొత్తగ జన్మించిన - రాజునకు ఘనత-కుతలంబున సమాధానముఁ=నుత్తమమైనదయ - యుందేవుడు పాపుల=మొత్తము నిష్టపరచబడిరని-యెత్తి పాడుదమందరము రండీ॥ ప్రకటించు॥

Mortals awake with angels join.

౪౭ కీర్తన.

మర్త్యుల గానము.

రా—రేగుప్తి తా—త్రిపుట.

లెండి మర్త్యులారా కూడు-కొండి దూతల రక్తిగ పాడండి - లెండి=దండిగా-నీ దయావిర్భావ - ధారావసరసము నా-దరించుటకై = నిండుగా జెన్నొందు బ్రీతిని - నిర్భరానందమున కృత్రిమ - మండితంబౌ-కృతజ్ఞతయుఁ-మాటిమాటికి జేర్చుకొండీ॥ లెండీ॥

౧. మనోహరి సంగీతము - మహిత పరలోక మందారంభమై = ఘనమధుర భక్త్యగ్ని ప్రకాశ - కలిత దూత బృందములంతట=మొనయుచుఁ బ్రసరించి వారిక-మూల్యమణిగణ ధాగధగ్యము దనరు వీణెలు నశ్రుతులుగా - త్వరగ జేసెను సరస రీతిని॥ లెండీ॥

౨. అది వేగముగ నఖండ విశాలమం - దంతటంబరుపు వెట్టుచుండి = కొదువలేని సాంద్రప్రతి ధ్వని - గుమ్మటంచు గలుగజేసె=నుదిత తద్గానంబు సంగతి - యునుంబరమానందముంగ్రొత్తదయి వెలయుచు మోక్షదుర్భర-తరములైయవి యొప్పుచున్నవి॥ లెండీ॥

౩. ఆకాశ - ద్వారంబులలో బడి ఆ పటుప్రవాహంబిటుగా = వికత్రోసుకొ వచ్చెను దూతలీ - వృత్తాంతంబు సకల

మానుష్యా=నీకమునకుం దెలుపుటకునై - నిశ్చలానక్త్యానంద
ర - నైక చిత్తములుల్లసిల్లగ-నెగిరి వచ్చిరి హుటాహుటిగా॥
లెండీ॥

౪. వినుడీ మహిమను-సారముగా-విస్తృతములౌ-దూతసై
న్యములు = నొనర హుంకరించుచుండ - నురుతర శ్రుతిలీన
గాన=ఘన సమూహములందు నెక్కడ - గనుగొనంగ క్షేమ
మే సౌ - మనస్యంబే కానిలినగ - మరియొకటి లేదరయనక్క
డ॥ లెండీ॥

౫. మన హృద్గానముల్ ప్రేరేపించబడి - మన యాత్మల్
తన్మాధుర్యంబు చేత=ననువుగా మీదికెత్తబడి మన - మందర
ము వారి చారు గానంబులో=మొనయుచుణ్ జక్కగా మే
ళము-బొందునట్టుగ దద్దయా వీ-క్షణంబొక్కటిద్దైన గాని-
గలుగునా యీ సమయమందున॥ లెండీ॥

౬. యేసు రాజు సుజన్మ మొందిరి - వాసిగా క్షేమ సమా
ధానము – లీ సమయమున సంపూర్ణంబాయె - నికపైనుండె
దేవునకు ఘనతయనా = యాసమున నగుగాక యని మన-
మందరము నెక్కు మొగిగూడుచు-నాసుగానాను గానముగ-
మహానందము రెట్టింతము॥ లెండీ॥

౭. మంగళమ్ము జీవ యువరాజ - మంగళమ్ము - సదా నీకు
భక్తా = భంగబంధ విమోచనుడా - పరమప్రియమా సోదరు
డా - సఖుడా - ని=భఙ్గమా జీవంబుగాల మపరిమితంబౌ
భూమియిన్నియు-భంగ మొందిన గాని నీ పావనంబౌనుతికి
లేదంతము॥ లెండీ॥

E'er the blue heavens were stretched abroad.

౪౮ కీర్తన.

అనాది వాక్యము శరీరధారి కావడము.

రా—జంఝూటి.　　　　తా—ఆది.

అనాదియైనటువంటి వా - క్యము గలదు - అనాదియై=
అనంత దయా ర - సాలోచన ప్రేరితమై॥ అనాదియై॥

౧. వినీలాకాశ - విపరముల్ పరచబడక = మునుపటినుంచి-
పొలుపొందుచున్నట్టి॥ అనాదియై॥

౨. ఆతండే యీ సృష్టి-యంతటికి తలయై యుండు=దూత
లాతని శలవు-చేతనే దిరుగుచున్నా॥ రనాదియై॥

౩. వాని స్వబలముచే స - మస్తమున్ను కలిగే = వాని ప్రా
పుననే యం-త నిలచి యున్నది॥ అనాదియై॥

౪. సైతాను యక్రమము - చేతను బడక ముందు = పాతకో
త్పత్తికి మున్ను-దూత సేనాగ్రేసరుడయ్యె॥ ననాదియై॥

౫. వాని వంశావళీ యె - వ్వరు జెప్పేరు = వానిదినంబులు
లెక్కిం - ప నెవ్వరికి శక్య॥ మనాదియై॥

౬. ఐన నీ చిహ్నాలు విడిచి - యల్పకీటక ప్రాయు = లౌ
నరులతో భాషించుటకై - యా వాక్యము దిగి॥ అనాదియై॥

౭. వారివంటి నీచపు శ-రీరము దాలిచి=వారక మృత్తికలో
నివాసంబు నొందినది॥ అనాదియై॥

౮. ప్రాకటముగ మర్త్యులు - పరాత్పరునకు=నేక పుత్రు
డౌవాని మొగ-మీక్షించిరి మోదమున॥ ననాదియై॥

౯. దైవత్వము వాని నే - త్రద్వార వెల్గుతరి స్వాభావిక
సత్యసం-పద యెంత నిండుగ నగుపడె॥ ననాదియై॥

౧౦. ఇక్కడి నూతనపు చోద్యము - లెల్ల నేచిఁ దూతలు
మన=దిక్కుగా నవతరించిన-దేవుని ప్రేమను మరి॥ అనాది॥

౧౧. ఇమ్మానుయేలుని మ-హిమ్మలుఁ బ్రకటింపనున్న=తమ్ములై
వెలయు తమ-యిమ్ములే విడువ నెప్పిరి॥ అనాది॥

Incarnation of Christ.

౪౯ కీర్తన.

దేవ కుమారుడు నరరూపు దాల్చుట.

రా—ఎరుకుల కాంభోజి. తా—ఆది.

వినరే యో నరులారా-వీనులకింపు మీర=మనల రక్షించ
క్రీస్తు-మనుజావతారుడయ్యె॥ వినరే = అనుదినమును దే-వుని
తనయుని పద - వనజంబులు మన - మున నిడుకొనుచును॥
వినరే॥

౧. నరరూపు బూని ఘోర - నరకుల రారమ్మని - దురితము
బాపు దొడ్డ దొర యా మరియా వరపుత్రుడు = కరమరు
దగు కల్వరి గిరి దరికరి-గి రయంబున ప్రభుకరుణను గనరే॥
వినరే॥

౨. ఆనందమైన మోక్ష-మందరికివ్వ దీక్ష - బూని తన మేని
సిలువ - మ్రాను కణచి మృతిబొందెను = దీన దయాపరుడైన
మ్మహాత్ముడ-నూన బలియె దానైన తెరంగిది॥ వినరే॥

౩. పొందు గోరిన వారి విందాపరమోపకారి - యెందరెం
దరి పరమా - నంద పదమొందగ జేసెను = అందమునఁ దన
బొంది సురక్తము-జిందెను భక్తుల డెందము గుందగ॥ వినరే॥

౪. ఇల మాయావాదుల మాని-యితడే సద్గురుడని-తలపోసి చూచి మతి ని-శ్చల భక్తిని గొలిచిన వారికి =యిల జను లకు కలుముల నలరెడు ధని - కులకందని సుఖములు మరి యొసగును॥ వినరే॥

౫. దురితములణప వచ్చి - మరణమై తిరిగి లేచి నిరతమోక్షా నంద సుం=దర మందిరమునకరుదుగజనె - బిరబిర మనమం దరమా కరుణా-శరనిధి చరణమె-శరణని బోదము॥ వినరే॥

The Great Salvation.

౫౦ కీర్తన.

ఘనరక్షణము.

రా—పంతువరాళి. తా—జంపె.

ఇదిగో శుభద రక్షణము-దేవుడు బంపె-నిదిగో శుభద రక్షణము-ఓ జనులార - యిదిగో శుభద రక్షణము=సదమలం బగు పూర్వ-సత్యవాక్యమునందు-మృదువుగా దీర్ఘదర్శుల చేత పలుకబడె॥ నిదిగో॥

౧. అల పిశాచము తోడను-దేవుడు తొల్లి బలుకు వాక్యము జాడను = పొలతి సంతతి నిన్నుతలగొట్టబుట్టునని - తెలియ జేసెను మోసె దీర్ఘదర్శన వాక్య॥ మిదిగో॥

౨. ఘన దివ్యబలి సేయను - పాపములెల్ల దునిమి పుణ్యము లియ్యను=యొనర నీయీ కాలమున క్రీస్తువచ్చునని - మును దానియేలు బ-ల్కెను దీర్ఘదర్శనము॥ ఇదిగో॥

3. యూద రాజ్యము లోపట - బేత్లెహేమనెడి - యూర క్రీస్తుని పుట్టుట=ఆదిలోనను మీఖ-యను దీర్ఘదర్శిచే- మోదమున దెలుపబడె-ముందు వేదమునందు॥ ఇదిగో॥

౪. మన దోషముల కోసమై - యేసుని కాయమది గాయ
ములప్రాప్యమై=మన రక్షకుని పాట్లు గనినట్టుల యిశయ్యా
మును దెల్పె దీర్ఘదర్శన వాక్యములు నిక్క॥ మిదిగో॥

The Announcement.

౫౧ కీర్తన.

మరియకు దూత దర్శనము.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

వచ్చి గాబ్రియేలు బల్కెను-మరియ మచ్చకంటి డెంద
ముల్కెను=మెచ్చైన శుభముగ- మితిలేని కృప దేవు - డిచ్చి
యింతులలో ని-న్నెచ్చుజేసెనంచు॥ వచ్చిగాబ్రి॥

౧. భయమాత్మలో వీడు కన్యకా నీవు - దయబొంది యు
న్నావు ధన్యగా = రయముగ నిదిగో గర్భము దాల్చెదవు
పుత్రో దయమా నేసుపేరతనికిడుమంచును॥ వచ్చిగాబ్రి॥

౨. అతడెన్నబడును మహాత్ముడై-సర్వోన్నతుడైన వాని కుమా
రుడై=హితమొప్ప దేవుడున్నతి జేసి దావీదు - వితతసింహా
సనమిచ్చు నాతనికంచు॥ వచ్చిగాబ్రి॥

3. ఘనమెక్కుడగు వాని రాజ్యము - అంతమొనగూడదది
నిత్యపూజ్యము=వనరంగ యాకోబు-వంశమెల్లపుడేలు-కొను
నాతడనుచు దెల్పెను దూత మరియతో॥ వచ్చిగాబ్రి॥

The Dawn of Salvation.

౫౨ కీర్తన.

ర క్ష ణో ద య ము.

రా—సురటు. తా—త్రిపుట.

ఉదయించినాడు- క్రీస్తుడు నేడు - ఉదయించినాడు-ఓ జనులార-ఉదయించినాడు - మన రక్షకుడు - ఉదయించినాడు=మదిరాక్షి మరియ సంభవుడై ఇ-మ్మానుయేల్ = సదయుడై జనియించి పృథివికి - నెదవ సమ్మదమల పిశాచికి-మదమణంగను సాధుజనముల - హృదయముల ముదమెదుగునట్లుగ॥ నుదయించి॥

౧. ఏ విభుని వలన-యీ జగమయ్యె-నా విభుడీ-యిలను= దైవత్వమగు మను-ష్యావతారము - దాల్చె=జీవులకు జీవనమునై-నిజ దేవుడును తానెక్కుడై చిర-జీవి యగు ప్రభు పాపి జీవుల-గావ తన చావునకు నొడబడి॥ యుదయించి॥

౨. యూదుల నడుమన్ - పెక్కుగు భేదాభేదముల్ బొడమన్=వాదించి ప్రభురాక - గాదంచు మదినెంచి = మీదు జూడనివారికాతడనాదరుండై-స్వీయ జనులకు - మోదమిగు రొత్తంగ మద్గునడౌ దయాళుడు ప్రాణమిడుటకు॥ నుదయించి॥

The Shepherd's Song.

౫౩ కీర్తన.

గొల్లలగానము.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

రారె గొల్లవారలారా - నేటి రాత్రిబేధలేమయూర=కోరిమోక్ష దూత-చేరి దెల్పెను క్రీస్తు-వారిజాడ కన్నులార జూతము వేగ॥ రారె॥

౧. పుట్టుచావులు లేనివాడట - పసుల తొట్టిలోపల బుట్టె నేడట=యెట్టివారలను చే-పట్టి పాపములూడ-గొట్టి మోక్ష పుత్రోవ-బెట్టువాడట వేగ॥ రారె॥

౨. బహు కాలమాయెను వింటిమి - నేడు మహికి వచ్చుట గనుగొంటిమి = విహితముతోడ సేవించి వత్తము మోక్ష - మహితుని గని దుఃఖ-రహితులమువుదము॥ రారె॥

The Wonderful.

౫౪ కీర్తన.

క్రీస్తుని మహత్వము.

రా—ముఖారి. తా—ఆది

వినరే నరులార-మనముల - వేడుకలను మీర = మన రక్షకుడగు మరియ తనయుని మహిమలు చెవులార॥ వినరే॥

౧. తనకన్నను ముందు - యోహానను వాడింపొందు=ఘన తరమగు దీర్ఘదర్శనము బ-ల్కెను భూజనులందు॥ వినరే॥

౨. ఆతడు యోర్దానన్-నదిలో - ఖ్యాతిగ ననుదినమున్= పాతకులకు బాప్తిస్మమిచ్చునెడ ప్రభువచ్చటి కరిగెన్॥ వినరే॥

3. న్యాయము నిలుపుటకై - ప్రభువు వి - ధేయత కనపర చి=శ్రేయఃపతి జేసెను యోహానుని చేతనుస్నానంబున్॥ వినరే॥

౪. పరమండలమపుడు - తెరవం-బడి పావురముగతిన్ =పరి శుద్ధాత్మ శుభప్రభలీనుచు- ప్రభువు మీద వ్రాలెన్॥ వినరే॥

౫. ఆకాశమునుంచి - గలిగెను ప్రాగటమగు రవము =నాకి తడు ప్రియంబౌ కుమారు డా-నందమొందితనుచు॥ వినరే॥

౬. అంతట మన కర్త - పరిశుద్ధాత్మ బలము కలిమిన్ = సంతోషిత మోక్ష కుశల వార్తను-చాటంగను దొణగెన్॥ వినరే॥

౭. ఆ నిత్యసువార్త - మనమెదలో నిడినమ్మినను= ఆనందమ యంబమృతము యేసుద - యానిధి మనకొసగున్ ॥వినరే॥

The Beatitudes.

౫౫ కీర్తన.

క్రీస్తువల్ల బోధితులు భాగ్యవంతులు.

రా—ఎదుకుల కాంభోజి. తా—ఆది.

ఎవరు భాగ్యవంతులౌదు-రవనిలోపల=మోక్ష=వివరమైన క్రీస్తుబోధ-చెవులొగ్గి వినువారికన్న॥ యెవరు॥

౧. కవులు లాభమరసి జేయు-కపట మంత్రముల్=విధులు- దవుల బోవ దరిమి యేసు - తత్వము గొనువారికన్న॥ యెవరు॥

౨. దీనమానసులకిట్టి యుప-దేశమిచ్చెను-దివ్య=మైన మోక్ష రాజ్యము వారిదౌనటంచు ప్రభువు దెల్పె॥ నెవరు॥

౩. వృజినములకై దుఃఖించెడి-సుజనులెవ్వరో-వారు=నిజముగ నోదార్పుఁ-బొంది - నిత్యసంతోషితులని దెల్పె॥ నెవరు॥

౪. శాంతి నీతి కరుణల యందాసక్తి గలవారు = భూ స్వ= తంత్రులై పరితృప్తినొంది దయబడసెదరని ప్రభువు దెల్పె॥ నెవరు॥

౫. పరిశుద్ధ హృదయులు పరా-త్పరుని జూతురు-సర్వ=నరుల సమాధానపరుచు నరులె పరమ జనకుని సుతులు॥ ఎవరు॥

౬. నీతి కొరకాపదనొందెడి నిశ్చలాత్ములు - వారు=ఖ్యాతిగ పరలోక రాజ్య - ఘన సౌఖ్యములెల్లను బడయుదురు॥ ఎవరు॥

Miracles of Christ.

౫౬ కీర్తన.

క్రీ స్తు ని య ద్భు త ము లు .

రా—నవరోజు. తా—త్రిపుట.

అందమైన క్రీస్తుకథమీ-రాలించరయ్య॥

౧. పొందుగ శిష్యులతోగూడి - పోవుచుండే మార్గమం దు-ముందుగ వీక్షించిరొక్క పుట్టంధకుని=అందు కొందరు శిష్య-లాత్మలో భావించి-రెందుకీతడు చీక-య్యెను దీని విధమేమో - డెందములను గల్గు - సందియములు వీడ - విధ

మనుచు లోక-వంద్యుని సంతతా - నందుని మరియనందనుని యడిగిరపుడు॥ అందమై॥

౨. చీకువాడై జన్మించుటకు - జేసెనా దుష్కృతము యితడు లేక వీని జననీజనకు - లేమిజేసిరో = యీ కారణము దెల్పు-మో కర్త యిప్డీవు - మాకంచు తనువేడ - లోకేశ్వరుండు ని - రాకారుడితని యం - దీకార్యములు జూప-ప్రాకటముగ జేసె-గాక వేరొకవిధము - లేకున్నదని దెల్పి-చీకు బ్రోవదలంచె॥ నందమై॥

3. బురద వానికన్ను-లందు-కరములతో జమిరి యొక చెరువులో ప్రక్షాళించుటకు సెలవిచ్చె ప్రభువు=బిరబిరనయ్యంధు-డరిగి యేసుని పల్కు - తిరముగ మదినమ్మి-సరసిలో మునిగి సుం - దరమైన నేత్రముల్ - ధరియించి యానంద - భరితుడై జనుదెంచు - తరి వాని పొరుగింటి - నరులబ్బురముగ-జూచిరి మామోహముగువాని॥ అందమై॥

౪. చూపులేని గుడ్డివాని చూడగలుగాజేయువాడే-పాపాంధకార మగ్నుల నా-ప్రభువే రక్షించు = పైపైని మనకన్ను-చూపు చూపదిగాదు - లోపలి కనుగుడ్డి - ద్దైె పోయియున్నది-యాపత్పరంపర-లో పొరలుచున్నాము - కాపాడుమని యేసు-శ్రీపాదములుబట్టి-చూపు లోపలిచూపు-చూచి యానందింత॥ మందమైన॥

Miracles of Christ.

౫౭ కీర్తన.

క్రీ స్తు ని య ద్భు త ము.

రా—శంకరాభరణము. తా—ఆది.

వినరె మనుజులార క్రీస్తు - డిలనుజేయు ఘనములైన
పనులలోన చిత్రమొక్క పనివచించెద॥ వినరె॥

౧. మన మానంబులలరుచుండ - దినదినంబు ప్రభునినిండు=
ఘన మహాద్భుతములు వినిన తనివిదీరదు॥ వినరె॥

౨. ఇలను బెతనియాపురంబు - గలదు మరియ మార్త=
లక్క=చెలియలందు వాసముండి రెలమితోడను॥ వినరె॥

౩. పరిమళంపు తైలమేసు - చరణములకు బూసిన యీ=
మరియ సోదరుండు రోగభరితుడయ్యెను॥ వినరె॥

౪. వ్యాధిచేత లాజరుండు - బాధనొందుచుండ క్రీస్తు=
నాథు బిలువనంపిరపుడు-నాతులిరువురు॥ వినరె॥

౫. తమ్ముడక్క చెలియలును ప్రి-యమ్ము తనకు గలిగియుం
డ=నమ్మహాత్ముడైన క్రీస్తు-దరిగెనచటికి॥ వినరె॥

౬. యేసు వచ్చుటెరిగి మార్త - యెదురుగాను బోయి
తనదు-దోసిలొగ్గి మ్రొక్కి ప్రభువు-తోడబల్కెను॥వినరె॥

౭. కర్తనీకు దేవుడిచ్చు - ఘనబలమెరుగుదును సత్య=
వర్తివిచట లేనికతన-వ్రాలె లాజరు॥ వినరె॥

౮. పిదప మరియ వచ్చి క్రీస్తు - పదయుగములకొరగి యే
డ్చి=మొదట మార్త బలికినట్లు-సుదతిబలికెను॥ వినరె॥

౯. అపుడు కర్త వారిపలుకు - లాలకించి మదిని మార్గి=
కృపను పాత్రురాలితోడ-నపుడు నడిచెను॥ వినరె॥

౧౦. నడిచి లాజరుని సమాధి-కడకుజేరి గుహనుమూయ=
బడిన రాయి తియ్యుడనుచు - ప్రభువు జెప్పెను॥ వినరె॥

౧౧. యేసుతోడ మార్థ బలికె - నీ సమాధినునిచి నాల్గు=
వాసరంబులయ్యె కంపు - వట్టియుండుగ॥ వినరె॥

౧౨. దాని నమ్మి చూడుమని మ - హానుభావు డాత్మబలము=
నూని తండ్రినపుడు స్తోత్ర మొనర జేసెను॥ వినరె॥

౧౩. లాజరాసమాధి వెడలి - రమ్ము లెమ్మటంచు లోక=పూజి
తుడు మహారవంబు బూని బల్కెను॥ వినరె॥

౧౪. మరణమైన వాడు ప్రాణ - భరితుడగుచు లేచివచ్చె=
తరుణులధిక హర్షలైరి-పెరజనంబుతో॥ వినరె॥

౧౫. కన వినంగరాని యిట్టి - ఘన మహాద్భుతంబుజూచి=
జనులు కొందరేసునాధు-ననుసరించిరి॥ వినరె॥

౧౬. గనుక మనము వానిజేరి-కొని సుఖంబు బడయవచ్చు=
మనసు నిలిపి యతని యందు-మనుట మేలగుగ॥ వినరె॥

The peace of Faith and true Repentance.

౫౮ కీర్తన.

విశ్వాసము యొక్క నెమ్మది.

రా—మారువ. తా—అట.

సందియము విడవె-నా మనసా యానందమున గూడవె=
సందియము లింకేల నినుసుఖ-మొందజేసెడు క్రీస్తు రక్తపు-
బిందువులు సువిశేషవాక్యము - లందు గని తెలివొందిబ్రతు
కుచు॥ సందియము॥

౧. చింతలికమానుము - లోకులుదెల్పు - భ్రాంతుల్ బడ బోకుము=యెంతవింత దురంతపాపము- లంతటను తనరక్తము నను గొ-రంత లేకను దుడుచునని సి-ద్ధాంతమగు ప్రభువా క్యముఁ విని॥ సందియము॥

౨. పాపములు విడుము - నీవిక పశ్చాత్తాపమున గూడు ము=యేపుమీరిన యోపుఁతో నెక - పాపికైన లయంబు గోరక దాపురందరు దిరిగివచ్చె - కోపుగోరెడు కతఁ దరి జని॥ సందియము॥

౩. నేరముల నెంచుకో - యేసుని కరుణా - సారముదలంచు కో=భారముల్ మోయుచు శ్రమఁ బడు-వారలందరు నమ్మి నా దరి-జేర విశ్రమమిత్తునను ప్రభు-సారవాక్యులు చక్కగా విని॥ సందియము॥

౪. నిమ్మళము నెందుము - రక్షకుని పలుకు-నమ్ముకొని యుం డుము=యిమ్మహిని పాపులకునై ప - క్షమ్ముజేసి పరాత్పరుని సము-ఖమ్మునందుచితమ్ముగాక - యమ్ము బలి యిడు నీ ప్రభు వుగని॥ సందియము॥

౫. ప్రేమదయశాంతముల్-కతఁకు భూషణములివనంతము= నీ మొరల్విని యేసునాథ - స్వామి తన రక్తమున పాపము- దోమి నిన్నకళంకి జేసును - ఖామఖాయిది నమ్ముకొనియిక॥ సందియము॥

Baptism.

౫౯ కీర్తన.

బాలుర బాప్తిస్మము.

రా—ఆనందభైరవి. తా—ఆది.

కనుడీ బాలులయెడ-ల నెంతప్రేమను-గనుపచెూను క్రీస్తు=తన శిష్యులు వద్దన గ-ద్దరించు తలిదంద్రుల మీా-తనయుల మా యొద్దికి దీసుకొ ర-మ్మనుమనె-ఘనదయ మన మున బెనగొన॥ కనుడీ॥

౧. మన పెద్దలకు పూర్వమిడిన వాగ్దత్తంబు-ల నప్పటప్పటి కిన్మనకొరకు = తనునిచ్చెను మన పిల్లలనున్నా - యనసందిటి లోకి జేచుకొని వారిని మోక్ష స్వతంత్రు - లని పిలిచు వాడై యున్నాడు॥ కనుడీ॥

౨. పిల్ల మీాద నీరు-చల్లడము వాని - యుల్లము క్రొత్తజేయ-కొల్లగ వాని మీాద గ్రుమ్మరించబడె=చల్లని పరిశుద్ధాత్మ కృ పారస ప్రమోదకరచిహ్నమై యుండె॥ కనుడీ॥

3. ప్రేమ గలుగునట్టి సామి నీకృతమైన యీా క్షేమారా ధనమందు - ను ద్దామానుకూల్యము నెరపు = తద్దజీవింపజేసే-నీ మహాత్మ బలమున యీా శిశువును-నీయదిగా తిరుగా పుట్టిం చు॥ కనుడీ॥

౪. తలిదండ్రులకుూ వా - రల సంతతుల కి - ట్టుల నీ సంర క్షజేసి=వెలయ నంతమందు - విపుల కుటుం-బం - బుల నిరంత రైక నివాసం-బునందు కూడుకోనియ్యి॥ కనుడీ॥

Baptism.

౯౦ కీర్తన.

పెద్దవాండ్ల బాప్తిస్మము.

రా—రేగుప్తి. తా—త్రిపుట.

సామివి నిర్మలుడవు-నీవు-సర్వోన్నతుడవై యున్నావు= మేము మీ దృష్టికి - మిగుల నల్పులము-ద్దామ పాపంబులచే-తను నీచులమున్న = యీ మహిన్నీ ఘనత్వమునకు - మేము లోపముగా నడిచి యు-న్నామఖండంబైన తావక - నవ్య దయకు నపాత్రులముగద॥ సామివి॥

౧. అట్టులయిన గాని నీవు-మమ్ము - నందరి సముద్ధరించి దట్ట మైన దయ దనరు యొడంబడిక - గట్టిగ మాతోటి కల్పించి యున్నా=వట్టి క్రియకు- నుతించి తత్క్రియ - యందు జేరెడు వీరిని మీరు-పట్టి తన్నిబంధనల జొరదీ - వనముజేయగ వేడు చుందుము॥ సామివి॥

౨. ఆ రక్షకుని మనకు ప్రభువుగ - ప్రియులార యొప్పు కొని యుంటిమి గాన-సారతద్వాక్యప్ర - కారమతని జమ ల-జేరి యుంటిమి గాన - సియోన్యాననేక్రీస్తు = వారి సభ బలి పీఠమా సంభ్రమంబున కానందమందుల - కోరి యుండుట వదలకున్కి_యు-సారెరాకయు పాలుగొనవలే॥ సామివి॥

3. అలమన తెలివి తలపులుదాని గూర్చిన - వై యుండ వలె - తద్యోగక్షేమము=వెలయ నిత్యపు కోరికలు తద్వృద్ధి మన ప్రార్థన- ములై యుండవలె దాని కుమారులతో దీన హృదయము=గలిగి సంతోషించుట గుణ - కలితుడౌ మన పరమజనకుని - సలలితంబగు భక్తిజేరెడు సమయమందెదు రెదురుచూతము॥ సామివి॥

Baptism.

౬౧ కీర్తన.

పెద్దవాండ్ల బాప్తిస్మము.

రా—నవరోజు. తా—అట.

ఆచరించుచున్నాము - ఆ చందము మేము=యే చంద మేసుప్రభు సెల - విచ్చి వేంచేసితో పరమండలికి॥ ఆచ రించు॥

౧. నీ సుభక్తుల్ నిస్తులాపోస్తలుల్ - నీ నెలవునన్నిఖిల భూస్థలుల్-వాసికెక్కగా జేయుటకు వ్యాపించిరికోరి=యో సియోన్యాను రాజశాశ్వత - శ్రీసనాథ శ్రితరక్ష భాజ-నీ సుద యచే నీ యుద్యోగమునిత్యంబును బొంది॥ ఆచరించు॥

౨. భాసురత్వత్సమాచార - వాక్యము విని సదా వి - శ్వాసి భాగ్యాభిముఖ స్వా-భావుల నీ వేళ=భాసమాన పతితపా- వనతాంకిత పాత్రదరికు-ల్లాసము నెమ్మోములందు - రాజిల్లగ దెచ్చి॥ ఆచరించు॥

3. పరిశుద్ధ నాధ్యాత్మమోక్ష-పారావతమా-వీరినిత్తరి-నరుదౌ నీ దైవ సత్వ చి - హ్నముతోడను గూడ=సరవిగా దత్క్రి యను బొందె- తెరగున నీ బప్తిస్మోదకములయు - పరిని వ్యా పించి యుండుటకు - ప్రార్థించుచు నిన్ను॥ ఆచరించు॥

౪. నందకార వదనము నీ-మందిరమ్మున గోరు వీరిన్నీ-పరమ కృపన్ దీవించి నీ - కరుణా కటాక్షేక్షన్=స్థిరతబూన్చి- యాత్మలకు - నీ మహిమ కిరణముల్ - నెరపుమో ప్రభువా యని నిన్ను వేడుచు॥ ఆచరించు॥

How condescending and how kind.

౬౨ కీర్తన.

క్రీస్తుయొక్క ప్రేమాతిశయము.

రా—ఆనందభైరవి. తా—ఆది

యేసు వత్సలత - యేమన వచ్చు-నెంతనజెల్లునా-యుపకృతియుఁ=భాసుర తేజో - బంధుర దేవుని - యా సనాతన ప్రియతనయుండైన॥ యేసు వత్స॥

౧. మన నిర్భాగ్యత వాని దివ్యమా-మనసుకు తెలిసినంతలో=కనికరము చేతనీ భూలోక - మునకు తేబడెను-మోద మొప్పగ॥ యేసు వత్స॥

౨. అరుదుగ దేవ న్యాయము మన పాప ని-కరంబుల చేత=కరము రేపబడి - ఖడ్గంబొరదూసినప్పుడు - మరిమారు మాటలేక యా - సరుకున కాత్మనప్పగించె॥ యేసు వత్స॥

3. మనల తన గద్దెకు లేవనెత్త భరమా మన-పెను కడగండ్లకు లోబడి=మనకు గలిగే సిరులేవైనాయా-తనియధికాయాసము లేక-యింతయుఁ వచ్చినవికావు॥ యేసు వత్స॥

౪. ఘనమా దేవుని కరుణ యిది నిజము - గా విమోచన వు విల్వ=తన రక్తంబే యని తెలిసినప్పుడు-తనదు కనికరము-వెనుక దీసినది కాదు॥ యేసు వత్స॥

౫. ఉన్నతమందిప్పుడేలు - చున్నప్పంటికిఁ దన ప్రేమ-యున్నది యాలాగునే యింక=పన్నుగ కల్వరి యందు జ్ఞాపకముంచుచుండు తద్భక్తులున్న దాని మరిచిపోవనెన్నటికైనా కూడదు॥ యేసు వత్స॥

౬. మన మిక్కడ దన మరణమొందిన వే - ళనువలె నుపకృతి గా=దన హృదయము కలుగుటయు - దన యాత్మవేదనలున్న దన పక్కగాయములోబడి - దద్దస్రవించుట గనపడుచున్నది॥ యేసు వత్స॥

౭. మన మిక్కడ యేసుని-మరణప్రేమ నెనయు గురుతు-లనప్పటప్పటికి=మనము బొందుచుండెదమొక ప్రేమ తంత్రియైన కదలుట తన యం-దునెరుంగని వాడెంత కఠినుడున్ను నిర్భాగ్యుడునై యున్నాడు॥ యేసు వత్స॥

౮. మనమిక్కడ వారి మరణ-మును దలచుచున్నప్పుడు మన మనముల్ గరుగును గాక మరిన్ని=మన పాపక్షమాపణను గూర్చిన మోదముతో మనమా రక్షకు - ఘన దుష్కృత కుంతంబులచే గ్రుచ్చినందుకున్ దుఃఖింతుము గాక॥ యేసు వత్స॥

Hark! the voice of love and mercy.

౬౩ కీర్తన.

రక్షణకార్య సమాప్తి.

రా—సారంగ. తా—ఆది.

అదుగో దేవుని ప్రేమ దయాశబ్దంబు-పాపాత్ములారా-అదుగో దేవుని ప్రేమ దయాశబ్దంబు=ముదమలరగ ఘనముగ మ్రోగుచునున్నది కల్వరి పేరు దనరు మెట్టన॥ అల్ల॥

౧. కొండలు పగిలె భూమి వణికె-చీకొని కప్పుకుండె మిన్ను మృతిబొందె రక్ష=కుండు సమాప్తించెననెడు వాక్యము-నిండు మనంబుల దండిగ వినుడ॥ ల్లదుగో॥

౨. సమాప్తించెనను మనోహర-వచనమునిస్సీమానందకరమై యుండు=యీ మీదట బ్రసరించును మనపై-స్వామిక్రీస్తువమోఘాశీర్వచనము॥ లదుగో॥

3. పరిశుద్ధులారా మీ మనస్సు లో-పల మీరు తిరముగ వ్రాసి యుంచుకొండి = ధరనాచార వినిర్ణయమునకై-గురుతులు చాయలు సరి యిక్కడితో॥ నదుగో॥

౪. దేవుడు దత్తము చేసినదంత - వాగ్దత్తము చేసినదంతా. కడతేరె మృతి నరకావళులు భయముపరచ=లేవు సమాప్తించెననెడు వాక్యపు భావముచే మీ సుఖములు గ్రహించు॥ డదుగో॥

౫. దూతలార నూతనముగ మీ మధుర వీణా వ్రాతము శ్రుతి చక్కగ జేసి=ఖ్యాతిగ యీ సంతోష చరిత్రోద్గీతం బీతరి జేతము గూడం॥ డదుగో॥

౬. ఆ లోకమీలోకము వారంత-ఆ యిమ్మానుయేలుని నామమెన్న రండీ=హలిలూయ బలిగా జిక్కిన-యావిక శిశువునకమిత ఘనత్వ॥ మదిగో॥

Alas! and did my Saviour bleed.

౬౪ కీర్తన.

శిలువ దర్శనమువల్ల హృదయము కరుగుట.

రా—కాంభోజి. తా—ఆది.

కటకటా నా రక్షకుడు రక్తబిందు-చ్చటను జిందించి నాడా=దిటముగ నన్నేలగల్గు-దివ్యుడు మృతిబొందినాడా॥ కటకటా॥

౧. పరిశుద్ధతరమైన త-చ్ఛిరము నావంటి కీటకము-కొరకై యిచ్చి నాడా ప్రియ=కరమైన యో యేసు నీ సుం-దర పావన గాత్రము చంపబడ్డదా తన రక్తముచే-గరము తానె స్నాతమైనది-పరమత్వచ్ఛరీరమేనా॥ కటకటా॥

౨. దేవ మహాగ్రతకు నెం-తేని నిరాచ్ఛాదనముగా-నీవు నా కొరకడ్డై నిలిచి-నావా=నాచే జేయబడు దుర్భావాప రాధముల కొరకే-నా యధికాయసావశీవై-జీవము ప్రాను మీద నా-హాహా విడిచిపెట్టితివి॥ కటకటా॥

3. ఎంత చిత్రమైన నెన-రెంత యగోచరమా కృప-యెంత యనంతమా ప్రేమ-యీ యల్పమనుష్యపాప=సంతతి కొరకంత ఘనుం-డంతమొంద స్వప్రకాశ-మంతదాచి ప్రొద్దంధములో-నణగి యుండుటాశ్చర్యమా॥ కటకటా॥

౪. ఆ రీతిగనే బిడియ-మా నా మోము సత్ప్రేమ కా-ధారమైన వాని శిలువ-దర్శించునపుడు దాచెదను= సారె నా డెందమా కృతజ్ఞత్వముచే గరగు జాలి-మీర నానయనయుగమా మించనశ్రులతో ప్రవించు॥ కటకటా॥

౫. ఆలాగైతే నేను వారి-కచ్చిన ప్రేమయనే ఋణమీలాగు దుఃఖాస్రబిందు-జాలంబు వల్ల దీరదు=వాలాయించి యిదిగో ప్రభువా నన్నే నేనర్పించెదను-ద్వేల భక్తితో నే జేయ-జాలిన యన్నిన్నిజేతు॥ కటకటా॥

When I survey the wondrous cross.

౬౫ కీర్తన.

శిలువ యెదుట సిరులెల్ల వ్యర్థమని.

రా—అసావేరి. తా—జంపె.

సిరులెల్ల వృథగాగ పరికించి నాకున్న-గరువము దిరస్కరింతున్ = వెరమహిమ యువరాజు మరణాద్భుతపుసిలువ-నరయుచున్నట్టివేళన్-ముఖ్యములైన॥ సిరులెల్ల॥

౧. ఓ కర్త నా దేవుడా క్రీస్తు మృతి యందు-గాక మరి యుబ్బనీయకు=ప్రాకటభ్రమకారి వ్యర్థవస్తువులను వాని రక్తంబు కొరకై-త్యజించెదను॥ సిరులెల్ల॥

౨. వారి మస్తకహస్త-పాదములవల్లను వి-చారంబుదయయు గలసి=సారె బ్రవహించుచున్నది చూడుమెపుడిట్టి-దారి గలదా ముళ్లు-తగు కిరీటంబౌన॥ సిరులెల్ల॥

3. వాని మృతిరక్తంబు-వస్త్రంబు వలె శిలువ-పైనతని తను వు గప్పెన్=ఐతేను నేనీలోకమంతటికి మృతుడనై-తిని నాకు లోకమంత-మృతంబయ్యె॥ సిరులెల్ల॥

Christian experience and practice.

౬౬ కీర్తన.

క్రైస్తవానుభవాభ్యాసములు.

రా—శంకరాభరణము. తా—అట.

యేసు నామంబెత్తి పాడుదమ-క్రీస్తు=దాసులతో పొత్తు గూడుదమ॥

౧. ఇహ సంబంధుల పొందు చాలింతమ=మహామహుడౌ దేవుని యాజ్ఞ పాలింతమ॥ యేసు॥

౨. సువిశేషార్థములన్ని శోధింతమ=యనుభవమాత్మగొను దాక సాధింతమ॥ యేసు॥

3. దోషములను బైటబెట్టుదమ - కపట= వేషభాషలగుంగ బట్టుదమ॥ యేసు॥

౪. సర్వోన్నతునిపాట్లు మదినెంతమ-మన=గర్వాదులనుబట్టి తలద్రుంతమ॥ యేసు॥

౫. జనుల నిందలకెల్ల నోర్చేదమ - బోధ=కనిపెట్టి ప్రభు చెంత నేర్చేదమ॥ యేసు॥

౬. మానావమానముల్ సరిజూతమ- యోర్వ=లేని గుణముల వేరు పెరుకుదమ॥ యేసు॥

౭. పరిశుద్ధాత్మను పొందనడుగుదమ - బుద్ధి = పరమానందము జూడనడుపుదమ॥ యేసు॥

౮. సకల మానవులాత్మ సరిజూతమ - యింక=మొగమిచ్చకపు మాట విడిచెదమ॥ యేసు॥

౯. దినము ప్రార్థనసేయ గురియుంతమ - చెడ్డ = మనసు బద్ధకముపై నెదిరింతమ॥ యేసు॥

౧౦. గురుబోధస్థలికి బిరబిరబోదమ - బుద్ధి = తిరముంచి వాక్యార్థ మెరుగుదమ॥ యేసు॥

౧౧. మనసులొక్కటిజేసి ప్రార్థింతమ - తండ్రి = కనికర మను భాగ్యమర్థింతమ॥ యేసు॥

౧౨. ఒకరితప్పొకరు క్షమించుదమ - చిత్త = మకలంకముగను ప్రేమించెదమ॥ యేసు॥

౧౩. యెపుడితరులమేలు భావింతమ-మనల = శపియించు పగవారి దీవింతమ॥ యేసు॥

౧౪. ఇతరులమనపోల్కె స్నేహింతమ-క్రీస్తు = మతసారమిది యని యూహింతమ॥ యేసు॥

౧౫. ఘనమైన దేవుని దలచెదమ - మనము = మనసంతటితో ప్రేమ సలుపుదమ॥ యేసు॥

౧౬. మంచి మానససాక్ష్యమాశింతమా - దాని= నుంచి భక్తులలో ప్రకాశింతమ॥ యేసు॥

౧౭. దిటమైన విశ్వాసమున నిల్తమ-వహ్నిన్ బుటము పెట్టిన
ధైర్యమతిదాల్తము॥ యేసు॥

౧౮. భువినున్నన్నాళ్లు నెమ్మది గొందము-కాల=పవసానమున
క్రీస్తు దరినుందము॥ యేసు॥

Christ foretelling his passion.

౬౭ కీర్తన.

క్రీస్తు తన ప్రయాసములను ముందు దెలియజేయుట.

రా—ఆనందభైరవి. తా—ఆది.

యేసు శిష్యులకు-నెరుకజేసిన భవిష్యోక్తులు వినరే=కైసా
రియ న-గర ప్రాంతములను - ఘనుడుజేరి తన-గతిమతి - దల
చుచు॥ యేసు॥

౧. యెరుసలేమనెడి-పురమున తనకిక-జరిగెడి దుఃఖములు=
దురితాత్ములు యూ - దులు కడుబాధలు - పరిచి తన్నుశిలు
వను జంపుదురని॥ యేసు॥

౨. నీతిపాఠకు ల-నేతలు పెద్దలు-ఖ్యాతిగనచర్చకులు=ఆతరి
తననప-హాస్యములాడుచు - బోతరించి యుమ్మి - వేతురటం
చును॥ యేసు॥

3. మనుజ కుమారుడు - మరణమై సమా - ధిని వేయంగబ
డున్=తనరగ మూడవ - దినమున పునరు - త్థానుడగుచు ద-
ర్శనమిదుమీకని॥ యేసు॥

The same night in which he was betrayed.

౬౭ కీర్తన.

రాత్రిభోజన నిర్మాణము.

రా—అసావేరి. తా—జంపె.

ఆ యంధకారంపు రేయిలోబడు క్రీస్తు - నాయాస
ములు దలచరే=సాయంతమున శిష్యసమితితో భోజనము-
సేయ గూచుండన్న ప్రభువు-భక్తులకనియె॥ నాయంధ॥

౧. ఒకడు మీలో నన్ను-యూదగణముల చేతు - లకు నప్ప
గించదలచెన్ - మొగమిచ్చుకముగల్గు మూర్ఖుండగు - యూ
దాసు-మొనసె వీడనుచు దెలిపి - యికమిమ్ము గూడియుండక
యుందునని రొట్టె - విరిచి స్తోత్రంబుజేసి=ప్రకటంబుగా
దీని-భక్షించుడని పిదప - నొకపాత్రనాననిచ్చెన్ -ద్రాక్షా
రసము॥ ఆయంధ॥

౨. తనమేని గురుతు రొట్టెనుజేసి పాపమో - చనమైన రక్త
మునకు-నొనరంగ ద్రాక్షరసమును - గురుతుగా దెలిపి - నెన
రుగల కర్తయపుడు-చనె గెత్సెమనువన - స్థలిలోన శిష్యు
లను - యునిచి తానొక్కరుండు = మనసు వ్యాకులముచే-
తను కొండపైనెక్కి-ఘనుడు ప్రార్థించె దండ్రిన్ - గా
ఢముగాను॥ నాయంధ॥

3. శ్రమచేత దన శరీ - రమునుంచి దిగజారె జెమట రక్తపు
బొట్లుగా-నమితమా లోకపా-పము జూచినిట్టూర్పుల-లప్ప
టప్పటికి బుచ్చి - క్రమముగా దూత తన-కడకరుగు దెంచి
శాంతము బల్కె జనినపిదపం=దమ మనంబులబోలు - తమ

సమున యూదసై - న్యములేగుదెంచె నపుడు-గెత్సెమనువ
నికి॥ నాయంథ॥

౪. వరశాంతి శీలస - ర్వజ్ఞతలు గల ప్రభువు - యెరిగి తన
కున్నపాట్లు-పరిపంధిగణముతో- బలికెమీరిచ్చోట - నరయు
చున్నారెవనిని - అరులు నజరేతుడే - సనువాని ననితానెరి
గించె నేనెయని=గురుదీపశిఖలసో - కు పతంగములభంగి-
ధరణిపై బడిరివారల్ - దపర్ణములణగి॥ యాయంథ॥

౫. తన శిష్యులను విడువు - డని చెప్పి రిపులచే - తను దానె
పట్టువడియెర్ - గినిసి పేతురు యాజ-కుని దాసుకర్ణంబు-
దునుమంగ క్రీస్తుడపుడు - కనికరంబున స్వస్థ - తనుజేయు
నావిభుని - కరములను విరిచికట్టి=వెనుకముందర జుట్టుకొని
యెరుసలేమపుర - మునకు దీసుకొబోయిరి - రాణువవార॥
లాయంథ॥

Christ's trial.

౬౯ కీర్తన.

క్రీస్తుని బాధలు.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

వినరే క్రీస్తుని బాధా విధము ముదము ఘనభక్తసౌఖ్యా
స్పదము=యినుడుదయ గిరి నెక్కు వేళను - మును ప్రధానా
చర్యకుని యెదుటికి-కినుకను గొని చనిరి యూదులు - గుణ
నిధియగు మరియ తనయుని॥ వినరే॥

౧. యేసునాథుని మోము - వీక్షించి యాజకుడు బలికెన్-
మదిలోన నలుకన్-నీవు-జేసెడి యుపదేశములనున్-నమ్మ-నే
సాక్ష్యమిడితి మత్యుర్లకు - నేమి-చేసివచ్చితివి శిష్యులను-
నపుడు=యేసు వానితోననియె నేకాంతమున గాక - భాసు

రంబుగ సభల - బాహాటముగను - యుపదేశమునరించితిని నేనని - దెలుప తలవరి యొకడు దండము - దీసి కొట్టెను మోసమతియై-దోసమించుక లేని ప్రభువును॥ వినరే॥

౨. నీవే క్రీస్తుడవని నిజము మేమందరము - వినగ - జెప్పు మనగ-యప్పు-డావిభుడు బలికె మెల్లనగా-యిదే మీ భావము దెలియవచ్చెనుగా - మీకు - నా విధము దెలుపనమ్మరుగ-యికను - దేవుని బలమైన దివ్యసన్నిధినిప్ర-భావుఁడై మనుజకుమారుడు వసియించు= కేవలంబని దెలుపవారలా - శీవిషంబులభంగి దురితపు-భావులై సాక్ష్యంబికేలని - పరమసాధుని జంపదలచిరి॥ వినరే॥

Crucifixion.

౭౦ కీర్తన.

శిలువయందు స్థాపించుట.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

అపుడచటకాదులుప్పొంగిరి - ప్రభుని విపరీతముగజంప సాగిరి = కృపమాలినట్టి పాపపు చిత్తమున నిష్ఠు - రపు శిల్వమానిపై-బ్రభుని వేయుటకొప్పి॥ రపుడచట॥

౧. యెరుసలేమ వూరిబైటను-సురుచిరమైన కల్వరిమెట్టను= పరమసాధుని శిల్వపైబెట్టి - తత్పాద కరమధ్యముల మేకు - లరుదుగ దిగగొట్టి॥ రపుడచట॥

౨. జిమ్మెనిమ్మగు మేనిరక్తము - దాని నమ్మువారల కెంతో యుక్తము=నెమ్మోము వాడి కెందమ్మిపూవలె మస్త-కమ్ము వేటులను రక్తము జారి గనుబట్టె॥ నపుడచట॥

3. గడిదొంగ లిరువురని బట్టిరి-ప్రభుని కుడియెడమలను శిల్వబెట్టిరి = చెడుగు యూదులుబెట్టు - కడుబాధలను మరి య-కొడుకోర్చుచుఁకొని వారి - యెడదయ విడడయ్యె॥ నపుడచట॥

Meditation at the Cross.

౭౧ కీర్తన.

సిలువయొక్క ధ్యానము.

రా—ధన్యాశి. తా—ఝాప్.

అహహ సిలువ యొద్దనైన కాలమది - మహా మధురమైనది - నామదికెంత మహా మధురమైనది=బహు సుఖస్థితియు జీవమును శాంతియుగల్గు - నిహ పాపలోక స్నేహివిలసద్దయవల్ల॥ నహహ॥

౧. వరకరుణారస ప్రవాహములుదివ్య - తరబిందుతతులాత్మఁ - పరిసిక్తముగజేసి పరమకల్యాణునితో - బరగసమ్మతి పడుదుఁ = గరముత్తమము సురుచిర మీస్థలము సిల్వఁ - బరియించియుండును బరమపవిత్రముగ॥ నహహ॥

౨. వారిజాలిగలుగుచారు నేత్రమందు - సారెకు గృపజూతుఁ సారమైన మోక్షసంగతి యిక్కడే చక్కగ సమకూడుఁ = కోరి యీవిక శిశువును గనుగొందు స్నేహమెచ్చ - భూరిమాన్యుడనైతినే నతని కృపాద్భుతుడ॥ నహహ॥

3. సమమై యుండును స్నేహము దుఃఖమును బాష్పములచే తుడుతు నీ పాదములు - నమలదృఢ విశ్వాసమందుండి

జీవింతు దమ మరణమువల్లను=అమరు నీ చింతచే నా యేసు జేరీ యాగాయముల స్వస్థతబొంది యతని వెదుకుచుండు॥ నహా॥

Meditation at the Cross.

౭౨ కీర్తన.

సిలువయొద్ద ధ్యానించుట.

రా—ముఖారి. తా—త్రిపుట.

చూడరే-క్రీస్తుని జూడరె-నా సఖులార-చూడరె-క్రీస్తుని జూడరె = చూడరె నా ముక్తిపదవికిరేడు యేదశ గూడినాడో॥ చూడరే॥

౧. మంటికిని నాకాశమునకును - మధ్యమున వ్రేలాడుచుండగ-నంటగొట్టిన శిలువమ్రాని - కప్పగింపబడుటకే నను గాంచెనా-యిది యెరిగుండెన-హానా=కంట నే నిటువంటి యాపద-గంటి ప్రాణములుంటవే యిక॥ చూడరే॥

౨. పూటగా రక్తంబు దిగజా-రేటిబల్లెపు పక్కపోటు - మాటిమాటికి జూడ దుఃఖము - మరలునే తలమీద ముళ్లకి-రీటమా-యితనికి వాటమా=యూదులు-మోటులై బాహాటమున నీ పాటులను గాటముగజేసిరి॥ చూడరే॥

3. మించి పొంతిపిలాతు సత్యమె - కించుకైన దలంచకక్కట - వంచననుగొట్టించి యూదుల మంచితనమే గోరి యప్ప - గించెనా-మేలు గణించెనా - యితని=గాంచిగాంచి భక్తులెట్లుస-హింతురో పరికించి మీరిది॥ చూడరే॥

Christ's name sweet to the Believer.

౨౩ కీర్తన.

క్రీస్తు నామ మాధుర్యము.

రా—ధన్యాశి. తా—ఝాప్.

యేసు నామ సుధామధుర మోదరసమాన-నా మనస్సును జిహ్వ - కేమోరుచి = వేమారుచవిగొన్న విసుపుట్టదు నూత్న-ప్రేమానందములాత్మ బెనుగులాడును॥ యేసునామ॥

౧. పరమార్థమైన సుందర శాశ్వతారామ - తరుమూలములకు జక్కరగబారి = గురుతర ఫలములెక్కువ గల్గజేయు-మధురమైన రసమెంతో దొరికె నా కది॥ యేసునామ॥

౨. నిజభక్త హృదయానందితమై యెన్నడు దాహ-ముజనించనట్టి జీవోదకంబు = వృజినాగ్ని వ్యధచే బాధితుడైన నే ద్రావ - నిజముగానొసగి శాంతిని బొందించెదు॥ యేసు నామ॥

౩. వెలసొమ్మివ్వక ద్రాక్ష ఫలరసమును బాలు - బలిమితో గొనబిల్చు బ్రభువు వాక్కు=చెలిమిగా నాబుద్ధి జెవులందు వినియాత్మ-బులకించిపోయి యాకలి దీర్చుకొను॥ యేసు॥

The wonderful Cross.

౭౪ కీర్తన.

ఆశ్చర్యకరమైన సిలువ.

రా—తోడిపున్నాగ. తా—త్రిపుట.

ఏమాశ్చర్యము ప్రియులారా-క్రీస్తు మరణము - ప్రేమ జూడరె మనసార = ఆ మహాత్ముడు మరణ మగురీతి గనుగొన్న-సామాన్యమగు నెక్కజనుని చందముగాదు = యీ మహి నిగల పాపిజీవులపై మహా కృపజూచినిత్య - క్షేమమొసగెడు కొరకు బలుశ్రమచే - మృతుండైనాడు స్వేచ్ఛను॥ ఏమాశ్చర్యము॥

౧. కొండల వలె భారమై - లోకపాపముల-దండింపైయను ఘోరమై = నింద భారము క్రింద నిలుచున వేళను - గుండె దిగులునతనువు నిండె రక్తపు చెమట = మెండుకొని దుఃఖములతో - నా తండ్రి యీ పాత్రమును నా కడ - నుండి తొలగించుటకు మనసై యుండినను జేయుమని వేడెను॥ ఏమాశ్చర్యము॥

౨. కడు దుర్మార్గులచేతను - క్రీస్తుడు పట్టు-పడె తానంతట తాను = చెడుగులెందరు నిందజేసి మోముపై నుమిసి-వడిముళ్లతోనల్లబడిన కిరీటము = తడయకౌదల బెట్టి కరముల-నడుగులను శిలువనెడి మేకులు - తొడిపి పక్కను రక్తజలములు-దొరుగ కుంతము గ్రుచ్చిరహహా॥ ఏమాశ్యర్యము॥

3. ఇరు పార్శ్వములనిద్దరి - దొంగలనునిచి-మరణావస్థల బెట్టిరి = నిరపరాధి ప్రభువా - దురితాత్ములొనరించు-తరుచు బాధలకోర్చి మరి వారి కరుణించి = యెరుగరేమి యొనర్తురోయీ-దురిత జీవుల వీరినోహోహో-పరమ జనక క్షమించుమని తన- యరుల కొరకై వేడుకొనియెను॥ ఏమాశ్చర్యము॥

Christ loved and desired.

౭౫ కీర్తన.

క్రీస్తు యెడల ప్రేమాసక్తులు.

రా—ధన్యాశి. తా—ఆది.

నా యన్న రాగదె-ఓ యేసు తండ్రి॥ నా యన్న॥ నా ప్రాణధనమ - నా పట్టుగొమ్మ-నా ముద్దు మాట - నా ముక్తి బాట॥ నా యన్న॥

నా యన్న సిలువలో నీవాయాసబడిన నాటి-నీయంఘ్రి యుగములిపుడు-నాయాశదీర జూతు॥ నా యన్న॥

౧. ఒక తోటలోపట - నాడు నీవు పడిన - సకల శ్రమలి చ్చోట = నికటమై యున్నట్లుగా - నిట్టూర్పులతో దలంతు- నకట నా రాతిగుండె-శకలంబై బోవునట్లు॥ నా యన్న॥

౨. పరమాశ్చర్యముగాదా - యీలాటి ప్రేమ - ధరణిలో నున్నదా-చురుకౌ ముల్లుల పోట్లకు నీ-శిరము నావంటి నీచ పు - పురుగుకొరకందిచ్చెదు నీ - కరుణన్ దళింతునేడు॥ నా యన్న॥

3. ఇచ్చకమిదిగాదు - ఎంతో దలపోయ - ముచ్చటదీరదు= అచ్చివచ్చిన నా-యవతారుడ నీ పక్క-గుచ్చుగాయములో పల నే-జొచ్చి నీ ప్రేమజూతు॥ నా యన్న॥

౪. తలవంచి సిగ్గునా-నే జేయు నేర-ములనెంతు నాలోనా= పలుమారు నీ గాయముల - కెలికి నిన్ శ్రమపరచు నా - ఖల దోషములకై యిప్పుడు - విలపించి వేడుకొందు॥ నా యన్న॥

Christ's stupendous love for sinners.

౭౬ కీర్తన.

పాపులయెడ క్రీస్తుని కరుణ.

రా—సారంగ. తా—ఆది.

పాపులయెడక్రీస్తునిప్రియమెట్టిదో - పరికింపరె కల్వరి గిరిపై=ఆపదలను తన-కీగతి బెట్టెడు-కాపురుషుల దెస-గను గొను కృపతో॥ పాపుల॥

౧. తన పక్కను శిలు-వను వేసిన యొక-తస్కరుడించుక-వే డుకొనఁగ = కనికరము - మన మున బెనగొనని - చ్చెను మో క్షము తన-తోనుండుటకున్॥ పాపుల॥

౨. శాత్రవులటు తను - జంపుచునుండగ-మైత్రిజూపెస - మ్మతితోడన్=స్తోత్రముజేసెను-తండ్రీ వీరల-దురితమెల్ల క్షమి- యించవె యనుచును॥ పాపుల॥

౩. యెరుసలేము క - న్యలు కొందరు తన-యెదుట వచ్చి యేడ్చుచు నిలువన్ = వరుసనప్పురికి - వచ్చు నాశనగతు-లె రుగ బలికి వా-రలనోదార్చెను॥ పాపుల॥

౪. మితిలేని దురిత-జీవులలోపల - మించియున్న పతి - తుల కైనన్ =హితముగ మోక్షంబిచ్చుటకై శో - ణిత బలి యిడె నా-మదికది సాక్షిగ॥ పాపుల॥

ప్రభు పునరుత్థానము.

The Resurrection of Christ.

౭౭ కీర్తన.

క్రీస్తు పునరుత్థానము.

రా—సారంగ. తా—త్రిపుట.

సుదతులార మీ - రిచ్చోటనెవ్వరి - వెదకుచున్నారు= మృదువుగానుజీ - వించువానిపెద్ద - నిదురబోయినట్టు-లెదలందు భావించి॥ సుదతులార॥

౧. ఇచట లేదు లేచి-యున్నాడు ప్రభుక్రీస్తు-యేసు స్వస్వతంత్రుడై=ప్రచురంబుగ తన - పాట్లు లేచుటయున్న - పచియించె గలిలైయ్య-వరదేశమున మీతో॥ సుదతులార॥

౨. మనుజ కుమారుడె - క్కుడు పాపిష్ఠులచేత - మరణమొందుట శిల్వపై = తనకు తానె మూడో - దినమందు లేచునంచును దెల్పెగద మీరు-వినుచుండగ దొల్లి॥ సుదతులార॥

3. ఎదలలోన జ్ఞాపకము చేసుకొనుడింక - యేసు దెల్పిన మాటలు = ముదముతోడ జీవ - మున లేచెననువార్త - మదవతులాలించి-రది నిక్కముగ దోచ॥ సుదతులార॥

The Great Commission.

౭౮ కీర్తన.

క్రైస్తవ బోధకులయొక్క యుద్యోగపత్రిక.

రా—కల్యాణి. తా—త్రిపుట.

సువిశేష మధుర వచనము - నా సఖులార - భువిలో చాటుడీ యనుదినము = అవిరతమును జగదం - త్యమువరకు మీతోనె - తవిలి యుండెదను సంతసముగ మీరేగి = సవినయ

ప్రియబోధచే ని - శ్చయముగ మద్వాక్యములు మా-నవులకె
ల్లను-దెలిపి వారి మృ-దువుగ శిష్యులగ నెనచుఁ-చు॥ సువి॥

౧. వరుసతో నటమీదను-పితాపుత్ర-పరిశుద్ధాత్మల పేరను=
పరమానందముతోడ బాప్తిస్మస్నానము-గురుతుగ మీరలొసఁ
గుడీ యంచు మరిదెల్పె=నెరవుగ నా యాజ్ఞలన్నియు నిక్క
ముగ మది నమ్మువారలు - పరమపదమున నిత్యరక్షణ - వర
సుఖంబులు బొందజడుదురు॥ సువి॥

౨. మదిలోన నను నమ్మని-దుర్జనులను - తుది ఘోరనరకా
గ్నిని=విదితంబుగ దీర్చి-వేయంగబడునంచు - ఇదిగో రమ్మని
జేతులెత్తి శిష్యులపైని=ముదముగ నాశీర్వదించిన - పిదపమిం
టికియెత్తబడి తన - యెదుట వారికదృశ్యుడై ప్రభు - యేసు
- కైవల్యమునకేగెను॥ సువి॥

O'er the gloomy hills of darkness.

౭౯ కీర్తన.

శుభవర్తమాన ప్రచారణాసక్తి.

రా—శేహనా. తా—త్రిపుట.

నా యాత్మ అంధకారంపు మబ్బు పర్వతములపైపై=న మే
యముద్రసవిసరమున గనుగొనుము॥ నాయాత్మ॥ ఆ యీ
శ్వర వరచయమంతయు సద్దయా - గేయదిన ప్రస-వాయత
వేదనల నలరుచునుండు॥ నాయాత్మ॥

౧. నందమా - జూబిలీదినమా నీయమందో - దయమును వేగ
నంద - నిమ్మో - హిందు ముసలిమానులు మోటుతనముజెందు -
బర్బర జనములున్ - నాడు కల్వరినా మెట్టనా - జనము

జేసిన వాసిసెందుదేవ-విజయమీక్షింతురు గాక = అందుకై సువిశేష ధ్వని లోక - మంతటనతి విచిత్రపురీతిని వినబడు గాక॥ నా యాత్మ॥

౨. పరిపూర్ణ-దుర్వార గర్వాంధకారా - చ్ఛాదిత రాజ్య భారా - ధారా - యీ విలసితోదయమును గలుగజేయగోరి- యా తూరుపునుంచి పశ్చిమదిశకు నీ - యంధకారమును వె నుతరమించుమిూరీ - మరి నిర్ధన లభ్యమా రక్షణము=సారె సారెకు నీ నిష్కపట భక్త - జనులానందింపగను స-ద్విజయ మొందును గాక॥ నా యాత్మ॥

3. నిరుపమ - నిర్వక్రవిక్రమక్రమాకరమా సువిశేషము చేదరుచున్ - నిర్జించి సాధించుము విపుల శాశ్వతరాజ గురుత - పెం - పొందుచు విజృంభించు గాక సదా రక్షకా కుశలమా దేని సంచరణమున దుష్టజనసంఘ ఘనశిక్షా = పర మసేవక సంరక్ష గలుగునో-గురునీతినమిూధ్వజమిద్ధర చుట్టు పాలించగనియ్యి॥ నా యాత్మ॥

Arabia's desert ranger. &c.

౮౦ కీర్తన.

మెస్సీయాయొక్క రాజ్యము.

రా—ఖమాడ్ తా—ఝాప్.

రాజ్యమేలెడు - యేసు - రాజ్యమేలెడు॥ రాజ్యమేలెడు-యేసు-రాజ్యమేలెడు॥

౧. రాజ్యమేలగా యరబ్బిరాజ్య విపిన చారులిడుదు = రో జమండినిలిచి వినతి-రాజితంబుగాన్॥ రాజ్యమేలెడు॥

౨. ఐతోష్యదేశ్య డన్యుడాయె న మహిమంగనంగ - నా యుతంపు భక్తితోడ నెయ్యనంగడంగు॥ రాజ్యమేలెడు॥

3. లంకల యోడల్ఘటిల్లి-యుంకువలుగ నతనికొసగు-నెక్కు వైనవార్ధిః భాగ్య మేకరీతిగాఁ॥ రాజ్యమేలెడు॥

౪. రాజులతని మ్రోలనెరగి - రాజిదెత్తురెల్లహొన్ను - దేజ రిల్లు ధూపములను-సజ్జనంబులుఁ॥ రాజ్యమేలెడు॥

౫. సకలజనులు సంస్తుతించి - మక్కువ ఘనపరచి యతని- నెక్కువలగు గీతములను-స్రుక్కిపాడుదురు॥ రాజ్యమేలెడు॥

౬. అతని కేటిమీద నమృత - వితతి మీద భూమిమీద-గతి నిరంకుశంబు పక్షి - గతికి నెక్కుడౌఁ॥ రాజ్యమేలెడు॥

౭. మ్రొక్కుబడులు బహు భరంపు - మక్కువనగు బ్రార్థి తములు- నెక్కుడై యొసంగునతని - కింకలేకయుఁ॥ రాజ్య మేలెడు॥

౮. బలవిహీనతందలమున - నూలినిడిన విత్తుమోక్ష-జల హి మంబునం ఫలించి- బోలు లెబానోఁ॥ రాజ్యమేలెడు॥

౯. పగతులం జయింపనేచుఁ-వేగ సింహపీఠినెక్కి - యుగ ములెల్ల దనులనెల్లర-నెగి నెనచేఁదుఁ॥ రాజ్యమేలెడు॥

౧౦. కాలపుం బ్ర వాహలహరి-గోలుఘచ్చ నేరదతని - మే లొడంబడికె నెలమి- నెల్లవారిలోఁ॥ రాజ్యమేలెడు॥

౧౧. ప్రేమయొక్క నామమైన- యిమ్మహానుభావునామ - మ మిత బలముతోడ నెల్ల-నమితమయ్యెదుఁ॥ రాజ్యమేలెడు॥

Let every mortal ear attend.

౮౧ కీర్తన.

శుభవర్తమాన విందుకు పిలుచుట.

రా—నీలాంబరి. తా—త్రిపుట.

సువిశేషకాహళము - ఘనాహ్వాన - రవము జేయుచును న్నది=భువిలోన ప్రతి మాన-వ కర్ణమాలించి - ప్రవిమల ప్రత్యంత - రంగమానందించ॥ సువిశేష॥

౧. గాలి భక్షింపుచు-భూలోక కేళులచే-జాల నిస్సారంబా-స్వాంతంబు నిండింప-దూలి యాయాసముల-సోలి ఆహారము లేక - జాలిబడిన ప్రాణి-జాలమచంచదు - ద్వేలానాదిజ్ఞాన-మోలియాత్మను సేద-దేలించే విందునుద్దీపింప-నమరించి-మేలౌ యీ సామగ్రి - వేడ్క నాస్వాదింప = నీలోని యనుభవే-చ్ఛాళిం బిలుచుచుండె॥ సువిశేష॥

౨. ప్రాణధారలకై యె - ప్పటికిం దల్లడించి - క్షీణించి-నాశము-జెందు మానవులారా - మీ నిండుతృష్ణ న- విరతమిక్కడ నిత్య-మైన యూటలచే జ-ల్లార్పగ వచ్చు న-నూన స్నేహ కరు-ణానదుల్ మహాంబుధి - గాను కలయుచుండు - జానగు సంరక్షా క్షీణ క్షీర ద్రాక్ష - రసముల్ ప్రవాహము=లై నట్టి సధికము-గాను పారుచున్నవి॥ సువిశేష॥

3. మొనయు మీ పాపము - లను దాచివెయ్యక-యనిశంబు స్వపటం - బును నేచుకొనుటకు - ననవధికాయాస-మనుభవించుచు దిగ్వ - సనులై యుండేదీన జనులారా యాలా-

గు నెవచ్చి తన కొామ - రుని ప్రయాసముచే - తను నేచబడి వాని - తను రక్తమందు రం - గునదేరి దేవుని చే - తను సిద్ధ పరచబడు నంగీ=లనే మీ యాత్మలకు తొొడగుడి - యనంతా మోదమున వడివడి॥ సువిశేష॥

౪. అనవరత ప్రియమా దేవా నీదైన సుప్రేమరాసు - లెన లేని యనాద్యంత-ఖనులైయున్నవి మాబల-మునులేనినిభాా గ్య - తనందే లోతుగనుంబా - తకంబుల యంతనంతముగా- దనరుచున్నవి యా యమ - లిన సువిశేషదయ-యనే మేల్ గొనులు రాత్రి - యునుం బవలుౕ దెరచియుండు - నను భావ్య పదార్థ-ము - లన్ని సంపాదించు=కొని దేవా మాలే ముల్ పో-గొట్టౕ వచ్చియున్నాము॥ సువిశేష॥

Gospel doctrine.

౭౨ కీర్తన.

యేసునాథ కథాసుధారసము.

రా—బిళహరి. తా—త్రిపుట.

యేసునాథ కథా-సుధారసమిదిగో పానము సేయరే=దో సకారి జనంబులారా-దురిత భవముల బాయరే॥ యేసునాథ॥

౧. ఇహపరంబులు యెవనిచే సృజియించబడియెను చూ డరే = అహహ యావిభుడవతరించెను - యతని గుణములు పాడరే॥ యేసునాథ॥

౨. దురితభరితుల నరకచరితుల నరయవచ్చెను చూడరే= గురుతుగా మదినమ్మి యాప్రభు - కరుణ మది గొనియాడరే॥ యేసునాథ॥

౩. పనికిమాలిన వేలుపులదెస పరుగులెత్తుట మానరే = తనువు మీకొరకిచ్చు క్రీస్తుని దయకు పాత్రత బూవరే॥ యేసునాధ॥

౪. మరణబలి రక్తమున మన యందరిని - బ్రోవను వచ్చెను= కరుణతో పాపుల బిలుచు గురుదరికి బోవుదమిచ్చను॥ యేసునాధ॥

౫. పరమతత్వ నిధానబోధలు బాగుగా ప్రకటించెను = చిరసుఖాస్పదపదము గోరిన జీవులకు వినిపించెను॥ యేసునాధ॥

౬. మరణమైనటువంటి కొందరి-మరల ప్రాణములిచ్చెను= వర మహాద్భుత కార్యముల నిద్ధరననేకమొనర్చెను॥ యేసునాధ॥

౭. కుటిలబుద్ధుల ద్రోచి సజ్జన - గోష్టినుండుట గోరరే=దిటముగను నెమ్మదిని మీరొం - దుటకు క్రీస్తుని జేరరే॥ యేసునాధ॥

౮. పాపములను దలంచి పశ్చా - త్తాపమెదలో బొందరే= ప్రాపు క్రీస్తుడటంచు నమ్మి య - పారసౌఖ్యము లందరే॥ యేసునాధ॥

౯. మధురమగు సువిశేషవాక్కులు - మనసులోపల బెట్టరే= యధమగుణములు వదలి భక్తిప్ర - యత్నముల తుదముట్టరే॥ యేసునాధ॥

Invitation to sinners.

౮3 కీర్తన.

రక్షణాహ్వానము.

రా—శ్రీ. తా—త్రిపుట.

రారో జనులార - వేగముగూడి - రారో ప్రియులార -
శాశ్వతమైన ఘనరక్షణజేర=సారాసారము సమ్మతిగాజూచి-
ధీరత్వమున క్రీస్తు-వారి దారిగోరి॥ రారో॥

౧. అనుమానములన్ని - మీరలుమాని - ఆద్యంతములేని=కని
కరము చేత మనల రక్షించను - తన జీవము నిచ్చుఘనుని
క్రీస్తునిగొల్వ॥ రారో॥

౨. మన పాపములన్ని-మోయనుదే-వునిచే బనిబూని=మను
జావతారుడై వినుటకద్భుతమైన-పనులెన్నొజేసి సి-ల్వనుబడ్డ
ఘనుచెంత॥ రారో॥

3. పాపాత్ములగువారి - భారము ద్రుంచు - బలువైన యుప
కారి = నోపికతో దన దాపుజేరినవారి - శాపము తామో
సి-కాపాడుఘనువేడ॥ రారో॥

౪. ఒక మానవుడైన-బాపము లేని - యకళంకుడేవడన్నా=
సకలావస్థల సంసార బద్ధులై - మెకముల వలె జ్ఞాన - మెరు
గని వారెల్ల॥ రారో॥

౫. తన యాత్మకు గీడు - గల్గెడులోక - ఘనతలెల్లను పాడు=
తనువు నిత్యముగాదని యభిమాన - మునువీడి మనక్రీ-స్తుని
జాడ గతిచూడ॥ రారో॥

౬. సకలాంతర్యామి - నిరాకారు - డొకడేయంతటి సామి=
ప్రకటముగా మర్త్యులకునెల్ల మధ్యస్థు - డొకడేక్రీస్తుడు
సంర-క్షకుడై యిలకు వచ్చె॥ రారో॥

The Sinner invited to Christ.

౮౮ కీర్తన.

పాపులను పిలుచుట.

రా—ఎరుకులకాంభోజి. తా—త్రిపుట.

పాపిరా-రమ్ము లెమ్ము - ప్రభునొద్దికిపుడే రమ్ము=నీ పాలి తండ్రి యేసు-నేడు నిన్ను రమ్మంచున్నాడు॥ పాపి॥

౧. ఇపుడే యేసుని యొద్దికి - నిపుడే యేసుని సన్నిధికి - నిపుడే క్రీస్తుని దగ్గిరకు = నెపములేమి చెప్పక వేవేగమె॥ పాపి॥

౨. నిన్ను రక్షించు ప్రభువు - నిన్ను రక్షించు గురుడు- నిన్ను రక్షించు కర్త = యున్నపాటుననె వడిగా లేచి॥ పాపి॥

౩. నమ్ము నీ మానసమున - నమ్ము నీ బుద్ధియందు - నమ్ము నీ యాత్మలోన=నిమ్మళంబు నీకిపుడే దొరుకును॥ బాపి॥

౪. హాలిలూయ యెప్పుడామెన్ - హాలిలూయ యెప్పుడా మెన్-హాలిలూయ యామెననుచుఁ=దలపు నిలిపి సలిపెడు పాటలతో॥ పాపి॥

Christ the only way to heaven.

౮౫ కీర్తన.

క్రీస్తే సద్గతికి మార్గము.

రా—కళ్యాణి. తా—ఆది.

యేసు క్రీస్తువారి-హితవు గోరక మోక్ష - వాసము మన కబ్బునా - ఓ జనులార - వాసము మనకబ్బునా = వాసికెక్కిన

యా పరాత్పరు-శాసనము గొని జగతి మనల బ్ర-యాస
ములు విడద్రోచి బ్రోవ ద-యాసహితుడై యవతరించిన॥
యేసుక్రీస్తు॥

౧. యూద దేశములోన-నున్న బేత్లెహేమున-యూదుల
కులమందున-నిర్మలగుణ సం-పాదులై వెలుగొందిన-యో
సేపునకు = మోదమలర భార్యయై దనరు మరియకన్యాదర
మున బరిశు-ద్ధాత్మవల్లను బుట్టి = వేద దర్శనులై విశుద్ధవి-
వేక నాశకభూతశోధన-భేదులై పరిశుద్ధగుణ సం-పాదులై
విఖ్యాతిబడిసిన॥ యేసుక్రీస్తు॥

౨. సకలదేశములందు-సైతాను పిశాచ-వికలతలెడబాపుచు-
రోగస్థుల-నకలంకులుగ జేయుచు-గతిజూపుచు=వికటులౌ
సదుశియ్యలకు ఫరిసియ్యులకెల్ల-ప్రకటంబుగా న్యాయ
పదము వినబల్కుచు=నకలుషంబై వెలయు దేవుని-ప్రకట
మగు నీతి ప్రమాణము-లకు జనావళి జొన్పిసన్మార్గకు
లుగా నొనరించి గాచిన॥ యేసుక్రీస్తు॥

3. జనులాచరించు దో-షములకు మారుగ-దన నీతినపేర్కొం
చుచు-దేవుని కోప-మను వహ్నితానాచూర్చుచు-మృతిమా
ర్చుచు=ననయము శమదమగుణ సంప-దను మీరి-జనుల
కిల్బిష భారమును దానె భరియించి = జనుల మరణంబునకు
దనదగు చావు బదలాయించిమోక్షము-జనులకిడుటకు గురు
తుగా బావన శరీరము దాల్చిలేచిన॥ యేసుక్రీస్తు॥

౪. మనకు మన దేవునకు మధ్యవర్తియై దానై-మన దోష
ములు మాటుచు-దేవుని మహిమ-ఘనముగ విన జాటుచు-
గతినాటుచు-మనకు బరునికి గల్గు మర్యాదలును బరుని-

ఘనత మన నీచత్వమును బోధజేయు నా = ఘనుని పాటి మహోపకారులు - మనకు లేరని దెలిసి యా పా - వనుని మరువక విశ్వసించిన-మనలకిహ పర సుఖములబ్బును॥ యేసు క్రీస్తు॥

౫. స్థిరము గాని యీ తనువు కొరకు నిత్యజీవ-నము జెరుపుకొనుట ఘనమా-స త్క్రియలకు - జొరక యుండుట జ్ఞానమ-సువిధానమ = చిరజీవనము గల్గకొరకు గ్రీస్తుని వాక్య-మరసి వర్తించుచే - పరమ ధర్మము మనకు = పరులకొరకై తన శరీరము మరణమొందగ జేసి యాత్మకు - జిరసుఖ స్వాస్థ్యానుభవము దయ - సేయ బ్రభువై నిలిచి యుండిన॥ యేసు క్రీస్తు॥

౬. పరుని యాశీర్వచన - ఫలమునకితడే యా - కరమనిమది నమ్ముచు-జనులెల్ల-సోదరులని దలపోయుచు - సిరిరోయుచు= పరునికిష్టంబైన పనులు జేయుచు మనకు-గురువైన క్రీస్తుని మరువక సతతము = పరుని వాక్యంబులకు లోబడి - దురితములకు విభీతులై యా - పరుని కృప మనకొసగ గ్రీస్తుని బ్రార్థనలు గావించి మ్రొక్కరే॥ యేసుక్రీస్తు॥

The grace of our Lord Jesus.

౮౬ కీర్తన.

క్రీస్తు సత్కరుణా ప్రకాశము.

రా—సారంగ. తా—ఆది.

క్రీస్తు సత్కరుణా ప్రకాశంబు-వినరే భద్రంబు॥ క్రీస్తు సత్కరుణా ప్రకాశంబు=నిస్తుల పాపోపస్థిత జనగణ నిస్తరత కసువు-నిచ్చెదానముగ॥ గ్రీస్తు॥

౧ స్వర్గ సింహాసనమును ద్యజించి - యీ జగమునకు-నిర్గమించెను గరుణనెంచి = దుర్గతిబడు కడు దోషుల సతము సు-మార్గంబిడ రా-రండని బిలచెడు॥ గ్రీస్తు॥

౨. ధాత్రి-నఖిల కష్టములు వహించి-దుఃఖములు సహించి-శత్రుప్రతి కారంబులలక్షించి = మైత్రిననాధల మాన్యబంధుడై-శత్రుమహాజన స్తోత్రుండైయెను॥ గ్రీస్తు॥

౩. సకల వ్యాధుల పీడితులౌ జనుల-స్వస్థుల జేసె-నకలంకముగను సర్వస్థలుల = నకలుషమైన నిజాంగము మృతికిడి-సకరుణుడందరి సంరక్షించెను॥ గ్రీస్తు॥

The true way of salvation.

౮౭ కీర్తన.

నిజమైన రక్షణ మార్గము.

రా—శుద్ధకాంభోజి. తా—జంపె.

ఇదె గదా జనులార విజ్ఞానపదము-విదితమై తగు క్రీస్తు వేద బోధకము॥ ఇదె గదా॥ సదమలంబగు జ్ఞానసారంబు తోరంబు-హృదయాంధకారంబు-వదిలింపజేయు॥ నిదె॥

౧. తనువందు వివిధముగ-దత్వముల్ దర్శించి - వినుపించు కథలన్ని వృధలుకావె=మనుసులోపలి పాప-మర్మమగుపడచేసి-తన సూక్ష్మగతి దెల్పు-తత్వమింకేది॥ యిదె గదా॥

౨. కూడు గుడ్డలు లేక-కొందరిండ్లను దిరిగి-మోడువలె పని మాను వాడు గురువగునే = వేడుకను బహు శాంతవినయోపకారముల - జాడ యొరులకు జూపు - సద్గురుండేడి॥ యిదె గదా॥

౩. మారు పుట్టుకరీతి - దారి దెల్పగ లేక - తారుమారుగ జేయు వారి విధులన్ని = దూరముగ దొలగించి దురితంబు లణగించి - పారమార్థిక బుద్ధి-పట్టువడజేయు॥ నిదె గదా॥

౪. నీతి తెరవు జొరండి - నిత్యమ్ము మీరనుచు - నేతరిగ్ బోధింతురెంతేని గురువుల్ = పాతకము వీరిచే బాయునే తద్దోష-జాతభరుడౌ క్రీస్తు-చేతనగు గాక ॥యిదె గదా॥

౫. దేవ కోపాగ్ని పాత్రీభూతనరకోటి - గావ రక్తము జిం దగాజేసె నెవడో = దేవప్రియ కుమారుడౌ విభుండుదయా స్వభావుడాతని కంటె-బరుడు లేడనుటె॥ యిదె గదా॥

౬. ఏటి కోనేటి మున్నీటియెలనీటిలో - మాటిమాటికి మున్గ మడియునే యఘము = మేటియౌ కల్వరిమెట్ట యందున క్రీస్తు-దాటిగాజిందురక్తము చేత గాక॥ నిదె గదా॥

Christ the only way.

౮౮ కీర్తన.

క్రీస్తుగాక గతి లేదు.

రా—మధ్యమావతి. తా—త్రిపుట.

ఇక నేమి గతి యున్నది - మానవులార - యిక నేమి గతి యున్నది-పాపులకోస - మిక నేమి గతి యున్నది = ఒకడైన బుణ్యాత్ముడుర్వి లేడని ముందె ప్రకటించి దావీదు పల్కె-వేదమునందు॥ నిక నేమి॥

౧. ఇల రక్షకుడు లేకను - గొర్రెల మందలిల జెల్లచెదురాయెను = పులుల బోలిన దైవ- ములు గురువులు పెక్కు-గల రేల వారి సంగతి మంచిగతి గాదు॥ యిక నేమి॥

౨. దురితము లణగించను - బాపులనెల్ల దరిజేర్చి ప్రతికించను=బరమేశ్వరుడు తన - వరపుత్రుడగు క్రీస్తుని - ధరకంపెనయ్యేసు-శరణుజొరకయున్న॥ నికనేమి॥

The Gospel the gift of God.

౮౯ కీర్తన.

శుభవర్తమానము దేవ దత్తము.

రా—శంకరాభరణము. తా—అట.

దేవుడిచ్చిన దివ్యశాస్త్రమిదేను మనకో యన్నలారా=భావ శుద్ధిని జేయ ఘన శుభ - వర్తమానము దీని పేరు॥ దేవుడిచ్చిన॥

౧. భయముతో భక్తితో జదివిన - బ్రాపు క్రీస్తుడటంచు దెల్పును=దయామయుడగు దేవుడే మన తండ్రి యని బోధించునెల్లెడ॥ దేవుడిచ్చిన॥

౨. పాపముల మన్నింపు నొసగుం-బరిశుద్ధియె మదికి నిచ్చును = శాపంబు దొలగజేయు - సంతోషము-జూపు నాత్మకు॥ దేవుడిచ్చిన॥

3. సత్యశాంతములంకురించును - సత్క్రియా ఫలములును బొడమును-నిత్యజీవము గలుగుదానని - నిస్సందేహంబునుండును॥ దేవుడిచ్చిన॥

౪. ఈ సుమంగళ దివ్యశాస్త్రము - నిప్పుడే మీరనుసరించుడు = దోషంబులు వాసిమోక్షపు - త్రోవగోరిన వారెల్లను॥ దేవుడిచ్చిన॥

౧౦౬ శుభవర్తమాన ప్రకటన.

౫. పాపములలోనుండి విడువడ - బరమసుఖమని దలతురేని యు=దాపమార్పను లేచిరండి - త్వరగ గ్రీస్తుని శరణుజొందను॥ దేవుడిచ్చిన॥

౬. దురిత ఋణములు దీర్చ-మధ్య - స్థుండు గావలెనన్న వారలు = త్వరగ రండీ త్వరగ రండీ - వరదుడౌ క్రీస్తుకడకి పుడె॥ దేవుడిచ్చిన॥

౭. సాధు పౌరోహిత్య సహితుడ౯ - సద్గురుడ౯ - వెదుకెదర యేనియు - మోదమొప్పగ రండి రండి - మోక్షపతియగు క్రీస్తునొద్దికి॥ దేవుడిచ్చిన॥

౮. నిర్మలాంతఃకరణ సౌఖ్యము - నిజముగానిల వెదుకు వారలు = ధర్మచిత్తుండైనక్రీస్తుని - దరికి రండి రండి వేగము॥ దేవుడిచ్చిన॥

౯. మరణమునకై భయము పొందెడి - మానసము గలవారెల్లను = బరమ శాంతి యొసంగు క్రీస్తుని - పజ్జ డాయగ రండి వేవడి॥ దేవుడిచ్చిన॥

౧౦. మోక్ష రాజ్యము జేరగోరెడు-బుద్ధి గలిగిన వారెల్లను = రక్షకుండగు యేసునొద్దకు రండి రండి-విశ్వసించుచు॥ దేవుడిచ్చిన॥

The Gospel.

౯౦ కీర్తన.

శుభవర్తమానము.

రా—హరికాంభోజి. తా—ఆది.

దివపది శుభవర్తమానం - బవు కలుషులదొటన్ - దివ పద=భువి నదిమీకున్ - విధమదియేమన = నవతరణము విభు డొందెన్ - భూమిన్॥ దివపది॥

౧. రుధిరంబున మీరల దురితాళికిన్ - విధురత్వము నిచ్చిన మించెన్=విధ మెలమిగనగ - భరమగు మీఋణ - మధమము దీచెను - గా మీకుగా సమసె॥ దివపది॥

౨. మరి దేవుని కోపభరము నోచిరగల్ - వరిమెట్టను జిందెనురక్తం=బరముగ భయపడు-జనముల నాకడ-నెరసుఖ మొందుడు - నా వాక్యదా నొసంగె॥ దివపది॥

3. అతడక్కటికంబలరగ మీ యెడన్ - మతముంచును మో క్షమునందున్ = స్తుతి వినుచు వరలు - నశనము మీరల-కత మున నిచ్చును-దాబ్రోచు గొల్లవలె॥ దివపది॥

౪. నిరవహితమునం - బ్రతిరవమిచ్చెదున్ - వర రక్తము మి మ్ముల నేలున్=దొరలగయ జనుల-నుగ జగదీశున - కరమొన రించిన-యా గొర్రెపిల్లబ్రోచు॥ దివ పది॥

౫. విడువంబడు వారల గుమితో మనం - బెడలేకనపాడి హొసన్నా=విడరవణ మెసగు-దతముల సుశ్రుతి-నిడికొని పాడుద - మీశానునన్నహిమ॥ దివపది॥

Christ the only refuge.

౯౧ కీర్తన.

క్రీస్తు నామమే శరణము.

రా—శ్రీ. తా—అట.

వరనామమె శరణము శరణము-క్రీస్తు-వరనామమే శరణము శరణము॥

౧. పరమ భక్తవ్రాత - దురిత సంఘాత దు-స్తరవన జాతభీ-కరకీలియౌ క్రీస్తు॥ వరనామ॥

౨. సారహీన సం-సార పారావార = తారణ కారణ తరణియైన క్రీస్తు॥ వరనామ॥

౩. భేదలేమపుట-భేద నివాసుడై=యూదుల కులమున- బాదుకొన్న క్రీస్తు॥ వరనామ॥

౪. విత్తాదులను జాల-మత్తిల్లిజ్ఞానసం=పత్తిలేని నరకా-యత్తులకును గ్రీస్తు॥ వరనామ॥

౫. ఇలలో పాపపు మాన - వులనెల్ల మోక్షసం = కలితుల జేయగ శిలువనొందిన క్రీస్తు॥ వరనామ॥

౬. ఏచి యున్నట్టి - పిశాచభారపు కాడి = నాచి దుఖించెడు-నీచులకును గ్రీస్తు॥ వరనామ॥

౭. క్రూరమైన దేవ - తారాజి గొల్చి దు = ర్వార దుఃఖపదంబు - జేరు వారికి గ్రీస్తు॥ వరనామ॥

౮. కొల్లగాను పాప - మెల్లజేసి దాని=కుల్లములో దల్ల-డిల్లు వారికి గ్రీస్తు॥ వరనామ॥

౯. కపట సేవకులకు-నుపయోగించనిదై ని - ష్కపట భక్తుల కెల్ల-నపవర్గమిడు క్రీస్తు॥ వరనామ॥

౧౦. ఎక్కడజూచిన - దక్కువగానట్టి = చక్కని గుణముల - నిక్కమైన క్రీస్తు॥ వరనామ॥

The name of Jesus sweet.

౯౨ కీర్తన.

యేసునామము మధురము.

రా—మారువ. తా—అట.

యేసునామ - మెంతో మధురం - యేసు - నామ-మెంతో మధురం - యేసు=దోసములు మోసములు - నాశ మొనరించు ప్రభు॥ యేసు॥

౧. స్వాంతమునను - శాంతమిడును=చింతలను భ్రాంతులను- వింతలుగ ద్రుంచుప్రభు॥ యేసు॥

౨. నెమ్మినిండు - కమ్మియుండు=నమ్మికలు సొమ్ములుగ - ముమ్మరము జేయుప్రభు॥ యేసు॥

3. ప్రేమలెదుగు-క్షేమమొదవు=కామగుణ పామరత-లేమి చేరనీదు ప్రభు॥ యేసు॥

౪. మోక్షదశకు- సాక్ష్యమొసగు=నక్షయ సురక్షణకు- దక్షత వహించుప్రభు॥ యేసు॥

౫. శీలమతుల-పాలివేతల = దూలజనదోలి తన-జాలి కనపరుచుప్రభు॥ యేసు॥

౬. దరిద్రులపై - దాక్షి బలువై = సార కరుణారసపు-జేరు వలె బారుప్రభు॥ యేసు॥

Seek ye the Lord while he may be found.

౯౩ కీర్తన.

తక్షణముగా క్రీస్తుని శరణుగోరుట యుక్తమని.

రా—భైరవి. తా—ఆది.

ఓహోహోయి మా యన్నలారా- యుద్యోగింపండి=యిపుడే-త్రాహి త్రాహి యనుచు గ్రీస్తుని॥ దయనుగోరండి॥

౧. అంత్యదినమునాటి బాధ - లాలకించండి = నరక-ప్రాంత్యమునకు బోక మునుపే-ప్రభువును వేడండి॥ ఓహో॥

౨. మింటప్రభువు తేజోమయమా - మేఘారూఢుండై-యగ్ని - మంటలీను సింహాసనము - నంటి గూచుండు॥ ఓహోహోయి॥

3. అంధకారమగును సూర్యు-డాదినమునందు=కుముద-భాంధవుండు-మిగుల రక్తవర్ణము నొందు॥ ఓహోహోయి॥

౪. కడు భీతిగ సర్వసృష్టి - కంపింపుచునుండున్ = భూమి-కదలి యభ్రము తాపమున - కరిగి పోవుచుండున్॥ ఓహోహోయి॥

౫. నరకప్రచండాగ్నిగుండ-మరుదైగన్పడును=దాని - జొరక మరి యే తెరవు పాపా-త్ములకు గలుగును॥ ఓహోహోయి॥

౬. ప్రేమతో నడిగెదను ఓ నా - ప్రియబంధువులారా= మీర-లా మహాదినమందున దిరమై - యట నిలువంగలరు॥ ఓహోహోయి॥

౭. కామక్రోధ లోభమోహ - గర్వ గుణములను = మీరు-ప్రేమించి చేసితిరి గదరె-పెక్కు విధములను॥ ఓహోహోయి॥

౮. కల్లలాడుచుండి ప్రొద్దు-గడుపుచుంటిరే = యింక-చిల్లర వేల్పుల పూజ-సేయకుండరే॥ ఓహెూయి॥

౯. ప్రకటంబుగనైనా మరిగు - ప్తస్థలమందైన=సేయు-సకల క్రియలు ప్రభువుకెరుక సంపూర్ణముగాను॥ ఓహెూయి॥

౧౦. జాతి గోత్రమడుగబోడు - సర్వేశ్వరుండు = క్రియల - రీతి మనసుమాత్రమె విచా-రించు బ్రభువతడు॥ ఓహెూ॥

౧౧. క్షత్రియ బ్రాహ్మణ శూద్ర - చండాలులైనా = నరక-పాత్రులై తమతమ దోషముల - ఫలముల బొందుదురు॥ ఓహెూయి॥

౧౨. దేవుని కోపాగ్ని యెదుట - దృణ తుల్యులైన = పాపి-జీవులెల్ల నే యుత్తరవు-జెప్పగలరన్న॥ ఓహెూయి॥

౧౩. ఘోరమగు నీశాస్తినుంచి - కుశలము లేదన్న=మీరు-పారిపొండి పారిపొండి-బ్రతుకెక్కడనున్న॥ ఓహెూయి॥

౧౪. యెటు బోగలరిక దిక్కు మీ - కెవ్వరున్నారు = దైవ-పటుశాపాగ్ని తప్పించే యా-పాటి వారెవరు॥ ఓహెూయి॥

౧౫. గురునా లేక పౌరోహితుడా - మరి యే మునివరుడా = లేక - పెరవేల్పా మిమ్ముద్ధరింప ధరనెవ్వడు గలడు॥ ఓహెూయి॥

౧౬. వీరంత బహు దోషులు మిమ్మే - విధమున గాచెదరు= గుడ్డి-వారు గుడ్డివారికెట్లు-దారి జూపెదరు॥ ఓహెూయి॥

౧౭. యెవరు పుట్టిరెవరు మోసి - రీ భారమును = క్రీస్తు - డవతరించి వహించుకున్నాడనాథ బంధుండు॥ ఓహెూయి॥

Sinner! Ah why so thoughtless grown.

౯౪ కీర్తన.

పాపాత్ముని నిశ్చింత.

గా—మారువా. తా—ఆది

ఇంత నిశ్చింతగ నున్నావేమి - యహహ పాపాత్మ-
యింత నిశ్చింతగ నున్నావేమి = యంతము బొందుట కెందు
కింత య-త్యంత వేగమున-గంతులు వేయుదు॥ వింత॥

౧. నీ కర్త నెదిరించి పోవుటకు - నై నీవు భయము-లేక
నీ గుతెఱుగ నటువంటి = లోకములోనికి దాటుట కొర
కై-లోపించక సా-హసించుచున్నా॥ వింత॥

౨. దురితంపు వెర్రి యోజనలచే - నెచ్చెరిక పెచ్చు - పెరిగి
నిత్యమైనట్టి గతి = నరయ దిరస్కారము జేయుదువా - నర
వివేకమెడ-వదలిపోవగ॥ నింత॥

3. నరక ద్వారములో జొరవజేసి - దు - ర్భరత జ్వాలో-
త్కారములోకి ద్రోసుక పోయెదవా = సిరి జెలంగు సువి
శేష బోధగల-విరివియైన నెల-వుల లోపల నిలు॥ మింత॥

౪. పలుక పలుక తుదముట్టనట్టి - ని-ర్మలు నీ మరణపు-బలు
వైన వేదన మహిమల = నలవిలేని దయ గలిగిన దేవుం - డిల
లోపల బ్రక-టించుట గనుగొను॥ మింత॥

౫. ఘనమైన ప్రభు రక్షణమార్గమును-గైకొను క్రీస్తుని-
మనసారగను విశ్వసించు= మొనయు నరకబాధను దప్పించె
దు-పనిగని ధ్రువజీ-వనమున సుఖించు॥ మింత॥

The purifying word.

౯౫ కీర్తన.

క్రీస్తు వాక్యము పతితపావనమైనది.

రా—శంకరాభరణము.   తా—త్రిపుట.

వినరయ్యనరులార-విశ్వాసమున క్రీస్తు-వేదబోధ=పాప-మనుజులకెల్ల పా-వనజీవనము సేయు-వసుధమీద॥వినరయ్య॥

౧. పాపాత్ములను పశ్చా-త్తాపము పడుడంచు-ప్రభువు దెల్పెన్=దన్ను-దాపుగోరినవారి-కాపాడుటకు తానె-దైవమైయెన॥ వినరయ్య॥

౨. భారాక్రాంతులైన-పాపుల దనుజేర-బ్రభువు దెల్పెన=శ్రమలు-దూరంబుజేసి త-ద్దురితముల్ బాపి సం-తోషమివ్వన॥ వినరయ్య॥

౩. అనుమానించక నెవ్వ-రైనా వచ్చిన ద్రోయ-ననుచు బల్కెన=పెక్కు-మనుజుల కొరకు జీ-వనమియ్యనే వచ్చి-తనుచు దెల్పెన॥వినరయ్య॥

౪. సర్వాంతఃకరణతో-సర్వేశ్వరుని ప్రేమ సలుపనే పెన=నింక-నుర్విలో తనపోల్కె-నెరులను ప్రేమించ-నుక్తి దెల్పెన॥వినరయ్య॥

౫. తన శిష్యులకు నైక్య-తను ప్రేమించుట కాజ్ఞ-లొనర నిచ్చెన=నెంతో-ఘన సత్ప్రభువుకాళ్లు-గడిగి భక్తుల చోట-వినుతుడయ్యెన॥ వినరయ్య॥

None but Christ.

౯౬ కీర్తన.

క్రీస్తుతో సాటికి లోకము తుచ్ఛమైనది.

రా—మారువా. తా—అట.

ఏమిలేదుసుమీ జగములో నేసుని - ప్రేమసారము కన్నను - సోదరులార॥ యేమిలేదు॥ పామరంబేటికి వృధాకను-దామరలు మాయగనె చీకటి- యామనంబున నెల్ల సత్యము-గామిగని సర్వంబు విడువు॥ డేమిలేదు॥

౧. దార పుత్రాది బంధుశ్రేణిపై మమ - కారభావముజెందుచు-దద్విషయమై - కోరి దుఃఖములొందుచు - భ్రమగుందుచు=భూరి మాయాజాలబంధా - కారమిదియని దెలియకీ సం-సారమంతయు నాదినాదని- యూరకే చెడిపోవ నేటికి॥ యేమిలేదు॥

౨. ఈ దేహమునకు ప్రాణమునకు సంబంధ - మించుకైన గలదా-దేహాత్మలకు-భేదము గనవలదా - బుద్ధిగొనవలదా=ఆదినే దేహమున నాత్మ స- మాదరంబున నుండు నాతను - వీధరిత్రిని విడిచి చనునపు-డేదయామృత వార్ధిఁ-దిక్కగు॥ నేమిలేదు॥

3. జాయపుత్రోద్యాన గృహవిత్తాట్టాలక - సమవస్తుజాలములు-ప్రతిష్ఠాను - భూతివిధేయములు - నఖిల సంపదలు=నీయవనిలోపల సమర్పణ - జేయగాబడు గానియించుక-తోయమున గొనిపోవ శక్యము - లే యహో భ్రమనొంద నేటికి॥ యేమిలేదు॥

Christian comfort.

౯౭ కీర్తన.

క్రైస్తవ ఓదార్పు.

రా—ముఖారి. తా—చాపు.

భయము నొందకుము - క్రైస్తవ సహోదర యింక-
భయము నొందకుము = భయము నొందకుము హృదయ
వాసుడగు క్రీస్తు-దయ నీ తలపులెల్ల-రయముగ నెరవేర్చును॥
భయము॥

౧. దీవింపబడెదు- జగమునకిరుకౌ త్రోవజనునపుడు = భా
వజ్ఞానమువీడ - భయపు జీకటిగూడు - గావున మదినేసు-
భావింపగతిజేర్చును॥ భయము॥

౨. నీ యాత్మజూచి-కయ్యముసేయ డాయుపిశాచి - యా
యుద్ధమున నీవు - నమ్మికను డాల్బట్టు - నాయెడగ్రీస్తుస-హా
యుడై గెల్పించు॥ భయము॥

౩. జగము నిన్బట్టి-వెన్కకునీడ్చి పగదీరగట్టి = యెగతాళిగా
వించు - తెరిగి క్రీస్తునిసిల్వ - దగబట్టుమపుడు-నీ వగమాన్పి
విడిపించు॥ భయము॥

౪. కలుషజాలంబు-మాయా కీటకముల జాలంబు = గలబావి
నీయాత్మ గలియకుండగనేసు - దలపుమప్పుడు నింజేతంబట్టి
గాపాడు॥ భయము॥

౫. శ్రమ దండనముల - శిశు శిక్షించు జనకువిధముల = సమ
గూర్చును నీదేవు డమితప్రేమను గాంచి - యమలమౌ మతి
నోర్చును-మపుడు మేలిదునీకు॥ భయము॥

౾. కన నీదు చటుల - దుఃఖాదు లెట్లను వీడునటుల = గొన
దినమున న్యాయ-మును దీర్ఘాగా గ్రీస్తు - చను దెంచి నిత్య
జీవనకిరీటము నిచ్చు॥ భయము॥

Christ owned and sought.

౯౮ కీర్తన.

క్రీస్తు విశ్వాసునికి ప్రియము.

రా—హుసేని. తా—ఛాప్.

నన్నుగన్నయ్య రావే నా యేసు - నన్నుగన్నయ్య రావే
నా ప్రభువా॥ నన్నుగన్నయ్య॥

౧. ముందు నీపాదారవిందము - లందు నిశ్చలభక్తి ప్రేమ-
బొందికగా జేయరావే నా - డెందమానంద మనంతమై యు
ప్పొంగ॥ నన్నుగన్నయ్య॥

౨. హద్దులేనట్టి దురాశల - నవివేకినైగూడి యాడితి-మొద్దు
లతో నింక కూటమి = వద్దయ్య వద్దయ్య వద్దయ్యతండ్రి॥
నన్నుగన్నయ్య॥

3, కాలము పెక్కు గతించెను-గర్వాదు లెడదెగవాయెను=
యీ లోక మాయ సుఖేచ్ఛలు - చాలును చాలును చాలు
నో తండ్రి॥ నన్నుగన్నయ్య॥

౪. దారుణ సంసార వారిధి - దరిజూపి బ్రోవ నీకన్నను=
గారణగురువు లింకెవ్వరు = లేరయ్య లేరయ్య లేరయ్య
తండ్రి॥ నన్నుగన్నయ్య॥

౫. నా వంటి దుష్కర్మజీవుని - కేవలమగు నీదుపేర్మిని= దీవించి రక్షించ నిప్పుడే - రావయ్య రావయ్య రావయ్యతం డ్రి॥ నన్నుగన్నయ్య॥

Christ will never leave nor forsake.

౯౯ కీర్తన.

క్రీస్తు యెన్నటికి విడిచిపెట్టేవాడు కాడు.

రా—సావేరి. తా—ఆది.

ఎందుకె చింతించెదవు నా డెందమా నీకందమ = యిం దాక రక్షించెడు వాడికను నిన్ను విడువబోడు॥ యెందుకె॥

౧. తొల్లి నీవొనరించినట్టి-దోషమెంతో యరసి చూడు-చెల్ల చెదరై పరచేతరి - చెయ్యిచాపి పట్టినాడు - అల్లుకొనిన నీ దుర్గుణము - లణగద్రొక్కి వేసినాడు - తల్లడిల్లజేయు నీ శ- త్రువుల దరిమి బ్రోచినాడు = వల్లగాదన్నాడా నేడు-వద్దు సందేహములు వీడు॥ యెందుకె॥

౨. తలయెత్తరాని చోట-గళలిచ్చి నిలిపినాడు-పలుమారు నీ యక్కరలు - దెలిసి యందిచ్చినాడు- బలహీనమపుడు నీకు- నిర్భయమియ్య వచ్చెదువాడు = నెళవిప్పుడు లేదన్నాడా- నీతో యిక సరియన్నాడ॥ యెందుకె॥

3. ఒక్క నీ తలవెంట్రుకయైనా - నూడివడదని చెప్పెడు వాడు - దిక్కు నీకిక నేనేయని తన-దివ్యవాక్కుల దెలిపెడు వాడు - చిక్కులనుబెట్టెడు పగవారి - చేత నిను జిక్కింపని వాడు - నిక్కట్టుమెట్టుల దాటించుట - కిదుగో యని చెయి యిచ్చెడు వాడు= హక్కు లేదన్నాడ నేడు - అతమ నిను వెలి వేయబోడు॥ యెందుకె॥

౪. యేసు దన రక్తముతో నిన్ను - నెంచి ముందే గొనుకొ న్నాడు - దోసములు వెడలించు విమలా-త్ముండు నీ సాక్షిగ నున్నాడు - ఆశతో నీవు గొలిచే తండ్రి - యంతటాగాపై యున్నాడు - నీ సురక్షణ సేయువారు - నిను జుట్టియున్నా రెల్లపుడు = శేష రహితానంద మల్లదె - చేరువౌచున్నది సూ డుము॥ యెందుకె॥

Awake my soul stretch every nerve.

౧౦౦ కీర్తన.

విశ్వాసుడు తన సద్గతి తనకు ప్రేరేపించుకొనుట.

రా—ఆనందభైరవి. తా—త్రిపుట.

నాయాత్మ లే-డీకొనుమా ప్రతి-నరము సాచి వడిత్రోసు కపొమ్మా=శ్రీయుత నిత్యకిరీట పరగమనముల్ - నీ యంచిత భక్తి-నే గోరుచున్నవి॥ నాయాత్మ॥

౧. చుట్టునేటగు సాక్షుల సంచయము నిన్ను - జూచుచు న్నది గట్టిగ=మట్టిన యడుగుల మరిచిపోయి ముందు - న్నట్టి మార్గములోను-గట్టి బలముజేయు॥ నాయాత్మ॥

౨. పైనుండి నిన్ను బిలుచునది సంపూర్ణ - ప్రాణదాయి దేవవాక్యయ్యెం డెన్=వాని స్వహస్తమే నీ యాసక్తాక్షికి- బూని విజయ ధనమును జూపుచున్నది॥ నాయాత్మ॥

౩. ఆ ధనమనుపమ మహిమ కలితమై యుం - దొ సకల విజయ మాలాధరా = నాధాభరణములన్ని - మన్నైన తరిక్రొ త్త-యా ధగద్ధగిత ప్రభల్ గ్రక్కుచుండును॥ నాయాత్మ॥

౪. ప్రియరక్షకా నీవల్ల బ్రవేశించి - ప్రీతిగా నీ పరుగా రంభించితిఁ = జయ చిహ్నితుడనైనప్పుడు నా బిరుదుల-న్నియు నీ చరణసన్నిధిని సమర్పింతును॥ నా యాత్ర॥

Jehovah's love.

౧౦౧ కీర్తన.

యెహోవాయొక్క ప్రేమ.

రా—శంకరాభరణము. తా—ఆది.

యెహోవా నా మొరలాలించెను - దన - మహోదయను ననుగణించెను = అహర్నిశల దీనహీనుడగు నా - దు హాయ నెడు ధ్వని గ్రహించి మనిపెను॥ యెహోవా॥

౧. పిశాచికడిమి బడగొట్టెను - దన వశాన నను నిలువబెట్టెను=బ్రశాంత మధుర సువిశేష వాక్ఫల - నిశాంతమునజేర్చి సేదదీర్చెను॥ యెహోవా॥

౨. మదావళిముబోలు నా మతిఁ - దన ప్రదీప్త వాక్యాంకుశాహతిఁ=యథేచ్ఛలన్నిటి గురించి పాపపు - మొదల్ తుదల్ నరికి దరికి జేర్చెను॥ యెహోవా॥

౩. అనీతివస్త్ర మెడలించెను - యేసునాథు రక్తమునముంచెను=వినూత్న యత్నమెదనూని యెన్నడు - గనఁ వినఁ బ్రేమ నాకు జూపెను॥ యెహోవా॥

౪. విలాపములకు చెవినిచ్చెను - శ్రమ కలాపములకు సెలవిచ్చెను=శిలానగము పైకి లాగినను సుఖ - కళావళుల్ మనసులోన నిలిపెను॥ యెహోవా॥

౫. అగణ్యపాపి యనిద్రోయక-నన్ను గూర్చి తన సుతుని దాచక = దెగించి మృతికొప్పగించి పాపపు-నెగుల్ దిగుల్ సొగసుగా నణంచెను॥ యెహోవా॥

Rise my soul and stretch thy wings.

౧౦౨ కీర్తన.

ఆత్మను మోక్షమునకు ప్రేరేపించుకొనుట.

రా—కేదారగౌళ. తా—త్రిపుట.

లే నాయాత్మ నీదు ఱెక్కల్విరివిగా జాచి=దీని కంటెను పరంబౌ సం-దీప్త భాగము జూడ గనుగొను॥ లే నాయాత్మ॥

౧. తిరముగా నటువంటి వీటిని - దిగ విడిచి స్వస్థాన మగు నా-స్థిరపదము దిక్కునకులే చంద్రరవితారాదుల్ = మురువు చెడు వేగిరమె భూమియు - బొందు నాశము లేచి త్వరగా పరమపదమున సిద్ధపరచిన - సురుచిర స్థలములకు నేగుము॥ లే నాయాత్మ॥

౨. నదులు సంద్రము జేరనెక్కడ - మసలకనె తమత్రోవ నగ్నియు - వెదకు పైకెక్కుచును సూర్యుని బింబమును రెండుగ = దదుత్పత్తి స్థలికి బోవును - త్వరగనటువలె నాత్మయుం ద-ద్వదన వీక్షాలింగన సుఖా-స్పదపదస్థితికై చలించును॥ లే నాయాత్మ॥

౩. విడువుడీ దుఃఖము విడువుడీ - విదేశ స్థిత భక్తులార-కడు గెలుపు బొందుటకు ముంధరగా జొచ్చిపొండి = యొ

డయుడు సజయుడై మరలి మే-ఘోత్కరముపై వచ్చుమనక
గు-వడి సుప్రవేశంబు నిడుములు - విడు భువికి మోక్షంబు
మార్పగు॥ లే నాయాత్మ॥

I lay my sins on Jesus.

౧౦౩ కీర్తన.

క్రీస్తు సమస్తమునకు తన జనులకు భారకుడు.

రా—దర్బార్. తా—ఝాప్

దేవుని యమలతనా గొర్రెపిల్లగ-నగు యేసుక్రీస్తువు
తావున డాయగ॥ దేవుని॥

౧. నే పాపములు తేగ - నా పాపములు మోసి = శాప భార
మునుండి-పాపగమము రేచు॥ దేవుని॥

౨. నే శిక్షార్హత తేగ - నిశిత రక్తపు డాగు - లేశించియును
లేక-దా శోణితము గడుగు॥ దేవుని॥

౩. నా సమయము గాచు - నే సంపదల నెలవ = పాసించు
వారుజ-రాసించు నాయాత్మ॥ దేవుని॥

౪. నే దుఃఖములు తేగ - నాదు చింతాభరము = తద్దయు నెడ
బాపి-నా దుఃఖములు గాచు॥ దేవుని॥

౫. నన్నే నేను దేగ - దన తండ్రిశుద్ధ స - ద్వినయ స్నేహాది
సాదు-తనముల గోరించు॥ దేవుని॥

౬. పరలోక దూతల - పరమ గానము నేర్వ = వరులతో
స్తోత్రింప-జేరుదు నేనెపుడు॥ దేవుని॥

Just as I am without one plea.

౧౦౪ కీర్తన.

ఉన్నవిధముననే క్రీస్తు యొద్దికి రావడము.

రా—అసావేరి. తా—ఛాపు.

ఉన్నపాటున వచ్చు-చున్నాను నీ పాద-సన్నిధికో రక్ష కా=ఎన్నశక్యముగాని పాపము-లన్ని మోపుగ వీపుపైబడి-యున్నవిదె నడలేక తొట్రిలు-చున్నవాడను నన్ను దయ గను॥ ఉన్న॥

౧. కారుణ్య నిధి యేసు నా రక్షకా నీ శ-రీర రక్తము చిందుట=భూరి దయతో నన్ను నీ దరి-జేర రమ్మని బిలుచుటయు నిష్కారణపు నీ ప్రేమ యిది మరి - వేరె హేతువు లేదు నా యెడ॥ నున్న॥

౨. మసిబొగ్గు వలె నా మానసమెల్ల గప్పె దో-షసమూహములు మచ్చలై=యసితమగు ప్రతిడాగు తుడువను - గసటు గడిగి పవిత్రపరుచుము - నసువులిడు నీ రక్తమేయని-మసలకిప్పుడు సిలువనిదె గని॥ యున్న॥

౩. వెలపట బహు యుద్ధములు లోపటను భయము - గలిగె నెమ్మది దొలగెను=బలు విధములగు సందియంబుల - వలన పోరాటములచే నే-నలసి యిటునటు కొట్టబడి దు-ర్బలుడనై గాయములతో నిదె॥యున్న॥

౪. కడు బీదవాడనంధుడను దౌర్భాగ్యుడను - చెడిపోయి పడి యున్నాను-సుడినడిన నా మదికి స్వస్థత-చెడిన కనులకు దృష్టిభాగ్యము-బడయ వలసినవన్ని నీచే-బడయుటకు నా యొడయడా యిదె॥ యున్న॥

౫. నీ వాగ్దత్తము నమ్మి నీపైభారము పెట్టి-జీవ మార్గము గంటిని = గేవలంబగు ప్రేమచేతను - నీవు నన్ను క్షమించి చేకొని-భావశుద్ధి యొనర్చిన సంతో-షావసరముల నిడుదు వని యిదె॥ యున్న॥

౬. దరిలేని యానందకరమైన నీ ప్రేమ-తరమె వర్ణన జేయను = దెరవుకడ్డంబైన యన్నిటి విరుగగొట్టెను గాన నే నిపు - డరుదుగా నీవాడనవుటకు - మరి నిజము నీవాడనవు టకె॥ యున్న॥

Just as I am without one plea.

౧౦౫ కీర్తన.

ఉన్న విధముననే క్రీస్తు యొద్దకు రావడము.

రా—ముఖారి. తా—ఝాప్.

ఉన్నవిధమున నేనన్నిటి నెడసి - నిన్నె నసెదనన్నిట = నెన్నగ దేవుని యందున్న గొఱ్ఱె-గానుండు నేసు మహాను భావా॥ యున్నవి॥

౧. నన్ను నీవు రమ్మనిన వాడవనియును - నాజ్ఞ నేలువాడ నియును జనులకై-నీ వల్లనాకతము జిందెనను నదియు-గాక వేరా హేతుసాధకమని దలప-నేను నీ పరిశుద్ధ స్థలమున కే తెంచ-మరియునా యాత్మమునందలి యొకమచ్చ=నైన గాని నలుపు వదిలించుకొను వరకు - నీ కంటెనన్యము గనిపెట్ట జాలను॥ నున్నవి॥

౨. నీ రక్తములు శుద్ధి గావించుం బ్రతిదాగు - లని యంత కలహము తేకువలోపలన్ - బెరయెడం గయ్యంపు జడు పులు జడిపింప-బీదనై భాగ్యవిహీనుడై యంధుడై - సిరిమాన సోల్లాసమింక నా వలసిన-వన్ని నే వడయుదు నీ వల్ల - నని మరియు=నెరవ్వేందు నీదు వాగ్దత్తము దలపోసి - స్వీకరింతు వని నెరనమ్మకముతో॥ నున్నవి॥

౩. నా జేయు కడు పాతకముల దండనముల - నను వీడ్చి మనసునుంచక నన్ను క్షమనుంచి - నిజమైన మార్గము నొందించు పరిశుద్ధ - మొందించి సుఖమందు నిలుపుదువని యున్ - నా జెంద దగినదిగా నాకు దెలియని-నాదు మీది ప్రేమ-యాటంక రహితము=గాజెన్ను నొందుట నా యందు నీ సం-బంధము సంపూర్ణముగా నౌననియు॥ నున్నవి॥

Christ our pilot.

౧౦౮ కీర్తన.

క్రీస్తు భవాబ్ధి కాండారి.

రా—మారువా. తా—ఆది.

వెరవనేల సోదరులారా-భవ శరనిధి దాటుటకు=కరు ణామయ కాండారి తీరమున గలదు క్రీస్తు మనకు॥ వెరవ॥

౧. సకలంబాతడు చూడుండాతడు - సర్వశక్తియుతుడు= నికనాతని చరణంబు లూతజే-సుకొని వేగమే నడుదు॥ వెరవ॥

౨. తన లోహితపాతంబున జగమం - తయుగ్రయమొన రించెన్=ఘన దురితము శోధించక నా జీ-వన కర్తయు నయ్యెన్॥ వెరవ॥

3. అతడు వచ్చి ప్రేమతరిందీరము - నందు జేర్చి యుని చెర్=అతడొల్లడు ధనమేమియు - బ్రభువుభ - క్తినరసి దా టించున్॥ వెరవ॥

౪. క్షమనెక్కించును దానికరిత్రము - లమిత సత్యదయలగు ప్రభువే=యమితద్యుతిగా గొని చూపుచు దరి - నతడు నడు పు గాంచుడు సుఖతన్॥ వెరవ॥

౫. నానోరు నిండనందరమాక్రీస్తుని- పేర బరమ గానముజే సి=వారియధీనాల్పులమని సత్యము బంట్టరే ఖలచాతురివీడి॥ వెరవ॥

I love the Lord because he hath heard, &c.

116*th Psalm.*

౧౦౭ కీర్తన.

యెహోవాను స్నేహించుట.

రా—బిళహరి. తా—ఆది.

యెహోవాను-స్నేహింతును-సదాను-యెహోవాను= మహా దీనుడనగు నా శబ్దంబును-మరి నా ప్రార్థనయుం విని యుండుటను॥ యెహోవాను॥

౧ నా వైపున తన కర్ణమొగ్గి యు-న్నాడు గాన నా యా వజ్జీవము - నా విభు గూరిచి మొరబెట్టెదనే - నలవిగాని మృతిపాశము-లావరించియు-నవియైడేసు యాతనా వితతి గవిసె గరము = భావింపగ నశక్యమాశ్రమము - వ్యసనము బొందితిప్రతిపదంబు=నా వేళ యెహోవా నాయాత్మను- వే విడిపించుమటంచు నిన్ను-నే వేడుచునున్నానని నీ నా- మావళినిం గూరిచి యెలుగెత్తితిని॥ యెహోవాను॥

౨. కారుణ్య మునీతియుంగలవాడు-గానున్నాడు నిజమ్ము
గా-భూరి వాత్సల్యముచేనెప్పుడు-బొదలి యున్నాడు యె
హెూవా-కూరిమి సాత్వికులను గాపాడుచు - గొమరొప్పు
చునున్నాడు=నారయ నేనుగ్రుంగిపోయి యుంటి-నపుడు
నాకు సహాయము జేసెను=వారక నా యాత్మా నీ విశ్రా-
మస్థలికి దిరుగా బొమ్మేమన-సారెకు నీకుపకారము జేసెను-
సత్కారుణారస ధుర్యకటాక్షంబునను॥ యెహెూవాను॥

౩. మరి యెందుకంటివా నీవు నాయాత్మను-మరణంబునుం
చిన్ని సరగ నా కన్నులను కన్నీళ్ల సంగతినుంచిన్ని-పద
ముల-నెురుగుటనుంచిన్ని తప్పించితి యెహెూవాకు ముం
దర జీవము=ధరియించిన వారి లోకమందున-దిరుగుచునుం
దును పరమవిశ్వాస=భరితుడు గావున మాట్లాడితి శ్రమ-
బహుగా బొందితి నీ మానవులం- ధర సత్యులటంచును
జెప్పితి దం-దర నీ యుపకృతికి బ్రతిగ నేమియొనతుఁ॥
యెహెూవాను॥

౪. నేను రక్షాపాత్ర ధరియించి యెహెూ-వా నిర్మల
నామము గూర్చిఁ మ-హా నాదము జేయుదు భవదీయ స-
జ్జనులకెదుట నిప్పుడే-యా నిఖిలస్వామికి మ్రొక్కుబడుల-
నన్నిటిసమర్పణముజేయుదు=నా నిరవధికుని దృష్టికి ముం
దర-నాయన పరిశుద్ధ జనులమృతి జూడ=గా నమూల్యమై
యున్నది నిక్కము-గా నీ సేవకుడనై యుంటి-నైనను నీ
దాసీపుత్రుడను-నై యుంటిని నా బంధము లెడలించితివి॥
యెహెూవాను॥

౫. చారుతర పవిత్రస్తోత్ర బలులు-సాదరమున నీకర్పించి-
భూరిపాపభంగ సముద్ధామ - పూతభవన్నామముగూర్చియు-

దారారావము జేయుదు నీ సుం - దరమహా బంధుర ప్రా=
కారమ్ములలోనున్న యెరుసలే - మా రమణీయమా నీ మధ్య
మందునున్న = నారంగత్కరుణాభరణ సుభక్తావళికెదుట
నతనిమ్రొక్కబడుల - నే రాజిల్లగమీర నుతి - యింపుడు
జటులదురిత పటల తమోభాను॥ యెహోవాను॥

Good advice.

౧౦౮ కీర్తన.

మంచి బోధ.

రా—ముఖారి. తా—ఛాప్.

వద్దుమనస - బుద్ధికురచ=పెద్దలకు పెద్ద పరిశుద్ధుడగుక్రీస్తు
తన-ఖుద్దుననుదిద్దు సరిహద్దులను మీర బో॥ వద్దు॥

౧. చెడ్డతలపు - లడ్డి నిలుపు = మెడ్డెలకు నెడ్డెయగు గడ్డునై
తానునికి - మెడ్డుకొని దొడ్డప్రభు బిడ్డ వలె నడువుమిక॥
వద్దు॥

౨. నిందపాలు - బొందమేల=పొందుగన మందముగ ముందు
నీయందు వెలు - గొందు ప్రభు సుందర నిబంధనలు మరచి
పో॥ వద్దు॥

౩. ఆసపెట్టు - యేసుతట్టు = దోసములువాసి చన జేసినిను
మోసుకొను - దేశికుని దాసులకు దాసుడుగ నుండుమిక॥
వద్దు॥

౪. బెండుపడకు- నిందు విడకు=దండిగల తండ్రి యొడయం
డు యేసుండు నీ-యండగలిగి యుండుటను గుండె దిగులేల
యిక॥ వద్దు॥

౫. పట్టు విడకు-దిటము సెడకు=నెట్టుకొని ముట్టడిగ జుట్టుకొను కష్టముల-బిట్టు విడగొట్టు ప్రభుతట్టు కనిపెట్టుమిక॥ వద్దు॥

౬. మంచి గుణము-లెంచికొనుము=వంచనల మించిగర్వించు నీ దుర్భావము - ద్రుంచు ప్రభునొద్ద - గురియుంచి ప్రార్థించుమిక॥ వద్దు॥

Christ the only Refuge.

౧౦౯ కీర్తన.

క్రీస్తే మానవాశ్రయుడు.

రా—సెహనా. తా—ఝాప్.

నీ చరణములే నమ్మితి నమ్మితి నమ్మితి-నీ పాదములే బట్టితి బట్టితి బట్టితి॥

౧. దిక్కికనీవే చక్కగరావే=మిక్కిలి మ్రొక్కుదు మ్రొక్కుదు మ్రొక్కుదు॥ నీ చరణము॥

౨. ఐహిక సుఖము-నరసితి నిత్య=మహహ ద్రోహిని ద్రోహిని ద్రోహిని॥ నీ చరణము॥

౩. న్యాయముగాని-నా క్రియలన్ని=రోయుచు ద్రోయకు ద్రోయకు ద్రోయకు॥ నీ చరణము॥

౪. భావము మాచిన-నా వెత దీర్చిన=దేవర బ్రోవవె బ్రోవవె బ్రోవవె॥ నీ చరణము॥

౫. చంచలబుద్ధి - వంచన యెద్ది=యుంచక ద్రుంచవె ద్రుంచవె ద్రుంచవె॥ నీ చరణము॥

౬. చుట్టుకొని యున్న - శోధన లున్న = పట్టువిడ గొట్టవె గొట్టవె గొట్టవె॥ నీ చరణము॥

౭. నాచుపిశాచి - నరకుట గాచి=గాచుకొ దాచవె దాచవె దాచవె॥ నీ చరణము॥

౮. బలమెదలేని - పాపుడనని = బిలచెద బల్కవె వల్కవె వల్కవె॥ నీ చరణము॥

౯. నీరసుడనంచు - నీదయనుంచు=దరికి జేరితి జేరితి జేరితి॥ నీ చరణము॥

౧౦. కరుణదలంచి - శిరమిదె వంచి=శరణని దూరితి దూరితి దూరితి॥ నీ చరణము॥

౧౧ నేరము బాప - గూరిమి జూప=సారెకు గోరితి గోరితి గోరితి॥ నీ చరణము॥

౧౨. నీచుల బిల్చి - నిర్భయమిచ్చు = నీ చెయి దాచకు దాచకు దాచకు॥ నీ చరణము॥

౧౩. వాడుక యున్న-వరకృపయెన్న=నేడది చూపవె చూపవె చూపవె॥ నీ చరణము॥

౧౪. యేసుని తోటి - కెవ్వరు పాటి = దోసము బాపును బాపును బాపును॥ నీ చరణము॥

౧౫. నిస్తులప్రేమ - క్రీస్తుని నామ=సంస్తవ మివ్వరె యివ్వరె యివ్వరె॥ నీ చరణము॥

Jesus! at thy command, &c.

౧౧౦ కీర్తన.

సంపూర్ణ విధేయత.

రా—శంకరాభరణము. తా—ఆది.

నేనేసు నీ సెలవునను - మహా గాధము లోనికి తెగించి నాను=నానావిధ పా- పానవరత ని-ద్రానిరతాస్పద - నూన స్వదేశ - మే నీ నిమిత్త - మానిఖిలంబును - పోనిరసించియ-

హీన భక్తతతి-తో నీతోడ న-నూనానంద ని-దాన ముక్తిసం
స్థానము జేరుట - కై నడుపుచు ను - న్నాను నావడేం=దాన
మోదరసమాసగు మానుగ॥ నేనేసు॥

౧. ఉరుతర తరంగములు - విస్తర దుస్తర భీ - కర రత్నాకర
ములు-మరి ఝుంఝూవాతూలములు - శరముల పరంపర వలె
నున్న నేమి=దురితహిత క్రీ-స్తువు నా జ్ఞానము - వర కాండ
రిపువు-వాని సువాక్యం - బిరవుగ కంపసు - యిట్టి ప్రభువు
నా- భరమై యుండగ- ప్రతి తత్కష్టము - తిరస్కరించుచు-
దెగని యాపదను - పరి రక్షించగ • సురుచిర తద్బల - వర
వాక్సారము - వారము వారము = చిరభక్తిని జెచ్చెరమతి
నమ్మితి॥ నేనేసు॥

౨. కొండల బారులున్న - సుడిగోతులెంతో - మెండుగ నా
మార్గమునను-దండిగా నుండని స-ముద్దండ బలభుజాదండ
నిస్తులుడౌ క్రీస్తు=మండిత గుణమణి-మండను డాతడ- ఖండ
దయారస - కాసారము ని- త్యుండు సకల వ - స్తుప్రచయం
బుల-గండుమిగులు లో- కములు భరించిన- దండికాదు నా-
దండ జెలగి కా - పుండి స్వనేత్రమె - నిందు ప్రాపుగ- దం
డిగ నడుపగ - దరిజేరుదు నీ=గండములెల్లను- గడచి చల్లగా॥
నేనేసు॥

౩. సతత విశ్రామ దేశమును- కనుచున్నాను-గురుతర విశ్వా
సము చేను- అతిత్వరగతి నా యాత్ర - రెక్కలుఁ సాచినీ - పతి
యేసు కౌఁగిటిలోకి=హితమతివై నీ - వెగిరి పొమ్ము మా-
రుతములు సముద్ర - తతులను మరి యే - వెతలును బెట్టని-
విశ్రుత మోక్ష-స్థితి తీరముబొం-దిన నిటనెప్పుడు- తతమగు

నెమ్మది - తగ ఝుంఝూమా - రుతముగ భయ సంహతి లేకుం
దునె - హితముగ నాకెపు-డీవు సహాయము = చితముగ జే
యుచు చెంత జేచుకో॥ నే నేసు॥

౪. యేమంటే యీ నాశిరము - మీదను విరి-గే మహా ఘన
మైన-యా మారుతా సారముల-కంటే మోసమా- నా మంచి
నెమ్మదికి=నామనసున భయ - మో పరమసము - ద్దామ మారు
తమ-దయచేసి దిగువ-నేమియున్నదో యింతయున్ విడిచి-
నా మర్యాదా - ధామ మోక్షమున-కై నీదగు మే-లౌ విసరు
నవే-యా మాచాపలు - నన్నినిండి యీ భౌమలోక పా-ప
ములు విడిచి నా = క్షేమపు రేవున జేరుదు ముదమున॥
నే నేసు॥

Christ the giver of true Peace.

౧౧౧ కీర్తన.

మనసుకు నిజమైన నెమ్మది యిచ్చేవాడు క్రీస్తుడు.

రా—ఎరుకుల కాంభోజి. తా—ఛాప్.

మనసు నెమ్మది లేని మహి సర్వ సంపదల - ఘనమేమి
యన్నలారా= ధనము వెయికోట్లున్న - ధరయెల్ల గలిగినను-
దన మనోవ్యాధి శాంతము సేయ గలవే॥ మనసు॥

౧. తనువు బైటికి చక్కదనముతో-వస్త్ర కాంచన- భూషణ
ముల వెలుగున్ = అనిశంబు కామాదులారుదయ్యంబులకు-
నునికైన యొక బిలముతనలోననుండున్॥ మనసు॥

౨. నరకోటి వెనుకముందర గొల్చి చనుదేర - కరినెక్కు
ధరణి పతికిన్=దరిలేని పెక్కు చింతల చేత కంట ని-ద్దుర
లేక నిట్టూర్పుతో రేలుగడుపున్॥ మనసు॥

౩. వెలికి దొడ్డ సమాధి-తెలుపు గోడనుబోలి-కళలచేబొంగి యుండున్=బెలుచబాతిన కుళ్లు పీన్గు దుర్గంధంబు-వలెను జెడ్డ దురాశదలపులోనుండున్॥ మనసు॥

౪. సుజన క్రైస్తవగోష్ఠి శుభసమాచారవాక్షిజతత్వబోధదెలిసి=వృజనహరమగు క్రీస్తు మృతిపుణ్యనామంబు - భజియింప మదికి నిమ్మళమబ్బుగాక॥ మనసు॥

True peace of mind the greatest blessing.

౧౧౨ కీర్తన.

మనస్సునకు నిజమైన నెమ్మదే ముఖ్యభాగ్యము.

రా—సౌరాష్ట్ర. తా—ఆది.

మనసానందము బొందుటకన్నను - మరి యే భాగ్యము గలదన్న=అనుమానములిక నఖిలసుఖంబులు - దినమొకగడె కొక తీరై యుండును॥ మనసా॥

౧. దిటముగ బ్రార్థన - యను ఖడ్గము గని - దిరుగు పిశాచము వెరచన్న=పటు దీప్తులు గలప్రభుశాస్త్రోక్తులు - బహుసంశయ పంకమునింకించును॥ మనసా॥

౨. సాధు జనోత్తమ క్రైస్తవ సంగతి - సమకూడిన మేలౌనన్న=శోధనలన్నిటి స్థిరముగ నోర్చెడి - శుభమతికన్నను సుఖమేమున్నది॥ మనసా॥

౩. తనువున తానను వానికి దురితము - దగిలెడు విధిగనవలెనన్న=ఒనరగ క్రీస్తుని వధ్యస్తంభము - గని విశ్వాసముగట్టిగ బెంచిన॥ మనసా॥

౪. క్షమయును స్నేహము ప్రభుకడనేర్చిన - శత్రువులిక భువి లేరన్న=సమదృష్టి జగజ్జనుల గనుంగొను - సత్క్రైస్తవులకు సాధనమనదగు॥ మనసా॥

౫. పరమ దయానిధి క్రీస్తుని బలమున - పాప భరంబులు విడునన్న = పరిశుద్ధాత్ముని - బంధుత్వంబున - నరమర చీకటులన్నియు దొలగును॥ మనసా॥

None like Christ.

౧౧౩ కీర్తన.

క్రీస్తు సాటిలేనివాడు.

రా—ఆహిరి. తా—ఛాప్.

యేసువంటి ప్రియబంధుడు నాకిక - నిహపరములలో లేడన్న=ఆప్తులైన నిజభక్తుల మదికది- యనుభవ గోచరమెప్పుడన్న॥ యేసువంటి॥

౧. ఊరుపేరు పరువులు మరువులుమరి - యూడగొట్టబడినన్ గాని=గూరిమితో క్రీస్తుడు మాకుండిన-గొదువ రాదు గొప్పపోదు॥ యేసువంటి॥

౨. ఆడికలు తిరస్కారంబులు మా - కవమానములున్నన్ గాని=తోడుక్రీస్తుడు మాకుండిన - ధృతివీడబోము వాడిపోము॥ యేసువంటి॥

౩. తగ్గుపాటులును సిగ్గుపాటులును మా - తలమీదనువ్రాలిన గాని=దగ్గిర మా పాలిట ప్రభువుండన్ - సిగ్గున బొందము తగ్గున గుందము॥ యేసువంటి॥

౪. ఎన్నెన్నో శోధన బాధలు సెల - రేగి మనల చుట్టిన యపుడు=కన్నతండ్రివలె నోదార్చుచు దన- ఘన వాగ్బలమున దునుమును వాటిని॥ యేసువంటి॥

౫. మనసు కుంగి బలు చింతలచే - మట్టబడిన వేళ మాకు= దన వాగ్దత్తములను చేతుల లే - వనెత్తి యెంతో సంతసమొసగును॥ యేసువంటి॥

౬. తల్లిదండ్రులు విడిచిన గాని-తాను వదలడెపుడు మనల= నల్లమెత్తి పిలిచే వేళ - నోహో యనుచు దరికివచ్చు॥ యేసువంటి॥

౭. అతడుండని పరమండలము మది-యక్కర కగపడదు= క్షితి నాతడు మా మతిని వసించిన-న తుల్య సౌఖ్యంబదియే మోక్షము॥ యేసువంటి॥

World not to be compared to Christ.

౧౧౪ కీర్తన.

లోకము క్రీస్తుకు సాటిరాదు.

రా—మారువా. తా—అట.

లోకపువారెల్ల లోకువ జూచిన-లోపము నీకేమిటే= ప్రాకటముగ క్రీస్తు పతితపావనమూర్తి-నీ కోసమై ముక్తి నిలయము గట్టెంగ॥ లోకపు॥

౧. దరిలేని దురిత దు- స్తర పారావారము - దాటించువారెవ్వరు - భీకరమైన-నరకాజ్ఞ బెట్టు బంధుర దేవకోపాగ్ని-మరలించువారెవ్వరు - చంచల బుద్ధి-స్థిరపరిచి పరమార్థ-మెరిగించి చిరముక్తి గురిదెల్పువారెవ్వరు - యీ ధరలోన=

నరరూపుదాల్చి నీ కొరకై జీవనమిచ్చు - కరుణాబ్ధి క్రీస్తు
డు-వరదుడై యుండంగ॥ లోకప్ర॥

౨. మాటిమాటికి పాప - మార్గమున జనుచుండే - మది
ద్రిప్పువారెవ్వరు - సైతానుని-తాటించి మరివాని కేటించి-
యభయ హ - స్తము నిచ్చువారెవ్వరు-మృత్యువుముల్లు-మీ
టించి సుఖమాత్మ - నాటించి తన యోర్మి - చాటించువారెవ్వ
రు - యెరుసలేము = బైట కల్వరి మెట్ట-పై మేను బలిబెట్టు
మేటి క్రీస్తుని నామా-మృతము నీ కుండంగ॥ లోకప్ర॥

౩ హృదయ సంతాప దుః - ఖ దురంతమగు చింత - ల్వది
లించువారెవ్వరు - నెమ్మది నిచ్చి-పదిలముతో మోక్ష - పద
మిదిగో యంచు-పదమనువారెవ్వరు-యెన్నడు నిన్ను - వదిలి
వెయ్యమంచు - మృదు వాక్యములు దెల్పి - ముదమిచ్చువా
రెవ్వరు - యింకొకనాడు=సదయుడై క్రీస్తుడు - జనుదెంచి
నిను ముక్తి-సదనస్థునిగ-జేయు శాస్త్రోక్తమిటులుండ॥లోక॥

God being ours we shall not want.

౧౧౫ కీర్తన.

దేవుడు మనవాడై యుండగా మనకు కొదువలేదని.

రా—నవరోజు. తా—ఆది.

యెహోవా మా తండ్రిగాడ-యేసుడు మా యన్న
గాడ=మహిమ గల శుద్ధాత్మయిట్టి-వరుసదెలిపెం గద మా
తోడ॥ యెహోవా॥

౧. మోక్షనగరి మా పుట్టిల్లు - ముఖ్యదూతల్ మా స్నేహి
తులు = సాక్షాత్కారమై యున్నపుడు - లక్ష్యపెట్టమిహ
బాధలకు॥ యెహోవా॥

౨. అబ్రాహాము దావీదు మొదలై - నట్టి వరభక్తాగ్రేసరులు=శుభ్రముగ మా చుట్టాలైనన్ - సుఖములిక మాకేమి కొదువ॥ యెహోవా॥

౩. పేతురాది సకలాపోస్తుల్ - ప్రేమగల మా నిజ కూటస్థుల్ = ఆది సభలో మేమున్నపుడు - మోదములు మాకేమి వెలితి॥ యెహోవా॥

౪. తనువు బలి పెట్టెను మా యన్న-తప్పుల్విడగొట్టెను మా తండ్రి=మనసులో సాక్ష్యమిట్లున్న - మనుజులెట్లన్నను - మాకేమి॥ యెహోవా॥

౫. పరమ విభు జీవగ్రంథములో-ప్రభుని రక్తాక్షర ముద్రితమై=చిరముగానుండుమా పేరు - చెరుపు బెట్టెడు వారింకెవరు॥ యెహోవా॥

౬. కరములతోనంటరాని - కన్నులకు గోచరముగాని= పరమఫలము మాకున్నపుడు - సరకుగొనమిక్కడి లేములకు॥ యెహోవా॥

Forsaking the world.

౧౧౬ కీర్తన.

లోకమును త్యజించుట.

రా—బిళహరి. తా—త్రిపుట.

పోపొమ్ము ఓ లోకమ-చాలికచాలు-నీ పొందు మేమెల్లము = పాపేచ్ఛలున్నంత-సేపు నోపగరాని - వేపాట్లు బెడితివి-యీపట్లనను వీడి॥ పోపొమ్ము॥

౧. సకలేంద్రియ వ్యాప్తులు-నీ సేవ - బాయక సేయుదివసములు=యిక దీరిపోయెభ్రా-మికము జూపకుమిపుడు-ప్రకటముగా క్రీస్తు పదభక్తి మాకబ్బె॥ పోపొమ్ము॥

౨. నీ రాజు బహుమానము-గంటిమి ఘోర-నరకాంబుధి తీరము=దారి దొలగి నిన్ను-జేరి దుఃఖముల వే-సారి తిప్పుడు క్రీస్తు-సదయుడై నను బిల్చె॥ పోపొమ్ము॥

౩. ఎర జూపి బలు మీనము-బట్టెడు వాని-కరణి వస్తుల రూపము=భూరి జూపి లోభము - బుట్టించి నను బట్టి - బరి మాచితివి యింక మరి యేమున్నది చాలు॥ పోపొమ్ము॥

౪. ఎండమావుల తేటలు-నీవిచ్చేటి-దండైన యిహ సుఖము లు=కండ గర్వముచే నీ-యండ జేరితి గాని-నిందు నెమ్మది దయా-నిధిక్రీస్తుడిపుడిచ్చు॥ పోపొమ్ము॥

Christ the good Shepherd.

౧౧౭ కీర్తన.

క్రీస్తు గొర్రెలయొక్క యుత్తమ కాపరి.

రా—పంతువరాళి. తా—ఝాప్.

ఇదుగో గొర్రెల కాపరి-సోదరులారా-ఇదుగో గొర్రెల కాపరి=కడగాన రాని కారడవిలో నలసట-బడెడు గొర్రెల ను-పేరిడి బిల్చి రక్షించు॥ నిదుగో॥

౧. చెదిరిపోయిన గొర్రెనై-దొడ్డికి బోవ మదము లేనివా డనై=మృదు మధురంపు నినాదమాలించక కర్త-కొదిగియుం డగ మూఢ-హృదయుడనైతిని॥ ఇదుగో॥

౨. దూరంబునకు బోతిని-జనకుని కృపాసారంబు గొననైతి ని=కారు మూర్ఖపు పిల్లగా సంచరించి నా-కూరిమియిలు బాసి-దారి దొలగిపోతి॥ ఇదిగో॥

౩. తనదు గొఱ్ఱెను జూచెను-బోయడు తండ్రి తన శిశువును గాంచెను=కనికరమెదంలో నిండిన వారలై నన్ను-వనగిరి కట కాదు-లను వెంబడించిరి॥ ఇదుగో॥

౪. ప్రాణావసరమప్పుడు-యేకాకినై-క్షీణించి యున్నప్పుడు=త్రాణాధారమగు నెనరు త్రాళ్లతో ననుగట్టి-నాణెంబుగా దెచ్చి-నన్ను రక్షించెను॥ ఇదుగో॥

౫. చెడుగు మెకముల వల్లను-బాధలనొంది-కడు మలినమై యుండను=కడిగి గాయములన్ని గట్టి శుభ్రముచేసి-తడయక నా యింట-నిడి నెమ్మది యొసంగె॥ నిదుగో॥

౬. ప్రభు యేసు నా బోయడు-యితడె భూమి-నభము లేలెడి రాయడు=శుభమైన తన దివ్య శోణితమొసగి య-విభుడు ప్రేమించి దీ-వించి స్వస్థము జేసె॥నిదుగో॥

౭. నన్ను దొడ్డిని బెట్టెను-పోయిన గొఱ్ఱె-నెన్ను వెదకిపట్టెను = సన్నంపు పచ్చికయును జీవనపూట-లున్న గల్గెడి చోట్ల-నన్నుంచి రక్షించె॥ నిదుగో॥

౮. నేను మూఖ౯పు గొఱ్ఱెనై-లోబడకుంటి-మానసమున వెఱ్ఱినై=పూని యిప్పుడు కాచేవాని శబ్దము ప్రేమ-తో నాలింపుచు దొడ్డి-నానందముననుందు॥ నిదుగో॥

౯. చెడ్డ బిడ్డనై యుంటిని-యిటునటు బోవ-నెడ్డెతనము గొంటిని=మెడ్డులేకిపుడు ప్రేమింతు నాప్రియజనకు-దొడ్డ శబ్దము వాంఛిం-తును ముక్తి నిలయంబు॥ ఇదుగో॥

Christ the good Shepherd.

౧౧౮ కీర్తన.

క్రీస్తు గొఱ్ఱెల యుత్తమ కాపరి.

రా—ఝంఝోటీ. తా—ఆది

గొల్లబోయఁడు - యేసు - గొల్లబోయఁడు = గొల్లబోయఁడు-యేసు గొల్లబోయఁడు॥

౧. ఆయన కౌఁగిట - నాయెద జేరఁగ=నయిన మనకుఁగ-భయమదేల॥ గొల్ల॥

౨. కోరికలన్నియు - గూరుచు - మనకత = డరిగెదమతనిఁగ-సారిదిగలయఁగ॥ గొల్ల॥

౩. ఎండలనెండిన - యడవులకైనను=బొడుపులువైనఁగ-నడుతమతఁడై॥ గొల్ల॥

౪. వీందము తద్ధ్వని-అందపు పలుకులు = తదుదితములు సానందమతిగాఁగ॥ గొల్ల॥

౫. గద్దించిన నెలు-గందరికాతని=యది మృధుగా ద-త్పదము మనదె॥ గొల్ల॥

౬. గొఱ్ఱెల కతమై - గరుణించె నసృ=గ్ధారలనతడా-దరము లెసగఁగ॥ గొల్ల॥

౭. ఆయన చిందిన - యా యసృజంబుల=నాయవులార్తిఁగ-మెయి వహించుఁగ॥ గొల్ల॥

౮. మరియును గురుతుల - మెరసెదు నాయవు=లారసి యతఁడై-గరుణననుపఁగ॥ గొల్ల॥

౯. ఆతని భుజముల - నాతతముగ పా = లితులగుమనకున్-
భీతిహతమాన్॥ గొల్ల॥

౧౦. తోడేళ్లకు నెన - తోడులమయినను = గడునాకలితో-బిడి
యములతోన్॥ గొల్ల॥

౧౧. నర మాంద్యమ్ముల-నెర యంధత గల = మరణపులోవన్-
మరలనైనన్॥ గొల్ల॥

౧౨. బిడియము కీడుల - బడయము క్రీస్తువు = నడుపుట వల
నన్-గడగి మనలన్॥ గొల్ల॥

౧౩. వెలయు సమాధుల - విలపించిన మన - మిల జయమెల
మిన్-వెల్లికొనునాన్॥ గొల్ల॥

Delighting in Christ.

౧౧౯ కీర్తన.

క్రీస్తుయందు ఆనందించుట.

రా—అసావేరి. తా—త్రిపుట.

మా యేసుక్రీస్తుని మరుగు గల్గెనురా=నా యాత్మ ఘనరక్షా
నగముకెక్కెనురా॥ మా యేసు॥

౧. ముందు నాలో పాపములు జూడబడెరా-డెండము తాన
న్నిటిని యొప్పుకొనెర=అందుకై బలుదుఃఖ మాత్మజెందె
నుర-సందేహములు వీడు-జాడగన్గొనెరా॥ మా యేసు॥

౨. సువిశేషబోధ నా - చెవులాలించెనురా = యవివేక శా
స్త్రోక్తులంటు వీడెనురా = నవస త్క్రైస్తవగోష్ఠి - భువినాక
బ్బెనురా-వివిధములగు వేల్పు-ల్విషమైరిగదర॥ మా యేసు॥

౩. రాగద్వేషములసం-భ్రమ మెల్లజెడెరా-మూగి బొమ్మలు పాదముల ద్రొక్కబడెరా=యోగ మార్గములన్ని-యోటి కుండలురా-సాగుపాపపుబుద్ధి చతికిల్లబడెరా॥ మా యేసు॥

౪. బాధ గురువుల మోము-ల్బహులజ్జ బడెరా-గాధ మంత్రములన్ని-కడగండ్లై చెడెరా=శోధించి నాయాత్మ-శుద్ధిగోరను రా-సాధించి ప్రభుక్రీస్తు-శరణుజొచ్చెనురా॥ మా యేసు॥

౫. మతిలోని లోతుమ-ర్మము గానబడెరా-మితిలేని ఘన పాప-మే నిండుకొనెరా=హితముగ తన జీవ-మిచ్చె క్రీస్తుడురా-మృతి రక్తమునపాప-వితతిగొట్టెనురా॥ మా యేసు॥

౬. కులగోత్రములబుద్ధి - కుటిలంబు దెగెరా - బలవత్పిశాచ శృం-ఖళముదిరిగెరా=సిలువ మోసిన వాని చిరసౌఖ్యోన్నతి రా-నెళవుగ నాలోన-నిలిచి యున్నదిరా॥ మా యేసు॥

౭. తన పోల్కె మెరుల గ-న్గొన ప్రేమయ్యెనురా - మనసు దేవునికి యర్పణసేయబడెరా-ఘనకృప శాంతులు-గొనెను నెమ్మదిరా - మనసు మార్పడిమోక్ష - మహిమ గన్గొనెరా॥ మా యేసు॥

Meditation on Christ.

౧౨౦ కీర్తన.

క్రీస్తును గురించిన ధ్యానము.

రా—సారంగ. తా—ఆది.

క్రీస్తువారిని దలచవె - పాపపు మనస-క్రీస్తువారిని దలచవే=నిస్తులతర పరవస్తువతని సరి-వస్తువు లేదు సమస్తంబతడని॥ క్రీస్తువారిని॥

౧౪౨ క్రైస్తవజీవనము.

౧. ఎందుకె సేసెదవు విలంబనము - మిధ్యాకార్యముల పొందు-విడువవె వ్యర్థవిడంబనము = నందరికొరకు పొందు-మీర నీ లోకమందు - జగతి నాధుండింపొందు - మనుజావ తారమందు - వెలుగొంది యవని యందు - బాపములుత్పాత నమొందు-నట్లుగా జేసె=నెందుకె వాదమతని పొందు-విడు వకె మనస॥ క్రీస్తువారిని॥

౨. ఘోరాంధకారము లోపలను - నాప్రాణమున్న - చేరి యున్నట్టి కాలమునను=నెల్ల పాపాత్ములేరీ-తిఘోర కలు షవారి-ధమణిగిరట్లు నేరీ-తి డప్పియిటనట గోరి - దిరుగుచు దగిన దారి-జూడక నిద్రగూరి - నట్లుంటి నికనా=దారిబో వక క్రీస్తువారి-జేరవె మనస॥ క్రీస్తువారిని॥

3. జలజ గర్భాది దేవతలును-దేవియు గురుడ-ఖిల పుణ్యా త్మకులు స్నానములును = దానములు యజ్ఞంబులును-మంత్ర ములు తంత్రములును - జపములును తపంబులును - సర్వంబు బంధములును - బొందు నా ప్రాణమున ను - ద్ధరింప జాలవి లను-రక్షింపసమ=ర్థులు నేసుకన్న నెవరాతలను-లేరె వెూ మనస॥ క్రీస్తువారిని॥

౪. కల్లమార్గమున భ్రమయ నేలె - నిరర్థకంబవియెల్ల- జేసితే నేమి మేలె = భూ ద్యో పాతాళములెల్ల-నా పుణ్యుడె విలసిల్ల - నిర్మించెనతడె యెల్ల - జీవుల జీవనములెల్ల - నిచ్చి రక్షించునెల్ల - కాలంబ క్రీస్తువల్ల - భక్త్వమున నతని సల్ల=లిత మృతినాశ్రయమై-జెల్ల జేసుకొ మనస॥ క్రీస్తువారిని॥

౫. రాగ ద్వేషాభిమానములను-పాప పుణ్యములు-త్యాగము జేసి యిష్టములను = వర్జించి ఘన వైరాగి - నగుచు సం త్రాణోద్యోగి-యా క్రీస్తు నామమే గీ - తించుపుచు ప్రేమ

భాగీ-యా తన్మృతికిని బలమీగి-నిశ్శంక స్వర్గభోగి-నై
సుఖమొందెద నట్లాగీవు నడువుమింక-జాగేల జేతువు
మనస॥ క్రీస్తువారిని॥

౬. ఘనమైన యీ శుభవార్తలెల్ల-నిదియె సద్ధర్మ-మని
హితమగు మార్గంబై జెల్ల=పాపపుమనస వినవె-యెల్లను మి
థ్యలు తక్కినవి-మాయావర్జితమై మనవె-మృతిపర్యంతం
బాతని వి-శ్వాసంబును గైకొనవె-తుద దత్కృపను సజీవని
వై=పరమంబయిన యశం-బున వేడ్కనలరెదు మనస॥
క్రీస్తువారిని॥

God moves in a mysterious way.

౧౨౧ కీర్తన.

దేవుడు అద్భుత వర్తనుడు.

రా—కల్యాణి. తా—ఆది.

దేవుడు వింతగా వర్తించెడు-దివ్య దయాస్వభావుడు=
యీ వసుమతి తన యద్భుతముల నటి-యింప జేయునెడ-
సొంపు పెంపుతో॥ దేవుడు॥

౧. తన పాదములు సము-ద్రమునందు స్థాపించి-ఘన
ఝంఝూవాతారూఢత్వ-కలితుడై యుండు=తన నైపు
ణ్యమనే యగా-ధంపు గనులందున-దనరు తేజోమయో
ద్యోగ రా-శినిడి సర్వేశమనము జరిగించు॥ దేవుడు॥

౨. గురుతర భయభక్తాగ్రే-సరులార నవధైర్యము-దొరి
కించుకొనుడి అతి భీ-కర మేఘముల్ భరిత కృపారస
గ-భము లవుచునుండి మీ-శిరస్సుల మీద నాశీర్వాద
ములు వర్షించును॥ దేవుడు॥

3. మన కర్త సత్యవివేకమున నెంచక తత్కృప - గొన
నాతని విశ్వాసమున గొల్వుడి=తను భీమదృష్టి వలెనే-కను
పించు బాలనమ్ము - వెనుకన్ స్మితయుత వ - దనమును దాచి
యుండు॥ దేవుడు॥

౪. అతని యత్నములు - బ్రతి ఘటికను విక - సితములౌచు
జె - చ్చెరను ఫలించున్ = అతి తిక్తంపు మొగ్గైనప్పంటికిన్-
బ్రతిలేని మధురంపు-ఫలమై చెన్నొందుచుండు॥ దేవుడు॥

౫. నిక్కముగా దప్పి-నిర్విశ్వాసాంధ- మెక్కటితత్క్రియ-
లెల్లన్ వ్యర్థముగ = దిక్కు గనక శో - ధించును దేవుడె-
చక్కని తన యాలోచన నదియు తేటపరుచును॥ దేవుడు॥

Marriage sanctified.

౧౨౨ కీర్తన.

వివాహ పరిశుద్ధి.

రా—మారువా తా—అట.

వినరె దంపతులార - విజ్ఞానులై మీ మి - థునమెన్న
డును భిన్న-మనుకోకుడీ=ఘనతరమతి సర్వ-కర్మ సాధన
ముల-ననుకూలమతి నెక్కులై సంచరించుడి॥ వినరె॥

౧. నరనారులరయ ని - ద్దరుగారనుచు దివ్య - తరధర్మశాస్త్ర
పద్ధతి దెల్పును = సరవితో నాధర్మశాస్త్రానుసరణమై - ధర
నిద్దరికి బంధుత్వము గూడగల్గెను = అరయ నిది కారణము
గా-నిద్దరును నేకాలోచనత సం - సరణ కర్మము నడుపుడా
యీ-శ్వరుని కడు చిత్తమును నిల్పుచు॥ వినరె॥

౨. అనయము పాన భో - జనముఖ కర్మాదు - లను తుల్య భాగైక ధర్ములగుచు = అనుకూలులై యిద్దరును నేకమతి నీశ్వరుని ప్రార్థనము జేయ-జన సతముగలయుచు=ఘనుని క్రీస్తుని యాశ్రయించి సు-ఖమున భవనీరధి తరించెద-రన యమిట భావంబులొక్క-టి-గను నటింపుడు మీరలొకరై॥ వినరె॥

౩. తలిదండ్రులను సహో - దరులనెల్ల నింక - కల బాంధవుల విడువగా వచ్చును = తెలియగా పతికి ప - త్నికిగల్గు సంబంధ - మిల దొలగింపగ - గలరె భిన్నముగాను = తలచి చూడుడి మీ వివాహో - త్తరమునను పరులందు భావము-గలుగు నా యన్యోన్య మొకరొ - క్క-రిని ప్రేమింపుండ భేదత॥ వినరె॥

God's blessing sought on marriage.

౧౨౩ కీర్తన.

వివాహమునకు దేవాశీర్వాదము కోరుకొనుట.

రా—సురట్.   తా—ఆది.

కోరుకొని యున్నాము-యేసుప్రభూ - కోరుకొని యున్నాము=సార కల్యాణగుణమణి-సన్నిధి నీ సన్నిధిని॥ కోరుకొని॥

౧. చారు వివాహో - త్సవము ఘనముగ జేయ - తిరుగా దర్శనమిచ్చితిరి గనుక=కూరిమితో నిదుగో యీ పెండ్లికి మాకు - గారాపు చుట్టముగా ని-న్నే సుప్రభూ॥ కోరుకొని॥

౨. కరములు జోడించి - పరస్పర ప్రమాణ-కరము మోచిన యీ దంపతుల మీద = వర దయాతదైక్యతకు భ - వదను గ్రహ కిరీట - ము రచించి తద్బంధ - మును మీరే దీవింప॥ కోరుకొని॥

౩. సకల బహుమానము-లకు మీదౌ మీ యక్క-టికప్ర కాన్కల వారి - డెందములకు = ప్రకటసంపద లాశీ - ర్వాద మఖిల మధురి - మకును సుక్షేమము వా-రికి దయసేయగా॥ కోరుకొని॥

౪. చనుచెప్ప వారు - క్రైస్తవ జాగరూకత - లను తమతమ వంతు లనుభవించి = మొనసి సంసార భార - మును మలకన పచుట - కొను తదాత్మల మే - లన మీరు దయసేయ॥ కోరు కొని॥

౫. ఘన విశ్వాస ప్రార్థన కోరికలందు-న నొకరికొకర కుటిలతను ప్రాప్తులై = తనరి కుటుంబవృద్ధి నిర్వాహములకు-మనసార తత్సంతతిని గాన దయసేయ॥ కోరుకొని॥

౬. మును ఈసాకు రెబెక - యను వారి దయరస - మునను పాతివ్రత్యమునను మచ్చు=కనుపచుట యున్నట్టుగా యీ దంపతుల - నను జీవజీవము - లను ప్రేమ జతపచుట॥ కోరు కొని॥

౭. పన్నుగ నిందున్న ప్రతి యాత్మ మీదను - చెన్నుగా నీ ముఖము ప్రకాశింప జేయు=నెన్న సకలమా - నన్నపానా దుల కంటే నున్నత భవద్దయ మా - హృదయముల సేదదే చుటను॥ కోరుకొని॥

Time passing away and to be improved.

౧౨౪ కీర్తన.

కాలము అనిత్యముగనుక సఫలపరచబడవలసినది.

రా—ధన్యాశి. తా—ఝాప్.

పోయెగ పోయెగ - కాలము వెళ్లి - పోయెగ పోయెగ=
మాయ సంసార సం-పద గూర్చ-మరిగి - యాయువంతయు
వ్యర్థమై పోయె తరిగి॥ పోయెగ॥

౧. ఇలలో నెందరు నీతో నీడైన వారు = కలగాంచి మే
ల్కాన్న-గతి మడిసినారు॥ పోయెగ॥

౨. జలబుద్బుదము కంటే-చులకని బ్రతుకు = దలపోసి దీని
యాశలు గొయ్యవెదుకు॥ పోయెగ॥

౩. ఎన్నాళ్లు సుఖపెట్టె వెరవు యీ మేను = కన్ను మూ
సిననాడె మంటిపాలౌను॥ పోయెగ॥

౪. మద మత్సరముల వెంబడిగూడి నీవు = హృదయాభిమా
నము వదులుకొన్నావు॥ పోయెగ॥

౫. చెడుదుగుణముల పోషించుట విడువ = గడబాట్ల నీ
కండ్లు గానంగరావ॥ పోయెగ॥

౬. యౌవన బలముచే గ్రొవ్వుచు నీవు=నవ్వులాటల ప్రొద్దు
నడపి యున్నావు॥ పోయెగ॥

౭. విన జెవుడు కనగుడ్డి వృద్ధాప్యమందు = నిను నవ్వి మొ
రగెదరు నీవారు ముందు॥ పోయెగ॥

౮. చెడ్డ వేల్పుల సేవ జేసితివి మిగుల=గుడ్డి గర్వంబైన గుణ పరుప దగిర॥ పోయెగ॥

౯. ఇకనైన శుభవార్త వీనులబెట్టు=ప్రకటంబుగా క్రీస్తు పాదముల బట్టు॥ పోయెగ॥

౧౦. చాలించుమిక పాప సరణిలో నడక=గీలించుమెద భక్తి క్రియ వెనకబడక॥ పోయెగ॥

౧౧. నిను నీవె దలపోసి నీ పాపమెరుగు = దినము ప్రార్థించి క్రీస్తుని మ్రొలనెరగు॥ పోయెగ॥

Naked as from the earth we came.

౧౭౫ కీర్తన.

దేవుని చిత్తమునకు లోబడుట.

రా—రేగుప్తి. తా—త్రిపుట.

హితమిది జనులారా-వినుడు మన దు-రితమెల్ల జల్లారా= అతి నిశ్చలంబైన - మతి నీశబ్దాదుల - రతులెల్ల జెడన-నారత మాలోచింపగ॥ హితమిది॥

౧. మున్ను దిగంబరులమై-ధరబుట్టి యటు - లున్నామెయా లాగునే-తిరిగి యిలకు - పన్నుగ ధూళితోను - కలసిమెలసి-సన్నమై యుండుదుము-యిక్కడ మన-కున్న ప్రియ సౌఖ్యములు-మరలనివ్వ - నున్న యప్పుల వంటివి = చెన్నుగామేలు విశే - షించి జేయగ - పన్నుగ సమాధికి - పనుపును దేవుడే॥ హితమిది॥

౨. వారె యిచ్చే దీసుండీ - పుచ్చుకొనుట - వారిచ్చినట్టి దియె - ఆశీర్వాదవాక్యాల - సారెకు నొప్పగాక - తన్నామము-

తోరమై వెల్గుచును - కోపము మాల్గ - హోరియౌ సర్వే
శుని - చిత్తమునకు - దారమౌ మానమునై = వారక సంకల్ప-
వర్గములన్నియు - కొరియ బెట్టక - దూరమౌను గాక॥
హితమిది॥

3. మన జీవనంబులను-దేవుని దయ - ఘనకటాక్ష వీక్షలు-
యెల్లకాల - మనుసరించినట్టయితే - వారి నుతులు - మనమున
నతిభక్తిని-ప్రతివారము - ఘనముగా - చాటుదుము - మనసా
రగ-మనకున్న సౌఖ్యములు=తునిచివేసే న్యాయమును మది
బెగడక-ఘనత జేయవలసి-నది మనకెంతయు॥ హితమిది॥

Why do we mourn departing friends.

౧౨౬ కీర్తన.

నీతిమంతుని మరణ ఖననముల యందోదాపుర్వ.

రా—సావేరి. తా—త్రిపుట.

రోదనమేల-గత బంధుసం - లోలతమేల = పాదుకొనిన
మృతి పలుబెదిరింపుల-సాధనముల కిప్పుడు-జడియనేల తన=
మోద కలితాలింగనములకు-మొనసి బిలుచుటకదియ భక్తుల-
బ్రోదినిత్యము జేసు యేసుని- పొలుపైన శబ్దంబుగాదా॥
రోదన॥

౧. కాలముతోను-మనము సమము - గా పైకిబోవ-నుంటిమి
గదా-తాలిమిగల్గు-మనప్రియుడౌ నా-తని యొద్దికేగ-నుండ
నుండు-జాలున గడియల్ - జాలమౌనట్లు - జాలికోరగలమా
వారి యంగంబులోలి సమాధికి - తీసుకపోవ - నేల జడియ

వలెను = యేసుయొక్క మేలైన - దేహముమించి యక్కడ నుండి - చాలా నాస్థలికి వా- సన గల్గజేయలేదా = మేలైన భక్తుల సమాధుల మీద - సత్య శుభప్రదాశీ - ర్వాదములను లనిడి మెత్తబరచెనుబ్రతి-శయనమును-పరమదయచే॥ రోదన॥

౨. మృతశిరము వద్ద-కాకుంటె త-దితరములైన - యవయవ సం-ప్రతుల్ మరి యెచట విశ్రమించెదు-నతడక్కడనుంచి- మీదికేగుచు-నతులితమైన - యాత్రో వే మన-కందరికి జూ పెగాన ఘన చి=త్రతరంబైనట్టి పునరుత్థాన - రమ్యదినమున- బైనిజగ-పతి సన్నిధి కళే-బరము ప్రోవకబోదు-సత మాలా గైతే నం - చితాత్యంతం బౌకాహళము=వితతనాదము జేసి యిష్టుల-విసరమంతా-లేపదా యీ - క్షితి దిగువ జనులారా- లెండి చేరుదాకా సమమలులారా॥ రోధన॥

Christ our only support and hope in death.

౧౨౭ కీర్తన.

మరణమందు క్రీస్తే మన ప్రాపు.

రా—సౌరాష్ట్ర. తా—ఆది.

ఈ సంసారము విడిచినపుడు తో . డెవరు నీకు నారసి యున్న=ఆ యేసుక్రీస్తువే - ప్రాపు సత్యమది - యాసబడకు మన్యులు సున్న॥ ఈ సం॥

౧. నీకు ఘటించెదు మృత్యువు ద్రోయగ - నెవరికి సాధ్య ము గాదిక బాంధవ = లోక మెందరున్నను నయ్యెడ చా- లుదురే నిను తారణమొనరించను॥ ఈ సం॥

౨. నిను లయదినమున విరిచికట్టి కొని - చన దారాసుత గణ ముఖులందరు=ఘనతర శోకాక్రాంతులగుచు లో - చన గళి తాశ్రువులై గనుచుందురు॥ ఈ సం॥

౩. కాన వేదవాక్యులు గైకొని సు - జ్ఞానివగుచు ప్రభు యేసు పదాశ్రయ=మూనుమతడు కాండారి యగుట దయ - బూని భవాంబుధి పారము జేర్చును॥ ఈ సం॥

Vanity of vanities.

౧౨౭ కీర్తన.

లో క ము మా య య ని.

రా - ఎరుకుల కాంభోజి. తా — ఆది.

మాయలోని మాయ సర్వము-మాయ లోక మాయెర=కా యము సౌపాయము నాదాయమెల్ల మాయర॥ మాయ॥

౧. మంటిలో సర్వంబుబుట్టి-మంటగలసి పోవుర=యొంటిగా వచ్చెదునాయాత్మ-యొంటిగానె పోవుర॥ మాయ॥

౨. పుట్టుచుండు నెక్కడే మృతి - బొందుచుండు నెకడు ర = మెట్టుకీ వ్యాపారమబ్బె - మృత్యువుకు భూస్థలికిర॥ మాయ॥

౩. ఎంత సంపద్భోగము కా - సంతలోనే వీడుర=సంత గొల్లు దీరినట్లు-సర్వముడిగి పోవుర॥ మాయ॥

౪. రూపులు జూచేటికన్ను - జూపుతృప్తిబోదుర=మాపు రేపు లేనిచోట-జూపుజూపె చూడర॥ మాయ॥

౫. డెందమానందంబు నిండు-బొందదీ జగమందుర=అంద ముగను-క్రీస్తుపాద-మందు భక్తి నిల్పర॥ మాయ॥

౬- ఆసలెల్ల గాలిమూట-లట్లుగాకే మబ్బెర=యేసునామా మృతము గ్రోలు-మింతియే సారంబుర॥ మాయ॥

Lo! he comes with clouds descending.

౧౭౯ కీర్తన.

క్రీస్తు తిరిగీ విమర్శనకు రావడము.

రా—శుద్ధసావేరి. తా—అట.

యేసువచ్చె భక్తజన ఘ-నావ-నాకల నాతురమతిరైయి-యిదుగో వచ్చె-హలిలూయ=వాసిగా దయజెందిన ఖలుల-కోసమల్లనాడు నిగన-తాసుడైనట్టి యతడనా-యాసమున మేఘాళిపై దిగి=భాసుర గతిజేరెను వేవేల్ - వరుసదనర పరిశుద్ధ జనులు-డాసి తద్విజయపరిశుద్ధజనముల - తద్ధలావు జేయుచున్నారు॥ యేసువచ్చె॥

౧. అతి భయంకరమైన ఘనత్వ-మమర ధరించుచున్నట్టి-యతనిగనిన సమయమందున-బ్రతి నేత్రము గనుచుండు-నతని నిలక్ష్యమ్ముగ జేసి-యమ్మిపొడిచి మ్రానుకంటించు=పతిత వితతి యతి రోదనమున - పనవుచుంగనుఘను మేసా యను=ప్రతి సాగరమున ద్వీపము - పర్వతమున భూమి యుమిన్నునింక-వితథమగుచు బోవు తద్రిపులు వేగ నంత్య విమర్శనకురండి॥ యేసువచ్చె॥

౨. రండియంత్యవిమర్శ దినమునకు-రండియని కాహళమప్పుడు - నిండుగ బ్రచురము జేయుట - నీటుగా వినుచుండును-దండిగా బహుకాలమునుంచి - తనివిగ నెదురెదురె చూడబడు - చుండునట్టి శరణ్యము భయ కృ-దుద్ధతము వెల

యుటను గందురు=చండతరేర్ష్య మనుష్య తిరస్కృతుడగు నతని విమలచిత్తుల-పిండుగూడి యిత్తరిని నభో-మండల మందున నెదురుకొనును॥ యేసువచ్చె॥

3\. హలిలూయా యిదె దేవదినమగుపడే-నీ పెండ్లికన్యకు నీ లలితాత్మకుం బ్రతివా-క్కిడి నెరిలోక గతి విధించు-మోలి నవభూఖస్వతంత్రత-నొంద జిక్కునీవిదేశులనిలు=మేరుగా జేచునకో యిజ్జగము వేదన మూల్గుచు-నిన్ను రమ్మనుచుండు=ఏలికయట నిత్యాసనము ప-యి నందరి పూజ గొనుమా మేన-మేలు బల్మిఘనతలతో నయ-విమర్శన దెల్పిరా-రాజ్యము నీదిగ జేసుకో॥ యేసువచ్చె॥

The coming of Christ in glory.

౧౩౦ కీర్తన.

క్రీస్తు మహిమతో వేంచేసుట.

రా—గౌళీపంతు. తా—ఆది.

అదిగో క్రీస్తుడు మేఘారూఢుం-డై వేంచేసును మిం టను=తుది దినమున పది పది వేలధికము-దూతలు రావెను వెంటను॥ అదిగో॥

౧. ఇరుతెనువలుగల ఖడ్గము ముఖగహ్వరమున వాడిగ వెల్గను=ఖరఖరు వేడిమి కన్నను దమ ముఖ-కాంతులు నంతట బర్వను॥ అదిగో॥

౨. పటుతరమగు వహ్నిజ్వాలలవలె-బ్రభుని కనుంగవ లొప్పను=దిటముగ కుడిచేతిలో నారునుసెం-క్కటి నక్షత్రములుండును॥ అదిగో॥

3\. తళతళమగు తెల్లని శిరము వలె-దన తలవెంట్రుక లొప్పును = ఎలమితోడ కొలమిలో కగ్గించిన - నిత్తడివలె కాళ్లుండును॥ అదిగో॥

౪\. చూపులకును మిరుమిట్లగు వస్త్రము - సుపదంబులవర కుండును=బాపులగుండెలు పగలెడు నట్లుగ - భాకానాద మునిండును॥ అదిగో॥

Christ's glorious Advent.

౧౩౧ కీర్తన.

క్రీస్తుయొక్క ప్రకాశమైన రాకడ.

రా—ముఖారి. తా—ఆది.

నాడు వచ్చినట్లుగాదు - నేడు రాకట-తేరి=చూడరాదు క్రీస్తునింక జొత్తుమెచ్చట॥ నాడు॥

౧. మొదట గొఱ్ఱెపిల్లరీతి-నెదిగి వచ్చెగ-యిపుడు=కొదమ సింహమయ్యె మనకు-గుండెదిగులుగ॥ నాడు॥

౨. దాసుని వలెను తొల్లి-జూచినాముగ-యిపుడు=దోసము లెంచి దండించ-వొరరమైనాడుగ॥ నాడు॥

3\. ఏ తట్టుబోయిన మనకు-యెదురు వచ్చెగ-పిడుగు=రీతి వాని-యుగ్రమైన దృష్టి హెచ్చెగ॥ నాడు॥

౪\. కొండవండలందు డాగి-యుండలేముగ - వాని=యండ నుండి మండే యగ్ని-యదిగో వచ్చెగ॥ నాడు॥

౫\. దిక్కుగానున్నట్లు యితర దేవుండ్లానమ్మి-వట్టి=పుక్కిట పురాణములకు-బోయి చెడితిమి॥ నాడు॥

౬\. వీధులబోధించువాని - వినక బోతిమి - యిపుడు=బాధా బొంది నరకాగ్నిలో-బడబాలైతిమి॥ నాడు॥

Warning with reference to the Judgment day.

౧౩౨ కీర్తన.

విమర్శను గురించి జాగ్రత్సూచన.

రా—అసావేరి తా—త్రిపుట.

ఇప్పటి నరులార - యికవచ్చు లయబాధ - తప్పించుకొన మీరు - త్వరపడరయ్య = మెప్పుబొందినయట్టి - గొప్పవారు మీరైనా=తప్పులేనటునంటి-దారిలోనున్నారె॥ ఇప్పటి॥

౧. పండితులైనను - బలశాలులైన భూ - మండలాధిపులైన-మాన్యుల్ మీరైన=ఖండితమగు తీర్పు - కాలంబులోబడ్డ-నిండు నెమ్మదిలేని-నేర్పులు వృధగాక॥ ఇప్పటి॥

౨. ధనవంతులైనను-తగువారలైనను- గుణవంతులైనబల్ - కుల జుల్ మీరైన=యెన లేని తుదిదిన-మునకు లోబడువేళ-మనసు నెమ్మదిలేని-మహిమలు వృధగాక॥ ఇప్పటి॥

౩. ఉపవాసపరులైన - జపమాల ధరులైన - తపసులైనను యెంతో-నిపుణుల్ మీరైన=నుపమ లేనట్టి న్యా - యపు వేళ మీమదికి-విపుల శాంతము లేని విధులన్ని వృధగాక॥ ఇప్పటి॥

౪. సకలంబు విడిచి సం-శయమెల్ల దుడిచి న-మ్మికతో క్రీస్తునిగొల్చు - మృదుభక్తులైతే=సకలంకమగు హృద - యా నందముల నుందు-రొక బాధ మదినంట-కుందు నంతము నందు॥ ఇప్పటి॥

The Glory of the Lamb.

౧౩౩ కీర్తన.

ఆవిక శిశువైన క్రీస్తుయొక్క అపరిమిత మహిమ.

రా—ముఖారి. తా—త్రిపుట.

అదిగో నాడు యిలకు వచ్చి-నతడే యితడో యన్న లారా=యిదిగో నేడు దివినుంచి యా-యేసు వే వేంచేసె చూడుం॥ డదిగో॥

౧. తొల్లి దరిద్రుండై పసుల దొడ్డిలో పుట్టినాడంచు=నుల్ల సంబులాడితిరి-సర్వోన్నతుడై వచ్చె నేడు॥ అదిగో॥

౨. మరియ కొడుకు వీడెకాడా-మనబోటివాడనుకుంటిరి-పరమేశ్వరు నాత్మజుడీతడు మీ-రెరుగ దొరగావచ్చె నేడు॥ అదిగో॥

౩. యేసు నజరేతుడని-హీనమగు - పేరొందె మున్ను= వాసిగ రారాజై నేడు-వచ్చి గద్దెపైనున్నాడు॥ అదిగో॥

౪. నాడు గాడిదపైనెక్కి-నాడనుచు తక్కువ జూచి తిరి=నేడు మేఘారూఢుండై వ-ర్ణింప తగినవాడై వచ్చె॥ నదిగో॥

౫. చేపలను బట్టే జాలరులు - శిష్యులింతేగా యంటిరీ= యేపుమీర కోట్ల దూత-లేగుదెంచగ వచ్చె నేడు॥ అదిగో॥

౬. పాపాత్ములు సుంకరులతో వారి - పజ్తిలో దిన్నాడంటిరి= ఆ పరేశు కుడిపార్శ్వమునం-దమలుడైయున్నాడు నేడు॥ అదిగో॥

౭. దయ్యములచే దొల్లి యద్భు-తములు జేసినాడంటిరి=యియ్యెడను శాశ్వతకాయంబు-లిచ్చి మిమ్ము లేపినాడు॥ అదిగో॥

౮. దీనుడై మృదూక్తులను-దివ్యబోధ జేసె మున్ను=సాన బట్టు కత్తి వలెను-సబలుడై మాట్లాడు నేడు॥ అదిగో॥

౯. జీవాధారమైన బోధ-చెవిని బెట్టకుంటిరపుడు=చావ రాని చావు గలిగె-శాపమును విని-యెదరు నేడు॥ అదిగో॥

౧౦. తలచాచుటకు స్థలము లేని-దరిద్రుడని వీడితిరి=నిలక డైన వారికి ముక్తి-నెలవులివ్వ వచ్చె నేడు॥ అదిగో॥

౧౧. వెలితిగాను జూచి తొల్లి-వెళ్లదరిమినారు మీరు=ఫలము లెంచి యివ్వ మీకు-ప్రభువుగా వేంచేసె నేడు॥ అదిగో॥

౧౨. ముళ్లనల్లు కిరీటము-మూర్ధ్నమందుంచితిరి తొల్లి=యెల్లలోకస్థులకేలికె గా-నిప్పుడభిషిక్తుండై వచ్చె॥ నదిగో॥

౧౩. దీనతను బ్రధానాచార్యుని-దేవిడిలో నిలిచె తొల్లి=భానుతేజుడై న్యాయాధి-పతియై వచ్చినాడు నేడు॥ అదిగో॥

౧౪. పొంతి పిలాతునకు నప్ప-గించుకోబడినాడు తొల్లి=మంచి చెడ్డ వారినిపుడు-మన్నించ దండించ వచ్చె॥ నదిగో॥

౧౫. సిలువపై నెక్కించి మున్ను-చిన్నతనముగా జూచితిరి=కళలుప్పొంగుచుండ-ముక్తి-గద్దెనెక్కినాడు నేడు॥ అదిగో॥

౧౬. శిరములూచి యపహాస్యములు-చేసినారు మీరు తొల్లి=స్థిరముగా తలయెత్తి నిలిచి-తేరి చూడజాలరిపుడు॥ అదిగో॥

౧౭ దొంగవాడైనట్లిద్దరు-దొంగల మధ్యను వేసితిరి=దొంగయొ స్వతంత్రుడో మీ-దొరయొ యిది జూచెదరు నేడు॥ అదిగో॥

౧౫. మృతి బొందేవారిలో నొకని-గలిగ నెంచితిరితొల్లి=
బ్రతి ఫలమిచ్చు మీ ప్రభువై-ప్రత్యక్షమైనాడు నేడు॥
అదిగో॥

Oh! that will be awful.

౧౩౮ కీర్తన.

అంతమునాటి భీకరత్వము.

రా—పంతువరాళి. తా—ఆది.

అయ్యో యిది యెంత దుఃఖము-ప్రభుతీర్పు వేళ-నయ్యో
యిది యెంత దుఃఖము=సయ్యన యేహోవా సింహాసనము
చుట్టు వహ్నిమండు-నయ్యెడ విశ్వాసులకు దురాత్మలకగు
నిత్యభేద॥ మయ్యో॥

౧. తల్లి పిల్లలు గూడుదురచట-తండ్రి తాతలచట కలుతు=
రెల్లకాలమటుల నుండకెడబడి మరి యెపుడు జూడ॥
రయ్యో॥

౨. అన్నదమ్ములచట గూడుదు-రక్కచెలియలందు కలుతు=
రెన్నడు మరి చూడరాని - యెడ గల్గ స్థలములకుబోదు॥
రయ్యో॥

౩. భార్యభర్తలు గూడుదురచట-బంధుమిత్రులు కలుతు
రందు=గార్యభేదము వలన సార్వ-కాలము మరి గూడజాల॥
రయ్యో॥

౪. క్రీస్తు మతప్రబోధకులు-సమస్త శిష్యులు గూడుదు
రచట=వాస్తవ స్థితులెరుగబడిన - వల్లనె విడబడుదురంద॥
రయ్యో॥

౫. శిష్టులు దుష్టులు గూడుదురచట-స్నేహవంతులందు కలు
తు=రిష్టము గాని భిన్ను-లగుచు నికమరి యెన్నటికిగూడ॥
రయ్యో॥

౬. అల పిశాచి పాపులందరు-నపుడు కర్తకు భిన్నులగు చు=పలుగోరుకుల నిత్యనరక - బాధల పాల్బడక బోదు॥ రయ్యో॥

౭. సాధు సజ్జనంబులెల్ల-సకల దూతలతోడ గూడి=మోద ముతో ప్రభుని వెంట-ముక్తికేగి నిత్యులగుదు॥ రాహా యిది యెంత విజయము॥

Judgment day.

౧౩౫ కీర్తన.

విమర్శ దినమును గురించినది.

రా—అసావేరి. తా—అట.

అంతమునాటి వృత్తాంతము వినరె ని - శ్చింత తోడుత జెవులారా=ఎంత జెప్పిన గాని మనకు ని - యంత యగు క్రీస్తుని భజింపక-గంతులేల వేసెదరు తుదకు దు - రంత దుఃఖములొంద గల్గు॥ నంతము॥

౧. వినరే సత్యగ్రంథమున వ్రాయబడిన రీ-తిని సుజ్ఞానులై యుండగ - గనుచుండగ = ఘనయుగ ప్రళయావసరమగు-దినము రాగలదప్పుడా - క్రీస్తుని కృపారస వృష్టిదోగిన-జనులు నిష్కల్మషత మెప్పుదు॥ రంతము॥

౨. అపుడా క్రీస్తుని దక్షి-ణపు పార్శ్వమున ధర్మ - నిపు ణులై తగువారెల్ల - నిలిచి రాజిల్ల=కృపణులగు పాపాత్ముల తని-యపర భాగమునందు గూడుచు-విపుల రావముతోడ దమ పా-పపు కృతుల్దలపోసియేడ్చెద॥ రంతము॥

౩. ఇనుడంధ కారమా-నిందుప్రకాశము-గనుగొన లేకుం డును - నిలకుండును=గణనకతిశయమయిన తారా - గణముల న్నియు గగన భాగం బునను నిల్వగ లేక యొక్కటియు నున్-లేక యణంగిపోవు॥ నంతము॥

౪. జగతినప్పుడుక్రోధ-జ్వలన జ్వాలికలుగ్ర-ముగ ప్రజ్వ లింపగను-బరికింపగను=దగ వసుంధర కరిగి నీరై-యగు పడగ నా స్వర్గ-రాజ్య- సుగతిలీనత నొంది నాశన-మగు మహాద్భుత-మగును జూడగ॥ నంతము॥

౫. అరయనప్పుడు నియతి-పరులానందమున న-క్షర దేహులై వెలయుచు-ముక్తి గలయుచు=చిరతరానందమున నా ప్రభు-పరమ రాజ్యంబున ననంత-స్ఫురిత జీవనులగుచు శాశ్వత-పరమపద సౌఖ్యమును పొందెద॥ రంతము॥

౬. ప్రియులారా యిది సత్య-విమల వాక్యమిట్లగు ని-శ్చ యమని మదినమ్మరె-మృతిజిమ్మరె=నియతిదీనా ధార సద్గుణ-మయుని క్రీస్తుని శరణుబొందిన-భయములన్నియు దొలగి-సఫలోదయము మనకగు నింక నిజముగ॥ నంతము॥

౭. ఆ కాలమున స్వర్గం-బరయ నూతనమగుచు-ప్రాకట ముగ నొప్పును-దొలిచొప్పను= గాక ప్రకృతి స్వభావ మింపుక-లేకనుండును గాన విమల హృ-షీకులగు వారలకు జీవన-మా కృపానిధి కరుణ నిల్చును॥ నంతము॥

Hell dreadful.

౧౩౬ కీర్తన.

నరకము భయంకరమైనది.

రా—గౌళీపంతు. తా—ఆది.

పాపులార మీ పని సరిగద ప్రభు-కోపదినమువచ్చెన్= మీ పౌరుషములు మిట్టిబడుటలు-నీ పట్లను పని యేమగు నయ్యో॥ పాపులార॥

౧. చిటచిట నినదోత్కట నారక శిఖి - శిఖలంగముగ ప్వాఁ-పటపట రవముల పండ్లుకొరుకు సం-కట వేదనలొ దవుఁ - కటకట యనియెడి పటుశోకధ్వని - కలకాలము గలుగు-నెటు జూచిన విటతటంబుగా నం-తటఁ పిశాచుని దళంబులాచుఁను॥ పాపులార॥

౨. బొరిబొరి దుష్కృతములు సాక్షిగ ముం-దర వరుసను నిలుచుం-డెగ తెరలై నిప్పల పురువులు వడి-తెగదిను నంగ ములఁ-జురజుర గాల్చుచు జుట్టుముట్టి వి-స్ఫులింగములు గురియుఁ=బరిపరివిధ దుర్బాధల మూల్గగ-గరుణ జూప నెవ్వరు లేరయ్యో॥ పాపులార॥

3. భగభగమనియెడి మంటలు తనువుల - బై బరుగులు పెట్టుఁ-నిగనిగలాడెడు నిప్పల గంధక-పొగలెగయుచు గప్పుఁ - ధగ ధగమను యూదనగ్ని రవులుచు - దరికొని జుట్టు కొను-నగాధతమ నరకాగ్ని కుండమున - యుగయు గాలు బడి యుండెదరయ్యో॥ పాపులార॥

Hell dreadful.

౧3౭ కీర్తన.

నరకము భయంకరమైనది.

రా—కల్యాణి. తా—అట.

రారో చేతనులారా-నరకాగ్నిలో నూరకె బడనేలా= సారవిరహిత ఘోరతర సం - సారమగ్నులుగాక మాయా దూరులైక్రీస్తుని భజించిన - వారినాతడు కరుణ గాచును॥ రారో॥

నరకము.

౧. అందరా క్రీస్తుని నివేదనము-జేయుచు సతము-జెందరె కిల్బిష పలాయనము=నెందుకూరకె నరకమునబడి-జెందెదరు బహు దుఃఖతాపము-లందునను నుద్ధరణమెప్పుడు - బొంద నేరరు కడ నశింతురు॥ రారో॥

౨. ఈశ్వరోగ్ర ప్రచండ దండనను - సహించుటకు నీ - విశ్వమున నెవరికి వశంబగును=శాశ్వతపు యాతనలనంతము గా స్వీకారమొనచు౯ తరి నట-మీస్వీయుడెవడెవని శరణము-లు స్వీకారము జేయ నేర్తురు॥ రారో॥

3. మాయాదులహంకారులు-వ్యభిచారులన్యాయులు పాపాత్ములు=హేయమిథ్యావాద దుష్టక్రి - యాయుతులు విఘాతకులు మొద - లీయవిశ్వాసకులనందరి - ద్రోయుతుద నరకవ్రజమునకు॥ రారో॥

౪. చండ గంధకాబ్ధ్యగ్నిలో-గాలి మండుచు-నుండి హహాకారముతో=దండి ధూమంబెగయబొగలుచు - నుండి దంత విఘుట్టనాద్య - ఖండక్లేశాక్రాంతులగుచు ప్ర-చండ దుఃఖములనుభవింతురు॥ రారో॥

౫. ఈ దుఃఖావళులాత్మకు-బొందక యుండ నిచ్ఛయించిన నందుకు=మోదమున నాక్రీస్తునామము - నాదరతగొనియను తపించియ-నాదియగు నీశ్వరుని సత్యా-పాదమతిని భజింపుచుండరె॥ రారో॥

౬. పాపౌఘ పరిహర్త౯-క్రీస్తుడు మనుజ పరమ సం-త్రాణకర్త=పాపులను రక్షించ బిలుచుచు-నోపి పాపులతరణమునకై-దాబరాసుతనెందెనా కరు-ణా పయోనిధి నాశ్రయించరె॥ రారో॥

———⋙⋘———

Earth not the believer's resting place.

౧౩౮ కీర్తన.

ఈ లోకము విశ్రాంతి లేనిదని.

రా—శుద్ధకాంభోజి.   తా—జంపె.

ఏది నా విశ్రాంతి యీ లోకమందు = నే దిక్కు గను గొన్నలేదు సుఖమెందు॥ నేది॥

మేదురామోద నిత్యోదగ్రమోక్షప్రట-భేదనము చేర కున్న-లేదు సుఖమెచట॥ నేది॥

౧. బహు భయంకర సింహ-పటు గర్జనములతో - విహ రించి సైతాను వీరుడై నిలువగ = అహహ మృగశాబకము-లట్ల సద్భక్తులా - యహితుతో నెదిరించి యనిసేయ వల యు॥ నేది॥

౨. నా కోరికలు క్రిందిలోక సౌఖ్యములపై - బోకుండ మది నిల్చి-పోరాడవలయుగ = నాకాశరాజ్యంబ - హస్తకృతభవ నంబు-చేకూరుదనుక నని సేయుపని యుండు॥ నేది॥

౩. కష్టములు తెరతెరలు - గా వచ్చిన మదాత్మ - నిష్టదప్పక యోర్చి నిలువంగ వలయుగ=స్పష్టమగు నాత్రోవ-పయ నంబు తుదముట్ట-శ్రేష్ఠమగు నా యిల్లు చేరునందాక॥ నేది॥

౪. కోరిందపొద చుట్టుకొని యుండనిమ్ము నే- గోర నిచట గులాబి కుసుమశయనంబు = నేరీతినైన నా-యేసు రొమ్మును జేరి-భూరి సుఖమొందెద వి-చారమిక నేల॥ నేది॥

౫. యేసుప్రియమించుకే-నెరిగి గన్గొనువేళ - నాసంతసము నిండు-బాసి చనె వెతలు = భాసురంబుగ మంచు-పగిది తళ తళలాడ-జేయు నా కన్నీళ్లు-చింతలెడబాపి॥ యేది॥

౬. ఉండునే సందియము - లుండునే దుఃఖములు-గండములు ఛీ యనుచు-పైకి రాగలవే - మెండుగా మధురమై - యుండు మోక్షము నాకు - తండ్రితో గడియసే - వుండినను జాలు॥ నేది॥

౭. నడుముపై నొక సంచి-బడెకర్ర చేతిలో - నిడికొనుచు శత్రువుల పుడమి వే గడుతుఁ = నడుదారి కరుకువె-న్నగ వేగ రక్షించ-బడుదునని పాడి చని-పరమసుఖినౌదు॥ నేది॥

There is a land of pure delight.

౧౩౯ కీర్తన.

పరమానంద ప్రదేశము.

రా—ఎరుకులకాంభోజి. తా—ఆది.

పరమానందంబు గల-భవ్యదేశ మొకటి గలదు = పరిశుద్ధ జనులు సదా-పరిపాలన జేయుచున్న॥ పరమా॥

౧. అచ్చోటను నిరంతర-మై బరగు బవలు = పెచ్చుపెరిగి రాత్రిని-వెడల జేయుచునుండు॥ పరమా॥

౨. సంతోషములు బాధనె-నరించు సంతత వ-సంతర్తువుగ నుండి-సకల పుష్పములుఁ వాడవు॥ పరమా॥

౩. మరణమొక్క యల్పసముద్ర-మాత్రముగా పరమదేశా వరణమునకుఁ-మన దేశమునకు-సరిపడిన యడ్డై యున్నది॥ పరమా॥

౪. మానుగ యోర్దాన్నది - మధ్యబారుచుండు కె = నాను దేశము యూదుల దృష్టికి-నాని యున్నట్టుగాను॥ పరమా॥

౫. అలవి లేని యుబ్బుగల ప్రవా - హమునకాతట్టున నీ=
దళములై మిసిమిగల-పొలములు నిలిచి యుండు॥ పరమా॥

౬. ఐతే భయశీలురా - మర్త్యాళియీయల్పవార్థి = ఖ్యా
తిగా-దాటుటకై వెను-కతీసి యుండునెపుడు॥ పరమా॥

౭. చొచ్చిపోవుటకు భయము - జొచ్చిన గట్టు మీద=
నుచ్చరింపరాని వణుకు - హెచ్చరింపనాలుచుచుంద్రు॥
పరమా॥

౮. ఆహా మన యందా నీ భయంకరమైనట్టి సం = దేహం
బులనెల్లను-ద్రుంచగలిగి మనము॥ పరమా॥

౯. జానుగ ప్రేమించే మో - క్ష సంజ్ఞగలిగిన కా = నా
నను యీ మబ్బు లేని-నయనములతో గనునట్టైన॥ పరమా॥

౧౦. మోసె నిలిచియున్న-భూమి మీదనెక్కి యు=ల్లాసము
తో నా దేశపు బై-లా సంబార జూచునట్టైన॥ పరమా॥

౧౧. అది యోర్దానన్నదియైనన్-మృతి - యను సీతలవాహిని
యైనన్=బెదిరించలేకపోవు - గిద యా యొడ్డునుంచిమము॥
బరమా॥

O what has Jesus done for me.

౧౮౦ కీర్తన.

యేసు తనవారికి చేసినది.

రా—కన్నడ. తా—ఆది.

పోదము కానాన్-పదమునకోజన్=బోదము కానాన్-
పదమది భాసితం=బది మహిమాలయం - బద్ది యానందము॥
పోదము॥

౧. నేను కానాను నెం - దను బరతెంచి సి = ల్వను మృతి
బొందెగా-నాన్యుడా మెసియా॥ పోదము॥

౨. వెలయుకానానులో - విలసిల్లునెక్కని = యలరౌజ్జయా పణణం-బలకిరీటంబును॥ పోదము॥

౩. కూడికానానులో-గడుభాగ్యశుద్ధులొం - దెదపుణ్య లస్తుతిం-బాడుదు నాతని॥ పోదము॥

౪. మోచకుడాయెడఁ - మెచ్చులనెచ్చుచు = నచ్చటబాలు రఁ-మించు భద్రాసముం॥ పోదము॥

౫. రమ్యపాపాత్మయా - రమ్యుఁడా భూమిలో = నెమ్మదులీ కిడఁ-గమ్మె దూతాళితోఁ॥ పోదము॥

౬. ప్రాణధారానదుల్ - ప్రాణమా భూమిలో = రాణ నొందున్గణా-వళులెడ బాయకు॥ పోదము॥

౭. భాసిల్లు కానాఁ - భూసు మధ్యంబులో=నేసు సింహా సనం-బాసితంబయ్యెడు॥ పోదము॥

Heaven a happy place.

౧౪౧ కీర్తన.

మోక్షము శుభస్థలము.

రా—రేగుప్తి. తా—అట.

వినరె యోజనులారా - యీ శుభవార్త - విడువకచెవు లారా=అని తనప్రాప్తంబకిల్బిష - జన నిధానము స్వర్గ మచటికి - జనెడు వారల కబ్బుసుఖమె-మనుచునుతిసేయంగ వచ్చును॥ వినరె॥

౧. విడువరె సంసారము - కడుహేయము - నిడుములకా కరము - నిస్సారము = తడవేల క్రీస్తుని - దగుదివ్యపదము లు-విడువక సతతము వినుతిజేయుచున్న = గడమలేదెన్న టికి మీకాయొడయునుకంపచే గస్తులు - గడిచి దివ్యం బైన స్వర్గపు - పుడమి కరిగి సుఖింతురచ్చట॥ వినరె॥

౨. తేజోమయలోకము-నా స్వర్గము రాజిత సుశ్రీక ము - నిశ్శోకము = పూజితమమలమప్వరము కేవల ధర్మ భాజిన్గమై నిర్మింపబడె నీశ్వరునిచేత = నాజగతి-గ్రీస్తుని యనుగ్రహ - భాజనంబున నక్షయంబతి - తేజమతిపావనము లబ్ధంబై-జనుల్వెలుగొందుచుందురు॥ వినరె॥

3. అందునగలదూతలు - జయజయ్యత్యానందా భినుతసూ క్తులు = పల్కుచు గొల్వనందున నీశుడు క్రీస్తావ - నందులై కొలువుందు - రందుసాధులు నిరతా = నందులై వసియింతు రంద - ధార్మికులకు కర్తలు - జెందరే లమలప్రకాశా - నందమ యము మహాసుఖశ్రీ-కందమాపరమ పదవాసము॥ వినరె॥

౪. సతతమచ్చట సాధులు - దీప్తకిరీటాం-చితమస్తకవిశిష్టులు- ఘననిష్ఠులు = నతిభక్తితో నీశ్వరాననము జూచుచు - స్తుతి జేతురో దేవ - శుభగదయానిధి = సతతమును నీసద్గుణావళి- నుతియొనర్తును నీదుసన్నిధి-నతులితానందమున నుండెదు- స్థితియొసంగితి వనుచు మ్రొక్కుచు॥ వినరె॥

Heaven to be desired.

౧౪౨ కీర్తన.

మోక్షము కోరతగినది.

రా—రేగుప్తి. తా—ఆది.

ఎప్పుడు బొందెదరనంత జీవన - మికను మీరు సోదరు లారా = తప్పక యేసుని శరణమొందుడి - దైవంబునుజేర॥ నెప్పుడు॥

౧. ప్రభుడగుక్రీస్తుని వాక్యమిదెప్పుడ-బద్ధముగాదో ప్రియులారా = ఆ - విభుని - సత్యవాక్యస్థితి జ్ఞానము - విడువక నడువరె జనులారా॥ ఎప్పుడు॥

౨. మన పిత్రాలయమున గలవనేక ధా - మములు మనోజ్ఞకరములగుచున్ =జనియెద నే మీకంటె ముందం - దున నే బొందెడు స్థానమునకై॥ ఎప్పుడు॥

3. ఈశుండట నను గూచిన్ నివాసము - జేసెడు నంచిత ప్రీతిసదా - రాశియశ్రుజలమూడ్చిశోకమెడ - జేసియమర తనెసంగును దా॥ నెప్పుడు॥

౪. ప్రభుని సన్నిధికి జన మోక్ష సుఖ - ప్రాప్తిని దొలగును బాపములు = నావిభుడు శుద్ధమతికగు-సాక్షాత్కృతి విడుచు నందు సంతాపములు॥ ఎప్పుడు॥

౫. ఈ గతి దెల్పినక్రీస్తుని వాక్యము - లింపున వినరో జనులారా=మన - బాగుకొరకు ముందర జని మోక్ష - వాసుడయ్యెనో ప్రియులారా॥ ఎప్పుడు॥

God shall wipe away all tears from our eyes.

౧౪౩ కీర్తన.

నీతిమంతుల ప్రకాశము.

రా—మారువ. తా—త్రిపుట.

పరిశుద్ధి పరిశుద్ధి పరిశుద్ధియని వినబడు పురమదిగో-నపదరె ప్రియులార=పరమేశ్వరుని చేత - పరిపాలనముగల్గి-చిరమై భాసురమై సుస్థిరమై సుందరమైన॥ పరిశుద్ధి॥

౧. రవితోను కుముదబాంధవుతోను మరి దీప - చ్ఛవితోను దానికవసరమింత లేదు = అవిరతమున గ్రీస్తు డందుండు ప్రభతో సం-స్తవమై వైభవమైయుత్సవమై వెల్గుచునుండు॥ పరిశుద్ధి॥

౨. క్షుధయైనా మరి యే యాపదయైనా దగయైనా మొదలే లేకుందు న-ప్పురవాసులందు=మృదు జీవోదకములర్థిలి నిరంతరమిచ్చు - గుదురుగ నెదురుగ గూర్చుండి యువ రాజు॥ పరిశుద్ధి॥

3. ప్రభు కృపాసనము లో - పలినుంచి ప్రవహించి - శుభ మైన నదియుండి సుఖమిచ్చు నచట = నుభయ తీరములందు నుండు వృక్షములుసౌ-రభదీప్తిశుభములై - రక్షాఫలములిచ్చు॥ పరిశుద్ధి॥

౪. జననంబు మరణంబు సంసారసుఖబాధ - లనుభవించుట గల్గదా పురమునందు = మునునీతి కొరకాపదనుబొందు తన వారి-కనునీళ్లంతయు దుడుచుమనదేవుడందుండి॥ పరిశుద్ధి॥

౫. వెలకందరాని నిశ్చలమైన ఘనజీవ - విలసత్కిరీటముల్గల నప్పురమున - బిలిచినప్పుడె విభుని పెండ్లివిందుకు జేరు-కుల బంధువులకు నిచ్చల నిచ్చు దేవుండు॥ పరిశుద్ధి॥

O when shall I see Jesus.

౧౪౪ కీర్తన.

మోక్షమును ఆశించుట.

రా—అఠాణ. తా—ఝాప్.

ఎప్పుడేసును-జూచెదనే - నెప్పుడేసును = ఎప్పుడేలుదు-నప్పురంబున-నొప్పుగుల్కున-వానితోడనేను॥ ఎప్పు॥

౧. ఎన్నడేను వాని-సేవసేతు బ్రేమ-నున్నధారజేరి - మాయ మైన యీ-యెన్నరానిపా - పులలోకుల - నెన్నడేనువాసి-సుఖింతు ముక్తి॥ నెప్పు॥

౨. కోలుపోకయైనం - గోరుచున్నవాడ - గెల్వదేవుననుగ్ర
హమొందియుంటన్ - వెలయుప్రేమరె - క్క లనేనెగసి-చాల
నేసునొద్దకు-బోయెద॥ నెప్పు॥

౩. పాపదుఃఖులారా - మిమ్ముబాయుదునైతి - నిప్పుడేనుమీలో
సెలవు గోరినాడ-నింపు మిత్రులార - సత్యవంతులరై-పంపు
దునన్ను-మోక్షమార్గమున॥ నెప్పు॥

౪. వ్యాకులంబులోన - వైరపుశోధనలు - మీకు మార్గమం
దు-సంఘటించెనేని - మ్రొక్కు డేసుమీ - రలువిస్మృతిన్ బోక
చింతల-న్వారిమీదవేసి॥ యెప్పు॥

౫. పూనిప్రేమ విశ్వా - సనిరీక్షణంబు - లను వర్మములన్వే
లసియుందురపుడు - సున్నొందినన్-యుద్ధముల్ మిమ్మున్-
గొనిపోవు నేసు-పరంబునకు॥ నెప్పు॥

Lift up your heads O ye gates.

౧౪౫ కీర్తన.

మో క్ష ప్ర వే శ ము.

రా - ముఖారి. తా - ఆది.

ఎంతో - శృంగారమైనది - యేసునిచరిత - మిదియెంతో
వేడ్కైయున్నది - మోక్షప్రవేశము॥ అంతట తేజోవంతుడు
క్రీస్తుడు - చెంతనుదూతా-శ్రితజనపజ్క్తులు - వింతగ నడునగ
సంతత నవ్యవ-సంతము గల్గియ - నంతజీవరస - షంతఫలోపవ
నాంతరములుద - త్ప్రాంతంబునగల - పరమ పురమునకు=సం
తసమునజనెజయశబ్దముతో॥ నెంతో॥

౧. తెరిచి - ముయ్యంగరానట్టి - ద్వారములారమీ - శిరముల్దె త్తుకొనియుండండీ - అనాదిగనుండు వరకవాటములారా మీరె-యెత్తంగబడుడీ=సురచిర మహిమ స్ఫురణలుగలమీ-దొరతన పరిశు-ద్ధుల కరులగు భీకరదురితాత్ముల-దురమున జడిపి య-పరిమిత బలజయ-బిరుదాంకితుడై-చిరముగ నూతన-యెరుసలేమపుర-పరిపాలన తత్పరుడై యిదిగో=నెర వుగ వచ్చెను-నిజభక్తులతో॥ నెంతో॥

౨. సుందర మందానిలమందు-జీవసంజీవా-నంద సౌఖ్య ప్రదమై యుండే-రేబగలంటని-మందిర వాసులప్పుడు-జయ జయ శబ్దముల=పొందుగ క్రీస్తుని పొగడుచు పాడుచు-నందరు పరమా-నందంబున జె-న్నొంది తనందరి-కిందగు రాజుగ-ఘన వందనములు-వరుసనొనర్చుచు-నందముగా ప్రభు-జెందిన భక్తుల-బృందములగు దగు-విందు లొనర్చిరి=పొందిక కలిగెను-భూమికి ముక్తికి॥ నెంతో॥

౩. వెలలే-ని బంగారంపు కిరీటములు-చెలిమిగ పరిశుద్ధవంతుల-శిరముల్పై బెట్టి-కళలీను ధవళవస్త్రములు-గట్టంగ నిచ్చి-చెలువుగ మరి హా-రల చేతులలో-పల విజయార్థ ప్రవర్ణము లొసగి స-కల దూతలు భ-క్తులతోగూడి వి-మల పీఠము ముంగల నిలువంబడి-పొలుపుగ తమ దే-వునకును క్రీస్తుని-కెలమిని స్తోత్రము-బలఘనమహిమము=గలుగును గాకని-పలికి నుతించిరి॥ యెంతో॥

౪. పరిశు-ద్ధవంతులప్పుడు-శాశ్వతానంద-భరితులై వీణలు ధరియించి-పాటలు పాడుచును-గురు రాయడైన తమప్ర భుని-గుణములు వర్ణించి=కరుణను మీర-క్షమ చేయుము

నం - దరిధరణింగల - నరవంశస్థుల తరములలోనుం - చరుదుగ
దేవుని కొరకు గదా మము-కొనియుంటిరిమరి-మురువుగనిక
దే - వునిసముఖంబున - దొరలునుయచర్చక - వరులజేసితిరి=
ధర యేలుదుమికసరియని మ్రొక్కిరి॥ యెంతో॥

Employment of children in heaven.

౧౮౯ కీర్తన.

బాలురయొక్క మోక్షకాలక్షేపము.

రా—ఆనందభైరవి. తా—ఆది.

మహిమ మహిమ మహిమ యనుచును - శిశులునిర్మల వినోద-ధ్వనులనిలుతురు = అహహామాయఘుంబులెల్ల - నణచె వీనినామమనుచు-బహువిధంబులైన పాట-ల్పాడుచు నాడుచు వేడుచు గూడుచు॥ మహిమ॥

౧. శతసహస్రసంఖ్య మించిన - బాలసం - చయముప్రభువు గద్దెచుట్టున=నతులితంబు లైనకాంతి-గతుల నమరమింట బాడ - నీతీరు నెవరు దెచ్చిరచటి - కేగతినిగూడిమ్రోగగ సాగిరి॥ మహిమ॥

౨. విమలమైన మతుల జేయగా - నెవడు తనదు విలువలేని నల్లజల్లగ = సమసెనోయఘుంబులట్టి - జనకుడైన ప్రభువునెదుట - నమలకోమలంబులైన - యాటలపాటల మీటుచు జాటుచు॥ మహిమ॥

3. తాము ప్రభువుకృపను మిగులను - జూచియతనిదయను లోకమందు వేడ్కను = ప్రేమజెంది యిపుడుగొర్రె - పిల్ల

ర్యైన ప్రభువునెదుట - తాముమోదమలర నిలిచి - వేమారు
దా మెల్లనామోము ప్రేమించి॥ మహిమ॥

When I can read my title clear.

౧౮౭ కీర్తన.

మోక్షనిరీక్షణ మన యోదార్పుగా.

రా—సావేరి. తా—త్రిపుట.

కన్నుల్ దుడుచుచున్నాను - నాశోకించు - గన్నుల్ దుడు
చుచున్నాను = సన్నుత మోక్ష విశ్రమ స్వతంత్రతను నే-
పన్నుగ గనువేళ-బ్రతిభయమునువీడి॥ కన్నుల్॥

౧. ఈలోకమాత్మపయిన్ - గయ్యము సేయనెదిరిన నరకా
స్త్ర=ప్రకరమెగువపడిన - ప్పటికింబిశాచోగ్ర - తకునవ్విద్వ
ష్ట్యుగ్ర-తరలోకమెదిరింతు॥ కన్నుల్॥

౨. నాయిల్లు నామోక్షము - సమస్తమా - నాదైవమునున్న
పో=పాయమ్ము నంజేరె - మాత్రమైనన్ చింతా - మేఘరఘుం
ఝానిలము-ల్విసరినగా సరకుగొనను॥ కన్నుల్॥

౩. అటతత్సుఖాంబోధిలో - నాయలసాత్మ - నదురగా స్నాన
ముసేయింతుగా=పటుశ్రమతరంగమొ - క్కటైన - విశ్రామ-
స్ఫుటమానసముమీద-పొలగాకపోవును॥ కన్నుల్॥

In the Christian's house in glory.

౧౪౮ కీర్తన.

అలసటనొందినవారికి విశ్రాంతి.

రా—సేహనా. తా—ఛాప్.

యోర్దాన్ మహానది - యోర నవ్వలివైపు - వరలెడు నేదేనువరో - పవనము = సిరినెచ్చు నాసార - రమణీయస్థలమున - భూరుహములు జీవ - భూరుహములై యుండు॥ యోర్దాన్॥

౧. ఆ యెడ వికసించు - నా వృక్షముల నీడ - నూరట వడచూపెడు మీకెప్పుడు - నాయాసములనొంది సడలిన వారికి విశ్రాంతినది యిచ్చును-సుఖంబుగా-న్యాయము మహిమయు గల సత్క్రైస్తవ - సందోషముల నెన్నికను - వసించెడు నాయాత్మగల కోరికలన్నిట నెరవేర్చును - రక్షకుడాయెడ-నక్షితుడై యుండు॥ యోర్దాన్॥

౨. ఆ పరమానందపదమున నా యునికి-కొద్దిపాటియదిగాగా నేరదు-ఆ పురమెన్నడు-లయముల నొడయక-నా యెడ నాయత్తమై - భాసిల్లెడు - నా పుటభేదనమందలి నెప్పులు-రోగము లెన్నటికై - ననాడదు = నాపాలుగా నేరదక్కడి దుఃఖము - దౌర్భాగ్యమెన్నడు-నా యేసుదయ చేసి॥ యోర్దాన్॥

౩. ఆ పరమస్థానమందువ నే జీవ-శిఖరణ్యాధరుడౌదు-నా-పురంబున-నపజయమొంది నివాసము పొందొట్టి-కొను మృత్యుముక్తాత్మ లా-లకింపుడు మీ పరమానందముల నాభరటింపుడు - సంతోషముల తోడనే - యెదుర్కొను = డాపట్లబట్టు శుభోదయ మక్కడి - మహిమ స్వతంత్రుల-సేయుద్ధు స్తుతిగీతి॥ యోర్దాన్॥

౪. సకల దిగంత సమంచిత విజయము - మీ యందు నెర
వేంది తా- రసిల్లగ - నకలంక హృదయులరై - యాభజించం
చండి- వెడలుచు వెడలుచు మీ-రఖండమై-యిక మీకుగాను
గృహంబొందు-సియోన్యాను-నది వేగదరవంబడుగా - ఘనంబు
గా=నీకు మనోహరమైన యెడ్డంబందు-దొరుకును జురుక్కున
గరుకున కొరుకక॥ యోర్దాన్॥

Beautiful Zion built above.

౧౭౯ కీర్తన.

మోక్షము శృంగారమైన నగరి.

తా—హుసేని. తా—ఛాప్.

శృంగారమా నగరి - సియోన్యాన్ మీద - బొంగారునది
బాగులన్=శృంగారమా పురి-స్నేహింపనగు నాకు - శృంగా
రమా గవు-నులు ముత్యముల బోలు॥ శృంగార॥

౧. శృంగార గృహ భాగముల వెల్గు దేవుడౌ - శృంగార
ముత్యపు గవునుల నాకతమై = శృంగారముగ దెరచుచు
న్నాడు నిహతుడు-రంగాతు గల్వరిమెట్టులో బొంగుచు॥ శృం
గార॥

౨. శృంగార మోక్షమగ్గలముగ నక్కడన్-సంగతమా వెల్గుగా
దూతల్ వెల్లని=యంగదట్టము దాల్తురచ్చట వీణలన్ - బొం
గందు మేళముల్ పాటల నెడలేక॥ శృంగార॥

౩. అక్కడ రక్షకు నప్పాదములసేవ-నెక్కుడై పాలొందు
దును-మధుర గీతిలో=నక్కడి యక్కడి నుదురుల గన్పడు-
నక్కజముగ గోటీరముల్ గేలన్ జయలేఖల్॥ శృంగార॥

౪. ముక్తాత్ము లక్కడ మెరయుదుర్ వలువలన్ - రక్తాత్ము లెల్లరు సుఖముల నుందురు=సక్తిగాలువ నుపనను దెత్తు నక్కడ-యుక్తము మధురము-విశ్రాంతి నా కాదన్॥ శృంగార॥

౫. సింహాసనము యేసు-నది యాటబాటల - నహహదూత లది-శృంగార విశ్రాంతి=బాహుళికముగా నేరదలసి పో నేరదా హితమది శృంగారావాస మాయెడ॥ శృంగార॥

౬. నా నేత్రములు నాదు-రక్షకు నూచించు-నను వెంబడించండి పరలోకమున కేగ=ననపాయమగు మోక్షవాసులై-సుఖియింప - నెనలేని వడితోడ - రా నాతో గడగుడు॥ శృంగార॥

Heaven is my home.

౧౫౦ కీర్తన.

మోక్షము విశ్వాసుని గృహము.

రా—సురట్. తా—అట.

ఆనందమగు ముక్తియే నా మందిరము = జ్ఞాని మానుగ జూచు - దాని సుందరము॥ ఆనంద॥

౧. పరదేశి వలె దేహావరణమందుందున్ - ధరణి కాననముగా దర్శించుచుందున్ - నెరి దుఃఖసుఖములు- సరిగా భావింతున్=పరిశుద్ధాత్ముని వేడి-పరి తృప్తినుందు॥ నానంద॥

౨. బహు శోధనలు నాపై - బడి వచ్చునపుడు - నహితాంధతమము నన్నడ్డుకొన్నపుడు - నిహ బాధలన్ని నాకెదిరించినపుడు=నహహ యేసునివల్ల - నమృతుడనెపుడు॥ నానంద॥

౩. ముందు నామనసు-దేవుని కప్పగింతుఁ-నందరి నస్మత్తుల్య
ముగా ప్రేమింతుఁ-సందేహ రాహిత్య- సరణిలోనిల్తుం=
బొందబోయెడి ముక్తి-భువి యందె గాంతు॥ నానంద॥

Dismission.

౧౫౧ కీర్తన.

అ ను జ్ఞ.

రా—ఆనందభైరవి. తా—అట.

పం-పించుమీ శా-పం-పించు దేవా=మంచి దయ నించి-
మము బెంచి దీవించి॥ పం॥

౧. పొందుగాను-మా-డెందములను=క్షేమా-నందముల దొం
దిలత-బొందగా జేసి॥ పం॥

౨. ఇందులోని - యీ - యందరున్ను = నీ-పొందుదగి - రక్షా
కృప-యందునుబ్బంద॥ పం॥

౩. దిట్టమైన-యీ నట్టడవిని-పట్టి ప్రయాణంబు జను-నట్టి
యెడ దేచిఁ॥ పం॥

౪. సరస సువిశే - షస్వనంబు-కొరకు నుతి ఘనతయుఁ
గరమొసంగెదము॥ పం॥

౫. సారకున్నిగ-షాఫలంబుల్=గోరి మా యెడల-బ్రతుకుల
యందు మెరయ॥ పం॥

౬. సారసత్య వి-శ్వాసులనుగా=మారిమి జూపట్టూలా-గున
మమ్ము జేయ॥ పం॥

౭. ఇటులనిట బిలచి వే-సుటకు నాజ్ఞ=దిటముగా-నియ్య-న
మో-దించి యుండెదము॥ పం॥

౮. దూత పక్ష వ్రాతములపై=చాతురిగ ముక్తి సం-స్థానంబు జేర॥ పం॥

౯. యేసుతోడగ - సదా సుతేజో - ని - వాసితో ల్లాసతగ బ్రబలగాజేయు॥ పం॥

Sing forth the honour of His name, &c.

౧౫౨ కీర్తన.

క్రీస్తుకు మంగళాచరణ.

రా—పంతువరాళి. తా—త్రిపుట.

మంగళము పాడరె-క్రీస్తుని జయ - మంగళము పాడరె= యో ప్రియులారా-మంగళము పాడరె=మంగళము పాడి దు-స్సంగతిని వీడి ప్రభు-సంగులను గూడి మది-పొంగుచు జెలంగుచును॥ మంగళము॥

౧. రాజులకు రాజని-దూతలచేత - పూజగొనువాడని=తేజమున సూర్యునికి-దీప్తి యిడు సద్గుణ వి-రాజితుని సాధుజన-రక్షకుని పక్షముగ॥ మంగళము॥

౨. కరుణ గలవాడని - పాపుల బ్రోచు - బిరుదుగొనివాడని= మరణమునుదాని బరి-మార్చిన ఘనశక్తిగల-పరమ గురుడితడె మన-పాలివాడని శుభ॥ మంగళము॥

3. సంగీతము పాడుచు-సువిశేష ప్ర-సంగముల గూడుచు= నింగికిని భూమికిని-నిత్యముగ నేలదగు-శృంగారపు రాజునకు-క్షేమమగు నామేనని॥ మంగళము॥

Prayer for Help.

౧౫౩ కీర్తన.

సహాయముకొఱకు ప్రార్థన.

రా—రేగుప్తి. తా—ఆది.

నాయేసునాథా - ననుజూడవె - నా జీవనాథా=నాయేసు నాథామా--నవపాపమోచక-నీయనుగ్రహము చే-నిరతంబు భువిలోన॥ నాయేసు॥

౧. వింటిని నేను-నాహృదయంబు-వింతబొందఁగను=మింటనుండినీవు-మేదిని కరుదెంచి-యొంటినర్పించితి-వునరంగ నాకొఱకు॥ నాయేసు॥

౨. నీయానతులను-నిజముగమీఱి-నేనుంటిమున్ను=నాయెదను గుందుచు-నా పాపములకొఱకు-నీ యొద్దఁజేరెద-నిజరక్షకుఁడవనుచు॥ నాయేసు॥

౩. ఏను నీనెనరు-రుచిజూచితి-నిదియెంతో తనరు=దీనుఁడనగు నేను-దృఢకృతజ్ఞత ప్రేమల్-గానుపింపఁగనీ - కడకువత్తును దేవ॥ నాయేసు॥

౪. నేనశక్తుఁడను-నినుసేవింప - నిత్యంబుధరను=గానఁబ్రార్థనఁబూని-ఘనుఁడవని నమ్ముచు-నానందమునవత్తు - ననిశంబు నీదరికి॥ నాయేసు॥

౫. దయచేయవయ్యా-సత్యాత్మను-దాసుని కయ్యా=దయచేయఁగదాని-దానివలనఁగల్గుఁ-బ్రియముగ నీసేవ-పెంపుసేయఁగశక్తి॥ నాయేసు॥

౬. నీవు నాతోడ-నెప్పుడునుండు-నిజమొనగూడ=నీవు నాతోనుండ - నిర్భయముగనేను - ద్రోవఁబోవుదునిన్ను - స్తోత్రంబుచేయుచు॥ నాయేసు॥

Now is the accepted time.

౧౫౪ కీర్తన.

ఇదే రక్షణ సమయము.

రా—ఎరుకలకాంభోజి. తా—ఆది.

ధరణిలోని ధనములెల్ల-ధరణిపాలై పోవును-గరిమతోడ
నీవు గైకొను-నిరతముండెడి ధనమును॥ ధరణి॥

౧. యేసునందు నిత్య జీవం - బిపుడు దేవుండిచ్చును - దీసి
కొనుము దాని వేగము - దివ్య వరమౌగ నమ్మికన॥ ధరణి॥

౨. విడువు నీదు పాపములను - దడవు సేయఁబోకుమీ-విడు
వకున్న నీకు గల్గు - వేదనాధిక్యంబు పో॥ ధరణి॥

౩. పరుల మాటలఁబట్టి నీవు - పడకుమోసమందున - నరుల
కొఱకు జీవమిచ్చిన - పరమ ధాముని నమ్ముమీ॥ ధరణి॥

౪. తలఁచుకొనుమీ ధరణిలోన - నిలుచు కాలమంతట-విలు
వలేని యేసు ప్రేమ-విధము చక్కఁగ నెఱుఁగుచు॥ ధరణి॥

౫. దేవ కృపను బోలునట్టి - దివ్య భాగ్యంబొక్కటి - నీవు
చూడఁబోవు మిత్ర - నేలనెక్కడ వెదికినన॥ ధరణి॥

Come to Jesus.

౧౪౪ కీర్తన.

యే సు యొ ద్ది కి ర ం డి.

రా—సారంగ. తా—ఆది.

రండీ యేసుని యొద్దికి-ప్రియులార మీరు-రండీ యేసుని యొద్దికి రండి రండియని రంజిలఁబిలుచుచు-నుండెడి రక్షకుఁ డొసఁగెను బ్రాణము॥ రండీ॥

౧. మీరు పాపంబులఁద్యజించి-యేసుని కడకు - రారే వేగ ము విశ్వసించి-మీరు వచ్చినను మిమ్మును ద్రోయడు-చేరెడు వారినిఁ జేర్చునుఁదనదరి॥ రండీ॥

౨. మీకు బ్రతుకేమి శాశ్వతము-ప్రియజనులారా - పోకుఁడీ యాశించి లోకమును-లోకాశలకును లొంగుటచేతను-మీకు ఘటిల్లును మెండగు దుఃఖము॥ రండీ॥

3. మీరేల జాలము చేసెదరు - ప్రియులారా వేగ - రారే కడు భాగ్య మొందెదరు - చేరవచ్చి చిరజీవము నొందుడ-పారముదంబును బడయఁగ దేవుఁడు॥ రండీ॥

What can I return unto the Lord!

౧౪౬ కీర్తన.

ప్ర భు వు కే మి వ్వ గల ను!

రా—ఆనందభైరవి. తా—అట.

ఏమి నేను సమర్పింతు-యేసూ-యెట్లునిన్ను స్తుతియింతు-ఏమి సమర్పింతు-హీనుఁడనగు నేను-కామితార్థములెల్లఁ-గలుగఁజేయు నీకు॥ ఏమి॥

౧. నేను మార్గము దప్పియుండఁగ - నన్ను-నీవు గంటివికరుణనిండఁగ - దీనపాపులను-దృఢముగఁ బ్రోవను - దానమిచ్చితివి-దనర నీ ప్రాణము॥ ఏమి॥

౨. అందఱి కొఱకీవు దెచ్చిన-మిగుల-యందమైన నిత్యరక్షణ-మంది నిన్ను వినుతి-పొందుగఁజేసెద-నెందుమట్టినుతి-యుత్తమప్రభు॥ ఏమి॥

౩. నీయందే యానందమొందఁగ-యేసు-నీదైన యాత్మ నా కందగఁ-జేయుమంచు నిన్నుఁ-జేసెదఁ బ్రార్థన - నాయందుదయచేసి-నామనవినాలింపు॥ ఏమి॥

౪. నేనుజేసిన యఘములెల్లను-కర్త-నీ యెదుటఁదలంచుకొం దును-నేను సిగ్గునొంది-నిజముగఁగుందుచు-నేనుఁ వేడుకొందు-నీ క్షమాపణ కొఱకు॥ ఏమి॥

౫. నన్ను నీవు స్థిరపరచుము-కర్త-యన్నిటనను బలపరచుము-తిన్నని మార్గమున-దృఢముగ నేగుచు-నిన్ను నేస్తుతియింతు-నిండుగ నెప్పుడు॥ ఏమి॥

Abide with me.

౧౫౭ కీర్తన.

ప్రభువును తోడైయుండుమని.

రా—బిళహరి. తా—ఆది.

నీవు తోడైయున్నఁజాలు - యేసు-నిత్యము నాకదిమేలు-నీవు ధరణినుండు - నీచపాపులనెల్లఁగావఁ- బ్రేమవచ్చి - ఘన ప్రాణమిడినట్టి॥ నీవు॥

౧. నినుబోలు రక్షకుండేడి-క్రీస్తు-ననుబోలు పాతకుండేడి-నినునమ్మువారలకు-నీ వెసఁగుచుందువు-దనరఁబాపక్షమ-దయచేత నిలలోన॥ నీవు॥

౨. నీపాటి బలవంతుఁడేడి-ప్రభు-నాపాటి దుర్బలుఁడేడి-
కాపాడుచుందువు-కలకాలమును నీవు- నీపాదసేవకుల-నీ నే
ర్పురంజిల్ల॥ నీవు॥

3. నీపాటి యుపకారి యేడి-కర్త-నావంటి కడుదీనుఁడేడి-
జీవులకునుగల్గు-జీవంబులిచ్చుచు - జీవాధారములొసఁగి-జీవు
లఁబ్రోచెడి॥ నీవు॥

౪. నీవంటి ధనవంతుఁడేడి-యేసు-నావంటి ధనహీనుఁడేడి-
ప్రోవులైయున్నవి-యీవులు నీయందు-నీవు వానినొసంగి-
నిరతంబుననుగావు॥ నీవు॥

Thou art my help alway.

౧౮౬ కీర్తన.

నీ వే నా స హా య కు డ వు.

రా—శంకరాభరణము. తా—అట.

నాకాలగతులెవ్వి-నాచేతులనులేవు-నాదుదేవ-యెప్పుడు-
నీకేవానిమీద-నిత్యాధికారంబు నిండియుండు॥ నాకా॥

౧. తల్లిగర్భంబునఁ - దనరసృజించితివి - ధరణినన్ను - నీవు
తల్లికన్నను మిగుల - దయచేతఁ జూచితివి - తండ్రినన్ను॥
నాకా॥

౨. పాపకూపమందు - పడియుండఁగా నన్ను- పారఁజూచి-
చెయ్యి - చాపి యేసు నిద్వారా-చక్కఁగాఁ దెచ్చితివిచాలు
దేవ॥ నాకా॥

)కాలములు-శోధింపఁబంపుదువు- శోభాయుక్త-ముగల్గఁజేయు - సొంపుగ వానిచే స్థూలశక్తి॥

౪. సకలకాలంబులఁ- జక్కఁగ లోబడి-సన్నుతింతు-నన్ను-నకలంకుఁగాజేయు- మనుచు వేఁడుచునుందు నధికాసక్తి॥ నాకా॥

God's Love and Help.

౧౫౯ కీర్తన.

దేవుని ప్రేమా సహాయములు.

రా—పంతువరాళి. తా—ఝాప్.

చూచుచున్నాము నీవైపు - మా ప్రియజనక - చూచుచున్నాము నీవైపు-చూచుచు నీ ప్రేమ-సొంపు సువార్తను-చాచుచుఁగరములు-చక్కఁగా నీవైపు॥ చూచు॥

౧. మేమరులమైయుంటిమి-మార్గమువీడి-మేమందఱము పోతిమి-ప్రేమచేనప్పుడు-ప్రియతనయు నంపించి-క్షేమమార్గము మాకుఁ-ప్రేమను జేసితివి॥ చూచు॥

౨. నినునమ్ము పాపులకు-వారెవరైన - నిను శరణుఁజొచ్చువారలకు-నినుఁడవుకే డెంబు-నీజగతిలోనగుచుఁ-గనుపరచుచుందువు-ఘనమైన నీకృప॥ చూచు॥

౩. నీ భయము మాయెదలను-నిలుపుము నీదు-ప్రాభవ మెునరంగను-నీ భయముచే మేము-వైభవమొందుచు-నేభయము లేకుండ-నీ భువినిఁగొన్నాళ్లు॥ చూచు॥

౪. దయఁజూచి మము నెప్పుడు-మంచివియన్ని - దయచేయుమెల్లప్పుడు- దయచేయుమనికోర-దయచేయరానివి - దయచేయఁగవలదు-దయగల మా తండ్రి॥ చూచు॥

Faith in Jesus.

౧౬౦ కీర్తన.

యేసును విశ్వసించుట.

రా—రేగుప్తి. తా—ఆది.

యేసుని సేవింపఁదయచేసితివి - ప్రేమస్వరూప - యేసు-దాసులనందరి దరిఁజేర్చుటకును - వాసికెక్క పరవాసముచేసెడి॥ యేసు॥

౧. ఆదియందు భూమ్యాకాశంబుల - నాదిశక్తి నింపారసృజించిన॥ యేసు॥

౨. శత్రువులగు జనసంఖ్యను బొడగని - మిత్రుఁడగుచుఁదన మేనుసెసంగిన॥ యేసు॥

3. పాపులెల్లఁదన ప్రాపుగోరుకొని-దాపుగరండని దయచేఁబిల్చెడి॥ యేసు॥

౪. సకలశుభంబులు చక్కగనిచ్చుచు-సకలభక్తులను సమముగఁజూచెడి॥ యేసు॥

౫. తన్నునమ్మకొనియున్న దీనులకు-దన్నుగనుండెడి సన్నుతుఁడగుమా॥ యేసు॥

౬. చక్కని గుణములు లెక్కలేక తన-చక్కనియాత్మను చిక్కగఁబట్టిన॥ యేసు॥

౭. లోకమంతయును లోఁబడుచుండఁగ-నేక ప్రభువై యేలుచుండుమా॥ యేసు॥

The Sinner's Call.

౧౬౧ కీర్తన.

పాపిని పిలుచుట.

రా—మధ్యమావతి. తా—ఆది.

రమ్ము రమ్ము పాపాత్ముఁడ-రమ్మురమ్ము-నీతండ్రికడకు రమ్ము రమ్ము - రమ్ము తండ్రి నిన్ను రమ్మనుచున్నాఁడు - సమ్మతితోడను నెమ్మది బొందంగ॥ రమ్ము॥

౧. ప్రేమచేతఁబంపె-ప్రేమ సువార్తను-ప్రేమస్వరూపుఁడు-ప్రేమచే నినుబిలుచు॥ రమ్ము॥

౨. నిన్ను గనికరించి-నిన్ను బ్రతిమాలుచు-నిన్నుఁబిలుచుతండ్రి-యున్నాఁడు కనిపెట్టి॥ రమ్ము॥

౩. క్రీస్తు నీయాజకుఁడు-క్రీస్తు నీరక్షకుఁడు-క్రీస్తు యేసుని నమ్మి-క్రీస్తుని పిలుపున॥ రమ్ము॥

౪. చచ్చిన పాపులు - వచ్చినఁదనకడకు - నిచ్చు చిరజీవంబు-విచ్చలవిడిగాను॥ రమ్ము॥

౫. విడువుము పాపంబు-విడువు మీలోకంబు-విడువుము సకలంబు-తడవు సేయకనీవు॥ రమ్ము॥

Prayer for Grace.

౧౬౨ కీర్తన.

కృపకొరకు ప్రార్థన.

శ్రీరాగము. తా—అట.

ఆలింపుదేవా - నామనవుల-నాలింపుదేవా - ఆలింపు నా దేవ-యన్ని సమయంబులఁ-జాలఁగనపరచుచుఁ - జక్కని నీ దయ॥ ఆలింపు॥

౧. సకల సత్యభాగ్య-సంపద నీయందు-వికలంబుగాకుండ-వెలయునెల్లప్పుడు॥ ఆలింపు॥

౨. పలుమారు నీవొసఁగఁ-బరమభాగ్యంబులు - పొలిసిపోదు నీదుకలిమికాసంతైన॥ ఆలింపు॥

౩. నాయఘములన్నియు-నా తండ్రిక్షమియింపు-నీయనుగ్ర హముచే-నీసుతుని కృతమున॥ ఆలింపు॥

౪. నీయాజ్ఞలన్నియు-నేను జక్కఁగసల్ప-నీయందునమ్మిక-నెగ డింపుమనిశంబు॥ ఆలింపు॥

౫. నీ సేవయొనరింప-నిండుగనిలలోన-నీ సేవకునికిమ్ము-నీపరి శుద్ధాత్మను॥ ఆలింపు॥

The Love of Christ.

౧౬౩ కీర్తన.

క్రీ స్తు యొ క్క ప్రే మ.

రా—ముఖారి. తా—ఆది.

నీవే నా ప్రియుఁడవు-యేసుప్రభు-నీవే నా యొడయుఁ డవు-నీవే యనాదిదేవపుత్రుండవు-నీవేలోకమెల్లనేర్పఁగఁజే సితివి॥ నీవే॥

౧. పరమందు నీ కుండు-పరమభాగ్యంబులు-నరకాయత్తుఁడ నైన-నా కొఱకు విడిచితివి॥ నీవే॥

౨. నీవేననుఁబ్రోవ-నెనరుచేనేతెంచి-నీవే నీ తండ్రికి-నీ రక్త మిచ్చితివి॥ నీవే॥

౩. నేనెవరిఁబ్రేమింతు-నీ కంటెలోకమున-నేనెపుడు మరు వను-నీ ప్రేమ నా కర్త॥ నీవే॥

౪. నీ సేవనేగోరి - నిన్నేప్రీతిపరతు - నీ సేవకుఁడనైన-నేనె ట్లు నినువిడుతు॥ నీవే॥

౫. సకలంబు నేవెడి - చక్కని రాజవు - సకలాధికారంబు-చక్కఁగఁజేయుదువు॥ నీవే॥

౬. నీ సేవకుల నెల్ల-నేర్పుగా నేలెదవు-నీ సేవకులుఁ పొంద-నిత్య సాహాయ్యంబు॥ నీవే॥

Praise.

౧౬౪ కీర్తన.

దేవుని స్తుతించుట.

రా—ఎరుకులకాంభోజి. తా—ఆది.

స్తోత్రము-చేయుదు నిన్ను-స్తోత్రము! స్తోత్రము-చేయుదుము-సుస్థిరదేవుని - గాత్రము నాత్మయుఁ-గల్గు కాలమంత స్తోత్రము॥

౧. సర్వశక్తిచే-సర్వము సృజియించి-నిర్వహించుచుండు-నేర్పరివగు దేవ॥ స్తోత్రము॥

౨. జీవులకెల్లను-జీవంబులిచ్చుచు-జీవరక్షణంబు-చేయుచుండు దేవ॥ స్తోత్రము॥

౩. నీతిన్యాయములు-నిత్యంబు చూపుచు-ఖ్యాతివెలింగెడు-ఘనతగల్గు దేవ॥ స్తోత్రము॥

౪. శత్రులమగుమాకు - మిత్రుఁడవగుచునీ-పుత్రునిబంపిన-పూర్ణదయాళుఁడ॥ స్తోత్రము॥

౫. పాపులమగుమాకుఁ - బాపక్షమాపణ-మేపారయేసునందుఁ-జూపుచుండు దేవ॥ స్తోత్రము॥

౬. సకలయోగ్యగుణ-సంపదచేతను-సకలకాలంబుల-సంతసి
ల్లు దేవ॥ స్తోత్రము॥

౭. మహిని నిన్నుఁ గొల్చు-మనుజులకెల్లను-మహిమనిచ్చుచు
ను-మహిమనుండు దేవ॥ స్తోత్రము॥

The Plan of Salvation.

౧౬౫ కీర్తన.

ర క్ష ణ మా ర్గ ము.

రా—సౌరాష్ట్ర. తా—అట.

వినరే యేసుక్రీస్తుబోధ-మదిని-గొనరే-యాతని సద్బోధ-
వినిన యేసునిబోధ-విశ్వాసమున మీరు-గొనియెదరు నిజము
గ-గొప్ప భాగ్యంబులు॥ వినరే॥

౧. దారిదొలఁగియున్న-వారినెల్లను బ్రోవఁ-గోరివచ్చితినం
చుఁ-గూర్మి యేసువు దెల్పె॥ వినరే॥

౨. మన పాపములనెల్ల-మనకొఱకు వహియించి-మనయందు
దయచేతఁ-దన ప్రాణమర్పించె॥ వినరే॥

౩. మాఱు మనసునొంది-మరలరమ్మంచువే-మాఱుబిలుచు
యేసు-మైత్రినిఁదలఁచుచు॥ వినరే॥

౪. తనయాజ్ఞగైకొని-తనసేవఁజేసెడి-మనుజులకొసఁగును-
మనసున నెమ్మది॥ వినరే॥

౫. తాను నడిచిన త్రోవ-తన జనులు ద్రొక్కను-తానెప్ప
డుచేసును-తగిన సాహాయ్యంబు॥ వినరే॥

Holding fast to Jesus.

౧౬౬ కీర్తన.

యేసుని హత్తుకొనియుండుట.

రా—మధ్యమావతి. తా—ఆది.

నిన్ను నేను విడువను దేవ-నీవు నను దీవించువరకు-నిన్ను నమ్మిన వారలనెల్ల-నీవు చక్కఁగ దీవించెదవు॥ నిన్ను॥

౧. నేను శత్రువునై యుండంగ - నీవు నాపై నెనరుఁజూపి - దానమిచ్చితివి నాకొఅకు-దారుఁడౌ నీ ప్రియపుత్రుని॥ నిన్ను॥

౨. త్రోవఁదప్పి తిరుగుచుండి - దుడుకునైన నన్నుఁగాంచి-ప్రోవగోరి మదిని నీవు త్రోవను బెట్టితివి నన్ను॥ నిన్ను॥

౩. నాటనుండి నేఁటివరకు - నాకుఁగల్గిన శోధనములలో-నేఁటుగా నను గాచిన వాఁడవు - నీవు గావా యో నా తండ్రి॥ నిన్ను॥

౪. ఇంతకాలము నన్నుఁగాచి - యిఁకను నన్ను విడువవనుచు-సంతసించి మదిని నేనుఁ-జక్కఁగ నీదరినిఁజేరి॥ నిన్ను॥

౫. నీవు గాక యెవరున్నారు - నేలపైని ననుఁగాపాడఁ-జేవలేని నాకు నీవు చేవఁ గలుగఁ జేయఁగలవు॥ నిన్ను॥

౬. అడుగువారి కిచ్చెద నన్చు - నానతిచ్చినావు గాన-నడిగెద నిన్ను సాహాయ్యంబు - నాత్మవై యున్నట్టి తండ్రి॥ నిన్ను॥

౭. నాదు ప్రార్థన లన్నియు నీవు-నీదు కృపచే నాలకించి-నీదు సరణిని నిల్పి నన్ను - నేర్పు దనరఁగ రక్షించితివి॥ నిన్ను॥

Christ, all in all to us.

౧౬౭ కీర్తన.

మ న ము క్రీ స్తు సొ త్తు.

రా—ఆనందభైరవి. తా—అట.

నేను నీవాఁడను దేవ - నిక్కంబుగ - నేను నీవాఁడను దేవ - వీనుల నీ ప్రేమ - వివరమాలించుచు - మేను నాత్మయు నిత్తు - మేలొసఁగు నీకిపుడు॥ నేను॥

౧. ఘనుఁడవైన నీవు-గలిగించితివి నన్ను - మనుజలోకము నందు నిను నేను సేవింప॥ నేను॥

౨. నాకు నవసరమైన - నా నా వస్తువులిచ్చి - నీకటాక్షము నన్ను-నిల్పుచున్నదిగాన॥ నేను॥

3. నా దోషములనుండి - నన్ను రక్షింపను - నీదు పుత్రునిఁ బ్రేమ - నిండార నొసఁగితివి॥ నేను॥

౪. నే నఘములచేత - నిజముగఁ జావఁగ-నీ నెనరుచేనన్ను-నీవు బ్రతికించితివి॥ నేను॥

౫. నాతనువు నాత్మయు - నాకుఁగల్గినవన్ని - నాతండ్రి యిచ్చితివి - నాకు నీ కృపచేత॥ నేను॥

స మా ప్తి.

కీర్తనలయొక్క మొదటి వాక్యములు.

అ. వైపు.

అంతమునాటి వృత్తాంతము - - - ౧౫౯
అందమైన క్రీస్తుకథ మీరాలించరయ్యా - - ౬౮
అదిగో క్రీస్తుడు మేఘారూఢుం - - ౧౫౩
అదుగో దేవుని ప్రేమ దయాశబ్దంబు - . ౭౭
అదుగో నాడు యిలకు వచ్చి - - ౧౫౬
అనాదియైనటువంటి వాక్యము - - - ౬౧
అపుడచట కాదు లుప్పాంగిరి - - ౮౫
అయ్యో నరులారా పాపము వచ్చె - - ౫౭
అయ్యో మానవులారా పాపము - - ౫౪
అయ్యో యిది యెంత దుఃఖము - - ౧౫౮
అహహ సిలువయొద్దనైన కాలమది - - ౮౬

ఆ.

ఆచరించుచున్నాము - - - - ౭౫
ఆనందమగు ముక్తియే - - - ౧౭౬
ఆ యంధకారంపు రేయిలో - - - ౮౩
ఆలింపు దేవా - - - - ౧౮౬

ఇ.

ఇంత నిశ్చింతగ నున్నావేమి - - ౧౧౨
ఇకనేమి గతి యున్నది - - - - ౧౦౪
ఇదిగో గొల్లెల కాపరి - - - ౧౩౭
ఇదిగో నా శిష్యులార యెరుక - - - ౪౪
ఇదిగో శుభదరక్షణము - - - ౬౩
ఇది యెహోవా కలిగించిన దినము - - ౨౭
ఇదెగదా జనులార విజ్ఞానపదము - - ౧౦౩
ఇప్పటి నరులార యిక వచ్చు - - - ౧౫౫

	పైపు.
ఈ.	
ఈ సంసారము విడిచినపుడు	౧౫౦
ఉ.	
ఉత్తమమైనది యెహోవావాస	౧౫
ఉదయించినాడు క్రీస్తుడు నేడు	౬౫
ఉన్నపాటున వచ్చుచున్నాను	౧౨౨
ఉన్నవిధమున నేనన్నిటినెడసి	౧౨౩
ఎ.	
ఎంతో శృంగారమైనది యేసుని	౧౭౦
ఎందుకె చింతించెదవు నాడెందమా	౧౧౭
ఎప్పుడు బొందెదరనంతజీవన	౧౬౭
ఎప్పుడేసును జూచెద నేను	౧౬౯
ఎవరు భాగ్యవంతులౌదురు	౬౭
ఏ.	
ఏది నా విశ్రాంతి ఈ లోకమందు	౧౬౩
ఏమాశ్చర్యము ప్రియులార	౮౯
ఏమి నేను సమర్పింతు	౧౮౧
ఏమి లేదు సుమీ జగములో నేసుని	౧౧౪
ఓ.	
ఓ పరిశుద్ధాత్మ మోక్షయుక్త	౪౩
ఓ మనుజులార దేవుని వేడ	౨౧
ఓ మా తండ్రి నీదు నామము	౪౨
ఓహోయి మా యన్నలార	౧౧౦
క.	
కటకటా నా రక్షకుడు రక్తబిందు	౭౮
కటాక్ష మిసుమంతయు నాకొసగిన	౪౬
కనుడీ బాలులయెడ	౭౩

వైపు.
కన్నుల్ తుడుచుచున్నాను - - - ౧౮౩
కారుణ్యాంచిత భావదేవ - - - ౪౫
క్రీస్తున్నతని సిల్వయుఁ - - - ౩౩
క్రీస్తు వారిని దలచవే పాపపు - - ౧౪౧
క్రీస్తు సత్కరుణా ప్రకాశంబు - - - ౧౦౨
కోరుకొని యున్నాము యేసు - - ౧౪౫

గ.

గానము జేయుడు సుకీర్తనను - - - ౬
గొల్లబోయడు యేసు - - - ౧౩౯

ఘ.

ఘనయెహోవా నను దేశాంతర - - - ౪౮
ఘనుడు చరాచర కర్తఁ - - - ౧౪
ఘనుడైన యెహోవా గద్దె - - - ౫

చ.

చూచుచున్నాము - - - - ౧౭౪
చూడరె క్రీస్తుని జూడరె - - - ౭౮

త.

త్రాహిమాం క్రీస్తునాథ - - - ౪౭
తెల్లవారిన వేళ తెలివొంది - - - ౩౮

ద, ధ.

ధరణిలోన ధనముల్లెల్ల - - - ౧౭౦
దాసుల ప్రార్థన దప్పక యొసగెడు - - ౪౨
దివ పది శుభవర్తమానం - - - ౧౦౮
దేవా దివ్యానంత ప్రభావ - - - ౨౬
దేవా నీకిపుడు స్తోత్రము - - - ౩౭
దేవా లోక కష్టాంబుధికి - - ౬౫
దేవుడిచ్చిన దివ్యశాస్త్రమిదేను - - ౧౦౫

	వైపు.
దేవుడు వింతగా వర్తించెడు	౧౪౩
దేవుని యమలత నా గొర్రెపిల్ల	౧౨౧

న.

నన్ను గన్నయ్య రావె	౧౧౭
నా కాలగతులెవ్వి	౧౬౩
నాడు వచ్చినట్లుగాదు నేడు	౧౫౪
నా దేవుడైయుండే రాజ	౮
నాయన్న రాగదె ఓ యేసు	౯౦
నా యాత్మ అంధకారంపు	౯౩
నా యాత్మ లేడీకొనుమా	౧౧౬
నా యేసు నాథా	౧౮౯
నా రక్షకుడా దాచు	౪౯
నిజముగా పుణ్యాత్ముడొకడీ	౫౭
నిన్ను నేను విడువను	౧౯౦
నీ చరణములే నమ్మితి	౧౨౬
నీవు తోడైయున్నఁ జాలు	౧౬౨
నీవే నా ప్రియుడవు	౧౬౮
నేను నీ వాడను దేవా	౧౯౧
నేను సంతతంబును యెహోవాను	౯
నేనేసు నీ సెలవునను	౧౨౯

ప.

పంపించుమీశా	౧౮౮
పరమానందంబుగల	౧౭౪
పరిశుద్ధి పరిశుద్ధి	౧౭౬
ప్రకటించు దూతజనుల	౫౮
పాపి రా రమ్ము లెమ్ము	౧౦౦
పాపులయెడ క్రీస్తుని ప్రియ	౯౧
పాపులార మీ పని సరిగద	౧౭౦

వైపు.

పాహి లోకప్రభో - - - - ౧౭

పోదము కానాన్ పదమున - - ౧౬౫

పో పొమ్ము ఓ లోకమా - - - ౧౩౬

పోయెగ పోయెగ - - - - ౧౪౭

భ.

భయము నొందకుము - - - - ౧౧౫

భువన నాయక బాహు దండమ - - ౫౧

మ.

మంగళము పాడరె - - - - ౧౭౮

మనంబునకు జేయు మోదము - - ౩౩

మన మొదటి తల్లిదండ్రుల్ - - - ౫౪

మనసానందము బొందుట - - - ౧౩౨

మనసు నెమ్మదిలేని మహి - - - ౧౩౧

మహిమ మహిమ - - - - ౧౭౨

మాయలోని మాయ - - - - ౧౫౧

మా యేసు క్రీస్తుని మరుగు - - ౧౪౦

య.

యెహోవా నా మొర లాలించెను - - ౧౧౯

యెహోవా నీ మహిమ - - - ౨౪

యెహోవాను నుతించుడీ - - - ౧౨

యెహోవా మా తండ్రి కాడా - - ౧౩౫

యెహోవాను స్నేహింతును - - - ౧౨౫

యేసుక్రీస్తు వారి హితవు - - - ౧౦౦

యేసునాథ కథా సుధారసము - - - ౯౭

యేసునామంబెత్తి పాడుదము - - ౮౦

యేసునామమున్నతముగ - - - - ౩౦

యేసు నామమెంతో మధు - - - ౧౦౯

యేసు నామమే పావనము - - - ౨౫

వైపు.

యేసు నామ సుధామధుర - - - ౫౫
యేసుని భజనే సుమి - - - - ౩౪
యేసుని సేవింపదయ - - - ౧౫౭
యేసువంటి ప్రియ బంధుడు - - - ౧౩౩
యేసు వచ్చె భక్తజనఘన - - - ౧౭౨
యేసువత్సలత యేమనవచ్చు - - - ౮౬
యేసు శిష్యులకు నెరుకజేసిన - - ౫౨
యోర్దాన్ మహానది, యోరనవ్వలి - - ౧౮౪

ర.

రండి గానముజేతాము - - - ౩౧
రండి యెహోవాను దండిగ - - - ౨౫
రండీ యేసుని యొద్దికి - - - ౧౫౧
రమ్ము రమ్ము పాపాత్ముడ - - - - ౧౫౬
రాజ్యమేలెడు యేసు - - - ౯౪
రారె గొల్లవారలారా - - - - ౬౬
రారే మన యేసు స్వామిని - - ౨౨
రారో చేతనులారా నరకాగ్ని - - - ౧౬౧
రారో జనులార - - - - ౯౯
రోదనమేల గతబంధుసం - - - ౧౪౯

ల.

లెండి మర్త్యులారా కూడుకొండి - - ౭౯
లే నా యాత్మ నీదు లెక్కల్ - - - ౧౨౦
లేవనిమ్ము సాయంకీర్తన - - - ౪౦
లోకపువారెల్ల లోకువ - - - - ౧౩౪

వ.

వచ్చి గాబ్రియేలు బల్కెను - - ౬౪
వద్దు మనస బుద్ధి కురచ - - - ౧౨౮
వరనామమే శరణము శరణము - - ౧౦౫

వైపు.

వారు భాగ్యవంతులౌదురు - - - ౩౨
వినరమ్మ యేసునాథుడనా - - - ౫౩
వినరయ్య నరులార విశ్వాసమున - - ౧౧౩
వినరె దంపతులార విజ్ఞానులై - - ౧౪౪
వినరె మనుజులార క్రీస్తుడిలను - - - ౭౦
వినరె యో జనులారా యీ శుభవర్త - - ౧౬౬
వినరే క్రీస్తుని బాధావిధము - - - ౮౪
వినరే నరులారా మనముల వేడుక - - ౬౬
వినరే యపోస్తుల కార్యముల్ - - - ౫౨
వినరే యేసుక్రీస్తు బోధ - - - ౧౮౯
వినరే యో నరులారా వీనులకింపు - - ౬౨
వినవే నా వినుతిని వేదన - - - ౪౧
వెరవనేల సోదరులారా భవ - - ౧౨౪
వేడెదనాదగు వినుతిని - - - - ౩౮

శ.

శృంగారమా నగరి సియోన్ - - ౧౭౫

స.

సందియము విడవె నా మనస - - - ౭౧
సకల జగజ్జాల కర్త భర్త - - - ౩౬
స్వామివి నిర్మలుడవు - - - - ౭౪
సిరులెల్ల వృథగాగ జరికించి - - - ౭౯
సుదతులార మీరిచ్చోట నెవ్వరి - - - ౯౨
సువిశేష కాహళము - - - ౯౬
సువిశేష మధుర వచనము - - - ౯౨
స్తోత్రము చేయుదు - - - ౧౮౮

హ.

హల్లెలూయ హల్లెలూయ - - - ౧౯
హితమిది జనులార - - - ౧౪౮